ప్రొ: పడకంటి వెంకటేశ్వర్లు
ఓం శ్రీ వెంకటేశాయ నమః
ఫోన్: 0870-2441986, 2441094
సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మా ప్రత్యేకత.
ఇ.నెం. 15-4-331, పాపయ్యపేట చమన్, స్వామి వివేకానంద రోడ్, వరంగల్.

న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

ఓం శ్రీ వెంకటేశాయ నమః
సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 155 వెల : 4 మంగళవారం 20 మే 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

- నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ
- గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు
- రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు
- ఇందిర సౌర గిరిజల వికాసం' పథకం ప్రారంభం
- నల్లమలను ఆదర్శంగా నిలుపుతానన్న సీఎం రేవంత్





**అమ్రాబాద్,మే19:** నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నామని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరిజల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'నల్లమల డిక్లరేషన్'ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అనంతరం నల్లమల ప్రాంతం గురించి సీఎం ప్రసంగించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారని నాటి రోజులను సీఎం గుర్తు చేశారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తామని శుభవార్త చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే వివరాలు 2లో

# మధ్యప్రదేశ్ మంత్రి విజయ్‌షాపై సుప్రీం ఆగ్రహం

- మొక్కుబడి క్షమాపణలె అంగీకరించలేమని వెల్లడి
- కల్నల్ సోఫియాపై వ్యాఖ్యలపై సిట్ ఏర్పాటుకు ఆదేశం



**న్యూఢిల్లీ, మే 19:** ఆర్మీ అధికారిణి కర్నల్ సోఫియా ఖురేషిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి కున్వర్ విజయ్ షాపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ విషయంలో ఆయన క్షమాపణలను అంగీకరించలేమన్న అత్యున్నత న్యాయస్థానం.. మంత్రి వ్యాఖ్యలపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరపాలని ఆదేశించింది. మొక్కుబడి క్షమాపణలు అంగీకరించలేమి హెచ్చరించింది. అయితే, ప్రస్తుతానికి ఆయన అరెస్టుపై స్టే విధించింది. క్షమాపణలు ఎక్కడ చెప్పారు? వివరాలు 2లో

# మళ్లీ కోవిడ్ కలకలం

## - నటి శిల్పా శిరోద్కర్‌కు పాజిటివ్



**/ముంబై, మే 19:** కొత్తగా మరోమారు కోవిడ్ విజృంభిస్తోందన్న వార్తల నేపథ్యంలో తాజాగా కోవిడ్ ఆందోళన కలిగిస్తో ంది. తాను కొవిడ్ బారిన పడినట్టు బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్ తెలిపారు. సోషల్ మీడియా వేదికగా వివరాలు 2లో

# 12 మంది పాక్ ఏజెంట్లు అరెస్ట్



**/న్యూఢిల్లీ, మే 19:** దేశంలో ఇప్పటికీ దాదాపు డజన్‌కు పైగా రహస్య ఏజెంట్లు వివిధ ప్రాంతాలలో పట్టుబడ్డారు. పాకిస్థాన్‌కు కీలక సైనిక రహస్య సమాచారం చేరవేతల అభియోగాలతో , ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో పట్టుబడ్డ దారిలో ట్రావెటర్ యూ ట్యూబర్ జ్యోతి, ఇతరులు అనేకులు ఇప్పటి వరకూ అరెస్టు అయ్యి ఇంటరాగేషన్‌లను ఎదుర్కొంటున్నారు. పాకిస్థాన్ ఇరుగుపొరుగు రాష్ట్రాలు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లకు చెందిన వారే ఈ పట్టుబడ్డవారిలో ఉన్నారని అధికారిక ప్రకటనలతో వెల్లడైంది. పహల్గాం ఉగ్రదాడి, తరువాత ఆపరేషన్ సిందూర దశల్లో ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో ఏజెంట్లను అరెస్టు చేశారు. పంజాబ్‌నుంచి ఆరుగురు, హర్యానా నుంచి ఐదుగురు , యుపి నుంచి ఒక్కరు పట్టుబ డ్డారు. పలు రకాలుగా పొరుగుదేశం ప్రోద్బ లాలకు లొంగి వీరు రహస్య సమాచారం తెలియ చేసినట్లు, కొందరు తాము ఏమి చేస్తున్నామనేది తెలియని దశలో ఏజెంట్లుగా మారినట్లు వెల్లడైంది. పాకిస్థాన్ ఇంటలిజెన్స ఆపరేటివ్స్ (పిఐఒ)లకు కీలక సమాచారం వెల్లడించడం వీరి డ్యూటీగా మారింది. పూర్తి స్థాయి దర్యాప్తుల తరువాత ఈ డజన్ మంది ఏ మేరకు సమాచారం ఏ స్థాయిల్లో లోగుట్టు అందించారనేది వెల్లడి కానుంది. ప్రత్యేకించి పాక్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ ఆపరేషన్ క్రమంలోనే భారతీయులు అనేకులు పాక్ ఏజెంట్లు అయినట్లు తెలిసింది. ఎక్కువగా భారత భద్రతా సంస్థలతో సంబంధాలు ఉన్న యువతను విద్యాధికులను నిరుద్యోగులను ఎంచుకుని వారికి భారీ స్థాయి ధనం , ఇతరత్రా విలాసాలకు అలవాటు చేసి ఈ విషవలయంలోకి దింపినట్లు గుర్తించారు.



## ఆందాల పోటీలకు రూ.300 కోట్లు...

# పుష్కరాలకు రూ.35 కోట్లా ...?

## - రేవంత్‌ను నిలదీసిన బండి సంజయ్

**కాళేశ్వరం:మే 19:** సరస్వతి పుష్కరాల సందర్భంగా గోదావరి, ప్రాణహిత, అంతర్వాహినిగా సరస్వతి కలయికతో ప్రఖ్యాతిగాంచిన త్రివేణి సంగమంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేడు పుణ్యస్నానం చేశారు. అనంతరం ముక్తేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు 2లో

## డిక్లరేషన్లు కాదు..

# డెడికేషన్ కావాలి

- గతంలో ప్రకటించిన డిక్లరేషన్లు ఏమయ్యాయి
- కాంగ్రెస్ నల్లమల డిక్లరేషన్‌పై హరీష్ విమర్శలు



**హైదరాబాద్,మే19:** ఆర్భాటంగా డిక్లరేషన్లు ప్రకటించడమే తప్ప.. అమలు చేసే డెడికేషన్ మాత్రం అస్సలు లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అమలు చేస్తామన్న రైతు డిక్లరేషన్ ఆగమైపోయింది.. బీరాలు పలికిన బీసీ డిక్లరేషన్ దిక్కు లేకుండా పోయిందని.. ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ తెరమీదకు తీసుకొచ్చారని మండిపడ్డారు. పైన పటారం లోన లొటారం డిక్లరేషన్ల పేరిట దంబాచారమని సెటైర్ వేశారు. తాను నల్లమల బిడ్డనని గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి.. తనను కలుసుకోవడానికి వచ్చిన అమాయక చెంచు బిడ్డలను అరెస్టు చేసి తన నిరంకుశ నైజాన్ని మరోసారి బయటపెట్టుకున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడిక్కడ ముందస్తు అరెస్టులు చేసి, చెంచు ఉద్యమ నాయకులను నిర్బందించి నల్లమల డిక్లరేషన్ ప్రకటించడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ఎప్పటిలాగే వివరాలు 2లో

## కబ్జాదారుల పీడ వదిలించిన

# హైడ్రా

- డైమండ్ ఎస్టేట్ లే ఔట్‌లో ఆక్రమణల కూల్చివేత
- కోర్టు తీర్పు మేరకు చర్యలు తీసుకున్న అధికారులు



వివరాలు 2లో

# మరో నాలుగు రోజులు వర్షాలు..

- ఉపరితల ఆవర్తన ప్రభావం
- తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు



వివరాలు 2లో

**/హైదరాబాద్,మే19:** మరో నాలుగు రోజులపాటు తెలంగాణలో వర్షాలు కురియనున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పాడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరో నాలుగు రోజులపాటు- తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలిపింది. నేడు కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు, వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఆందాల పోటీలకు రూ.300 కోట్లు... పుష్కరాలకు రూ.35 కోట్లా ...?

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడుతూ, 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కారాల స్నానం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద పుష్కర పండగకు విడుదల చేసిన 35 కోట్ల రూపాయలు ఏర్పాట్లకు సరిపోవన్నారు. యూపీ రాష్ట్రంలో కుంభమేళా కు 50 కోట్ల మందికి బీజేపీ ప్రభుత్వం సరిపడ నిధులు విడుదల చేసి ఘనంగా నిర్వహించిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. పుష్కరాలను కుంభమేళ తరహాలో కోట్లాది మందిని తరలించి ఘనంగా నిర్వహించే వాళ్ళమని చెప్పారు. అందాల పోటీలకు రూ. 300 కోట్లు విడుదల చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్యాత్మికతకు రూ. 35 కోట్లు వెచ్చించడం ఏంటి? అని ప్రశ్నించారు.పుష్కరాలను ఈ ప్రాంతానికి పరిమితి చేయడం పద్ధతి కాదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. వచ్చే పుష్కరాలకు ఎక్కువ బడ్జెట్ విడుదల చేసి ఘనంగా నిర్వహించాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడంతో కాళేశ్వరానికి చెడ్డపేరు వచ్చిందని.. పుష్కరాలతోనైన మంచి పేరు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ముక్తీశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి గత ప్రభుత్వం కోట్లు వెచ్చించిన నిధులు విడుదల చేయలేదని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన రూ. 200 కోట్ల హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## మళ్లీ కోవిడ్ కలకలం

(మొదటి పేజీ తరువాయి)

పోస్టు పెట్టారు. జాగ్రత్తగా ఉండాలని, మాస్కులు తప్పనిసరిగా ధరించాలని అభిమానులకు విజ్ఞప్తి చేశారు. శిల్ప త్వరగా కోలు కోవాలని పలువురు అభిమానులు, నెటిజన్లు కామెంట్లు- పెడుతున్నారు. 'కొవిడ్ జర్నీ మళ్లీ మొదలైందా?' అంటూ సందే హం వ్యక్తం చేస్తు న్నారు. సింగపూర్, హాంకాంగ్, థాయ్‌లాండ్.. తదితర దేశాల్లో ఇటీ-వల కొవిడ్ కొత్త కేసులు ఎక్కువగా నమోదు కావడం గమనార్హం.మహేశ్‌బాబు సతీమణి నమ్రతా శిరోద్కర్ సోదరి శిల్పా శిరోద్కర్. ఈ బాలీవుడ్ నటి 'బ్రహ్మ' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టారు. పలు హిందీ సీరియళ్ల లో కీలక పాత్రలు పోషించిన ఆమె 'బిగ్‌బాస్ 18' (హిందీ) కంటెస్టెంట్‌గా అందరికీ పరిచయం.

## కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు

/హైదరాబాద్,మే19: కాళేశ్వరం ప్రాజెక్టు విఆరణ కమిషన్ గడువును ప్రభుత్వం మరోమారు పొడిగించింది. కాళేశ్వరం నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మరో రెండు నెలలపాటు- గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెలాఖరు వరకు గడువు పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటీ-వల ఈ కమిషన్ విచారణను పూర్తి చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదికను అందించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై గతేడాది నుంచి విచారణ జరిపింది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై విచారించింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను ప్రశ్నించింది.

## ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు

- ప్రజల ప్రాణాలపై కూడా దృష్టి పెట్టరా..?
- సిఎం రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు

/హైదరాబాద్,మే19: అందాల పోటీలకే కాదు సామాన్య ప్రజలకు కడా రక్షణ కల్పించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ ఫైరయ్యారు. అందాల పోటీల మీద పెట్టే ఖర్చు.. ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు. పాతబస్తీలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సోమవారం అగ్ని ప్రమాద ప్రదేశానికి వెళ్లి కెటిఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కుటుంబంలో జరిగిన విషాద ఘటన ఇంకొకరికి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌లో ఆక్సిజన్ మాస్క్ లేకుండా, ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు లేకుండా ఘటనా స్థలానికి రావడం వల్లనే మా కుటు-ంబ సభ్యులను కోల్పోయాం అని బాధితులు చెప్తున్నారని అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటు-ంబాలకు రూ.5 లక్షలు కాదు.. రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

## నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

(మొదటి పేజీ తరువాయి)

ఆదర్శంగా మారుస్తామని అన్నారు. దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా శిల్పారామం దగ్గర మహిళలకు స్టాళ్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి భోజనం చేసి వచ్చానని గుర్తు చేశారు. నేడు ప్రతి పేదవాడి ఇంటికీ సన్న బియ్యం అందుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల కోసం రూ.60వేల కోట్లు- ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు. గతంలో వరి వేస్తే ఉరే అని ఆనాడు అన్నారు.. ఆ దొర మాత్రం వందల ఎకరాల్లో వరి వేసుకున్నారు.. మీరు వరి పండిస్తే బోనస్ ఇస్తామని మేము చెప్తున్నాం.. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం.. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే ఎవరూ తినేవారు కాదు.. రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకున్నాం. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో మనమే నంబర్ వన్ అని కేంద్రం చెప్పింది.. శాంతి భద్రతల్లో కూడా మనమే నంబర్ వన్‌లోనే ఉన్నాం.. రాష్ట్ర ఆదాయంలో కూడా తెలంగాణ నంబర్ వన్ అని కేంద్రమే చెప్పింది.. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం రూ.60 వేల కోట్లు- ఖర్చు చేశాం అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగిపోతోంది. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని గర్వంగా చెప్పుకొంటా. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంతం రుణం తీర్చుకుంటున్నా. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టాలన్నా పాలమూరు వాసులను పిలిచేవారు. ఇక్కడి ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా నిలిచాయి. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తాం. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తాం. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తాం అన్నారు. పహల్గాం ఘటన తర్వాత ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ వచ్చింది. ఆమె గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేశారు. 50 ఏళ్ల తర్వాత ఇందిరాగాంధీ పేరు చెప్పుకొంటున్నాం. దేశానికి స్వేచ్ఛనిచ్చిందే కాంగ్రెస్. అందరికీ భూములు ఇచ్చి ఆత్మగౌరవం నింపాలన్నది మా పార్టీ నినాదం. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ ఉంటు ందని రేవంత్ అన్నారు. అనంతరం సతీమణితో సహా సీఎం రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ సీఎం దంపతులు, మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. సభాపతి గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, సీతక్క పాల్గొన్నారు.

## మధ్యప్రదేశ్ మంత్రి విజయ్‌షాపై సుప్రీం ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

ఎలా చెప్పారు? సారీ చెబుతున్నప్పుడు అందులో కొంత అర్థం ఉండాలి. కొన్నిసార్లు న్యాయ విచారణను తప్పించుకునేందుకు కొందరు మర్యాదపూర్వకంగా మాట్లాడినట్లు- నటిస్తారు. మరికొన్నిసార్లు మొసలి కన్నీరు కారుస్తారు. ఇందులో మీ క్షమాపణ ఎలాంటిది. ఏదో న్యాయస్థానం అడిగింది కాబట్టి చెబుతున్నా అన్నట్లుగా ఉంది మీ వ్యవహారం. మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పడానికి మీకున్న అభ్యంతరం ఏంటని జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. మీరో ప్రజాప్రతినిధిగా ఉన్నారు. అలాంటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రతీ పదాన్ని ఆచితూచి మాట్లాడాలి. మీ వీడియోను మేం చూశాం. చాలా అభ్యంతరకరంగా మాట్లాడారు. మీ వ్యాఖ్యల పట్ల యావత్ దేశం సిగ్గుపడుతోందని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అనంతరం మంత్రి వ్యాఖ్యలపై విచారణ కోసం మంగళవారం ఉదయం 10 గంటల్లోపు సిట్‌ను ఏర్పాటు- చేయాలని మధ్యప్రదేశ్ డీజీపీని న్యాయస్థానం ఆదేశించింది. రాష్ట్రానికి చెందని ముగ్గురు ఐపీఎస్‌లు అందులో ఉండాలని, వారిలో ఒకరు ఎస్పీ ర్యాంక్ కలిగిన మహిళా అధికారి ఉండాలని సూచించింది. అయితే, ప్రస్తుతానికి అరెస్టు నుంచి మినహాయింపు కల్పించిన కోర్టు.. విచారణకు సహకరించాలని మంత్రిని ఆదేశించింది. పాకిస్థాన్‌తో పోరుకు సంబంధించి మీడియాకు వివరాలు వెల్లడిస్తూ వచ్చిన సైనికాధికారి కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఆమెను విజయ్ షా 'ఉగ్రవాదుల సోదరి'గా పేర్కొనడంపై దుమారం రేగింది. దీంతో ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న మధ్యప్రదేశ్ హైకోర్టు.. ఆయనపై కేసు నమోదు చేయాలని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆ మంత్రి సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఆయన క్షమాపణలు చెప్పాలని గత విచారణలో న్యాయస్థానం ఆదేశించింది.

## కబ్జాదారుల పీడ వదిలించిన హైడ్రా

- డైమండ్ ఎస్టేట్ లే ఔట్‌లో ఆక్రమణల కూల్చివేత
- కోర్టు తీర్పు మేరకు చర్యలు తీసుకున్న అధికారులు



/హైదరాబాద్,మే19: భాగ్యనగరంలో మరోసారి హైడ్రా కూల్చివేతలు కొనసాగాయి. హైదర్‌నగర్ లో ఉద్రిక్తతల నడుమ హైడ్రా కూల్చివేతలు జరిగాయి. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేసారు. దీంతో స్థానికులు, హైడ్రా సిబ్బందికి వాగ్వాదం నెలకొంది. హైదర్‌నగర్‌లో భారీగా పోలీసులు మోహరించారు. కూకట్‌పల్లి పరిధి హైదర్‌నగర్‌లోని డైమండ్ ఎస్టేట్ లేఅవుట్‌ను ఆక్రమణదారుల చెర నుంచి హైడ్రా విడిపించింది. ఇక్కడ ప్లాట్లను కొనుగోలు చేసిన 79 మంది బాధితులకు న్యాయం చేసింది. గత సంవత్సరం సెప్టెంబర్‌లో 79 మంది బాధితులకు ఈ స్థలం చెందుతుందని హైకోర్టు తీర్పునిచ్చింది. అయినా కబ్జాదారులు స్థలాన్ని ఖాళీ చేయకపోవడంతో బాధితులంతా హైడ్రాకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ప్లాట్‌లోని యజమానులను కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. సోమవారం తెల్లవారుజాము నుంచి హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైదర్‌నగర్‌లో కూల్చివేతలు చేస్తోంది. దాదాపు 20 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదానికి హైడ్రా పరిష్కారం చూపినట్లు తెలుస్తోంది. తొమ్మిదిన్నర ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 79 మంది ప్లాట్ల ఓనర్లు హైడ్రాకు మద్దతు తెలిపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా హైదర్‌నగర్‌లో ఈ స్థలాన్ని ఆక్రమించి పార్కింగ్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్న పరిస్థితి. ఓ ప్రైవేటు- వ్యక్తి ఈ ఆక్రమణలకు పాల్పడటంతో ఆ స్థలం యజమానులు హైకోర్టును ఆశ్రయించారు. దాదాపు 20 ఏళ్లుగా బాధితులు పోరాటం చేస్తున్నారు. చివరకు హైకోర్టు ఆదేశాలతో హైడ్రా రంగంలోకి దిగింది. ఈ భూమికి సంబంధించి ఎనిమిది నెలల క్రితమే తీర్పు వచ్చినప్పటికీ ప్రైవేటు వ్యక్తి ఖాళీ చేయకపోవడంతో హైడ్రా రంగ ప్రవేశం చేసి కూల్చివేతలు చేపట్టింది. హైదర్‌నగర్ నుంచి మియాపూర్ వెళ్లే మార్గంలో కూల్చివేతలు కొనసాగాయి. చుట్టూ షెడ్లను నిర్మించి అక్రమ పార్కింగ్ ఏర్పాటు- చేశారు. ఈ స్థలం అంతా కూడా హెచ్ఎమ్‌డీఏ లే అవుట్‌కు చెందినది. ఈ విషయాన్ని హైడ్రా నిర్ధారించింది. హైడ్రా చీఫ్ రంగనాథ్ ఇటీవల హైదర్‌నగర్‌లో ఆక్రమణలకు గురైౖ స్థలం వద్దకు వచ్చి పరిశీలించారు. డాక్యుమెంట్లను పరిశీలించిన తర్వాత హైడ్రా సిబ్బంది ఈరోజు నేరుగా కూల్చివేతలు చేపట్టింది. కూల్చివేతల సమయంలో ఈ స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తి హైడ్రా సిబ్బందిని అడ్డుకునేందుకు యత్నించాడు. అతడిని వెంటనే అదుపులోకి తీసుకుని కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. హైడ్రాకు సంబంధించిన వందలాది మంది సిబ్బందితో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. జేసీబీల సహాయంతో పెద్ద ఎత్తున కూల్చివేతలు చేబడుతోంది.ఇటీవల కాలంలో హైడ్రా పోలీస్‌స్టేషన్ ఓపెన్ చేసిన తర్వాత మరింత దూకుడు పెంచింది. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయనే దానిపై తమ దృష్టికి వస్తే ఫిర్యాదులను స్వీకరించి విచారణ జరిపిన తర్వాత చర్యలు తీసుకుంటామని హైడ్రా చీఫ్ రంగనాథ్ చెబుతున్నారు. కూకట్‌పల్లి మండలం హైదర్‌నగర్ డివిజన్‌లోని సర్వే నెంబర్ 145లో 9 ఎకరాల 27 గుంటల స్థలంలో డైమండ్ ఎస్టేట్స్ లేఅవుట్ విస్తరించింది. ఇందులో మధ్యతరగతి ప్రజలు 79 మంది 2000 సంవత్సరంలో ప్లాట్లు- కొనుగోలు చేశారు. అనంతరం ఆ స్థలం తనదని శివ దుర్గా ప్రసాద్ అనే వ్యక్తి మరి కొంతమందితో కలిసి ఆక్రమణకు పాల్పడ్డాడు. అనంతరం ప్లాట్ల యజమా నులను స్థలంలోకి రాకుండా హైకోర్టు నుంచి స్టే తీసుకువచ్చారు. దీంతో బాధితులందరూ కోర్టుకు వెళ్లి 2024 సెప్టెంబర్‌లో స్థలాలను దక్కించుకున్నారు. న్యాయస్థానం ప్లాట్ల యజమానులకు అనుకూ లంగా తీర్పు ఇచ్చినా కబ్జాదారులు స్థలాన్ని ఖాళీ చేయలేదు. బాధితులను లేఅవుట్‌లోకి రాకుండా అడ్డుకున్నారు. హైడ్రా సోమవారం ఉదయం భారీ పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాల తొలగింపు చేపట్టింది.యజమానులు హర్షం వ్యక్తం చేస్తూ హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మరో నాలుగు రోజులు వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు- పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాల కారణంగా ఎండ తీవ్రత తగ్గనుంది. పగటిపూట ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల మేర తగ్గే అవకాశముంది. బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు పూర్తిగా విస్తరించి ఉన్నాయి. తొలుత ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే, కాస్త ముందుగా 24నే కేరళ తీరంలోకి ప్రవేశించి, జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి.రెండు మూడు రోజుల్లో దక్షిణ అరేబియా, మాల్దీవులు, కొమోరిన్ సహా బంగాళాఖాతం లోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి. మరోవైపు మధ్య మహారాష్ట్ర సహా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వరకు 0.9 కి.మీ ఎత్తులో ఓ ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు మరో ద్రోణి కొనసాగుతోంది.

## డిక్లరేషన్లు కాదు..డెడికేషన్ కావాలి

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ ప్రసంగంలో తెచ్చి పెట్టు-కున్న ఆవేశం తప్ప, కం-టె-ంట్ లేదు, కాం-టె-స్ట్ లేదని అన్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప, అక్కరకు వచ్చే ముచ్చట లేదని విమర్శించారు. అలవా-టైన ఊకదంపుడు ప్రసంగాన్నే అదే పనిగా దంచాడని అన్నారు. తమ పరిపాలన ప్రయోజానలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని డబ్బా కొట్టు-కున్నడని చెప్పారు. అవును రేవంత్ రెడ్డి గారూ.. మీ అసమర్థ పాలనలో అమలు కాని హామీలను ప్రజలు పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారు అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రుణమాఫీ ఎగ్గొట్టినందుకు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బావురుమంటు-న్నందుకు.. కల్లాల దగ్గర పడిగాపులు కాస్తూ కన్నీరు పెట్టు-కుంటు-న్నందుకు.. వడగండ్లతో పంట నష్టపోయి గుండెలు బాదుకుంటు-న్నందుకు రైతులు.. మిమ్మల్నే గుర్తు చేసుకుంటున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మి కింద నెల నెలా రావాల్సిన 2500 ఇంకా రావడం లేదని ఆడబిడ్డలు.. కల్యాణ లక్ష్మి కింద రావాల్సిన తులం బంగారం కోసం ఆడపిల్ల తల్లిదండ్రులు.. మీరిస్తామన్న స్కూటీ-ల కోసం ఆశగా ఎదురు చూస్తున్న యువతులు.. పదే పదే గుర్తు చేసుకుంటు-న్నారని అన్నారు. విద్యాభరోసా కింద ఇస్తామన్న 5 లక్షల కార్డు కోసం విద్యార్థులు.. ఏడాదిలో ఇస్తామని చెప్పి ఏడాదిన్నర దాటు-తున్నారని 2లక్షల ఉద్యోగాల కోసం, ఏ నెలకు ఆ నెలకు ఖాళీలను భర్తీ చేస్తూ ప్రకటిస్తామన్న జాబ్ క్యాలెండర్ కోసం నిరుద్యోగులు గుర్తు చేసుకుంటు-న్నారని చెప్పారు. ఇంకా పింఛన్లు పెంచుతలేవని అవ్వాతాతలు, దివ్యాంగులు, నిస్సహాయులు.. డీఏ, పీఆర్సీ, పింఛన్ ప్రయోజనాల కోసం ఉద్యోగులు, రి-టైర్డ్ ఉద్యోగులు.. తమను ఎప్పుడు ప్రభుత్వంలో విలీనం చేస్తారా అని ఆర్టీసీ కార్మికులు నిత్యం నిన్నే తలుచుకుంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి అతిశయోక్తులు ఎట్లా ఉంటాయంటే, అమాస నాడు పున్నమి వెన్నల అనగలడని హరీశ్‌రావు సె-టైర్ వేశారు. ఓవైపు నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తుంటే, నిరుద్యోగులే నోటిఫికేషన్లు వద్దంటు-న్నారని తుపాకీ రాముని డైలాగులు పేలుస్తూ కామెడీ చేస్తున్నడని అన్నారు. దేశాలు తిరిగి తెచ్చామని ప్రచారం చేసుకుంటు-న్న పెట్టు-బడుల వ్యవహారం ఎట్లుందంటే, సచ్చిపోయిన బర్రె పగిలి పోయిన కుండెడు పాలు ఇచ్చిందన్న చందంగా ఉందన్నారు. అసలు ఆరు గ్యారెంటీల ఊసెత్తడమే మానేసిండు. ఇంతకన్నా మోసం, దగా ఇంకేం ఉంటుందని మండిపడ్డారు. గుడ్డిలో మెల్ల అన్నట్లు రాష్ట్రం దివాలా, దివాలా అన్న పాట మాత్రం పాడలేదు. నెంబర్ వన్ రాష్ట్రం అని మాట మార్చిండు అన్నారు. రేవంత్ రెడ్డి రంగులు మార్చే తీరును చూసి నల్లమల అడవుల్లోని ఊసరవెళ్లులు కూడా నివ్వెరపోతున్నాయని విమర్శించారు.

## నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం

- గిరిజనుల జీవితల్లో వెలుగులు నింపేది
- వెయ్యికోట్లతో రాజీవ్ యువవికాస్ ప్రారంభం: డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



/అమ్రాబాద్,మే19: భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో డిప్యూటీ- సీఎం ప్రసంగించారు. నల్లమల డిక్లరేషన్ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..సంక్షేమం కోసం తెచ్చిన గొప్ప కార్యక్రమం ఇదని, అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలని చెప్పారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, భూములే కాదు వాటిని చదును చేసేందుకు నిధులు ఇస్తున్నామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేస్తోందని, నిత్యం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనే ఈ కార్యక్రమం తెచ్చామని, తమపై చేసే అనవసర విమర్శలను కుట్రలగానే చూస్తామని అన్నారు. సంపద సృష్టిస్తాం.. సృష్టించిన సంపద పేదలకు పంచుతాం..ఇదే తమ నినాదమని భట్టి చెప్పారు. రూ.వెయ్యి కోట్లతో రాజీవ్ యువ వికాసం ప్రారంభి స్తున్నామని, జూన్ 2 న రాజీవ్ యువ వికాసం పత్రాలు కూడా ఇస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా ఉన్న దున్నేవాడిదే భూమి నినాదాన్ని ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క మల్లు అన్నారు.తెలంగాణ గడ్డపై ఉన్న నినాదాలు చట్టాలుగా మారాలంటే మరో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు. నల్లమల డిక్లరేషన్‌ను తూచా తప్పక పాటించి నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్ర గిరిజనులకు ఫలితాలు అందిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రారంభం భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు.. దేశంలోనే గర్వించదగిన గొప్ప కార్యక్రమమని కొనియాడారు. జూన్ 2న గిరిజన యువతకు రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకం ద్వారా 1000 కోట్లు మంజూరు చేయబోతు న్నామని తీపి కబురు చెప్పారు. ఇది పేదల ప్రభుత్వం మన ప్రభుత్వం గుండెల్లో పెట్టు-కొని కాపాడుకోండని పిలుపునిచ్చారు.. ఇందిరా జల వికాసం ఆరంభం మాత్రమే కాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామని చెప్పారు.

# జీహెచ్ఎంసీ ఆస్తుల పరిరక్షణలో నిర్లక్ష్యం

## నిరసన దీక్ష చేపట్టిన గగన్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు






**ఉప్పల్, మే 19(న్యూస్ 9):** ప్రభుత్వ ఆస్తులను కాపాడే విషయంలో కాప్రా జీహెచ్ఎంసీ అధికారులు విఫలమయ్యారని ఆరోపిస్తూ, జై జవాన్ కాలనీలోని జీహెచ్ఎంసీకి చెందిన పది కమర్షియల్ షెటర్లను స్వాధీనం చేసుకోవడంలో జాప్యం జరుగుతోందని ప్రశ్నిస్తూ తాడురి గగన్ కుమార్ నిరసన దీక్షకు దిగారు. ఈ నిర్లక్ష్యం కారణంగా ఇప్పటివరకు దాదాపు కోటి రూపాయల నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ఎన్నో సంవత్సరాలుగా స్పందించకపోవడంతో, సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కాప్రా జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టాలని ఆయన నిర్ణయించారు. అయితే, ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద దీక్షకు కూర్చున్న వెంటనే కుషాయిగూడ పోలీసులు గగన్ ను ప్రివెంటివ్ అరెస్ట్ చేసి కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గగన్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్తులను కాపాడటమే తన లక్ష్యమని, ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ కాప్రా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారి నిర్లక్ష్యం కారణంగా ప్రతినెలా దాదాపు 50 నుండి 60 వేల రూపాయల నష్టం వాటిల్లుతోందని, ఈ డబ్బును కాపాడాలని ప్రయత్నిస్తుంటే తన రాజ్యాంగబద్ధమైన హక్కును వినియోగించుకుంటే అధికారులు అడ్డుకోవడం బాధాకరమని ఆయన అన్నారు. ఇప్పటికైనా సంబంధిత పది కమర్షియల్ షెటర్ల పై జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే స్పందించకపోతే, తదుపరి కార్యాచరణలో భాగంగా పెద్ద ఎత్తున ఇందిరాపార్క్ వద్ద దీక్షకు కూర్చుంటానని ఆయన హెచ్చరించారు. తనతో పాటు భారతీయ మౌనజాతుల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు ముస్త్యాల రామ్ చంద్రం, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి, కాప్రా కార్పెంటర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టిముక్కుల నరసింహ చారి, నాగేష్, రాజు, కొండల్ కూడా ప్రివెంటివ్ అరెస్టు అయ్యారని తెలిపారు. తన దీక్షకు ఫోన్ చేసి సంఘీభావం తెలిపిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# మిర్యాలగూడ పట్టణ ప్రధాన డ్రైనేజ్ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన

**గత కొన్ని సంవత్సరాలుగా చెట్లు చెత్త,చదారం తో పేరుకు పోయిన ప్రధాన డ్రైనేజ్ కాలువను జెసిబి లతో దగ్గరుండి పరిశుభ్రం చేయించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి....**





**మిర్యాలగూడ 19 మే,( న్యూస్ : 9 )** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ ప్రధాన మురికి నీరు ప్రవహించే కాలువ కొన్ని సంవత్సరాలుగా చెట్లలతో నిండి పోవడంతో పట్టణంలోని మురుగు నీరు అనుసంధాన ప్రవాహ కాలువల డ్రైనేజ్ వ్యవస్థ మొత్తం బ్లాక్ అయ్యాయని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గతంలో ప్రతీ సంవత్సరం కొన్ని లక్షల రూపాల నిధులు డ్రైనేజ్ శుభ్రం చేయుట కోరకు ఖర్చు చేస్తున్నట్టు బడ్జెట్ లో వివరాలు ఉన్నా ఎక్కడి చెత్త అక్కడే ఉండటం చూసి ఆశ్చర్యం కలిగిందని మరి ఆ లక్షల రూపాల నిధులు ఎటుపోయాయనేది ఏమి అర్థం కావడం లేదని వాటి వివరాలు ప్రశ్నార్థకంగా మారాయని ఆశ్చర్యపోతూ... పట్టణ మున్సిపల్ నిధులు దుర్వినియోగం కాకుండా మున్సిపల్ జెసిబితో పాటుగా మున్సిపల్ కార్మికులతో కాలువలను శుభ్రంను యుద్ధ ప్రాతిపదికన మొదలుపెట్టి సమస్యను పూర్తిగా నిర్మూలన దిశగా చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,కార్మికులు,కాంగ్రెస్ కార్యకర్తలు దగ్గరుండి పనులను సమీక్షించడం జరిగింది.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**కుత్బుల్లాపూర్, మే 19,. :** జీడిమెట్ల డివిజన్ శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విశ్వకర్మ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాత్కాలికమైన దేహం కోసం శాశ్వతమైన ఆత్మ కోసం జీవించాలని ప్రపంచానికి చాటిన మహా యోగి శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, కాలే నాగేష్, నరేందర్ రెడ్డి,సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, కాలే గణేష్, నదీమ్ రాయ్, మోహన్ రెడ్డి, బాల మల్లేష్, విజయ్ హరీష్, సత్యనారాయణ యాదవ్, ఆలయ చైర్మన్ అన్నోజు భానురి కృష్ణమాచారి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి వైస్ ఎంపీపీగా రమాదేవి పూర్ణయ్య

## ఉత్కంఠకు తెర
## కంచుకోటలో పాగా వేసిన టిడిపి ?



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**కారంపూడి మండల పరిషత్ ఉపాధ్యక్షుడి ఎన్నిక సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. వేపకం పల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు కోక అక్కమ్మ గతంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలుగా ఎన్నుకున్నారు .ఆమె మృతి చెందడంతో ఉపాధ్యక్షుడి ఎన్నిక అనివార్యమైంది .ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ మార్చి 27 ,28వ తేదీన ఎన్నిక నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. వైసిపి ఎంపీటీసీ సభ్యులు హాజరు కాక పోవడంతో ఎన్నిక వాయిదా పడింది. సోమవారం జరిగిన ఉపాధ్యక్షుని ఎన్నికకు గాదె వారి పల్లి ఎంపీటీసీ సభ్యుడు సైదా రెడ్డి బలపరచగా ఒప్పిచర్ల ఎంపీటీసీ సభ్యులు మద్దతు పలకడంతో ఎన్నిక ఏకగ్రీవం అయింది . చిన్న గార్లపాడు, చింతపల్లి ఎంపీటీసీ సభ్యులు హాజరుకావటంతో పేట సన్ని గండ్ల ఎంపీటీసీ సభ్యులు 2 పూర్ణయ్య రమాదేవి ఏకగ్రీవం అయ్యారు.వైసీపీకి చెందిన ఎనిమిది మంది ఎంపీటీసీ సభ్యులు ఎన్నిక కు డుమ్మా కొట్టారు. ఎన్నికను ఎన్నికల అధికారి సిద్ధ లింగమూర్తి, ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి నిర్వహించారు .ఎన్నికల అబ్జర్వ్ గా జాయింట్ కలెక్టర్ సూరజ్ గగోరి వ్యవహరించారు. గత సంవత్సర కాలం నుండి కూటమి ప్రభుత్వం మండల పరిషత్తు పై కన్నేసింది. అధికారాన్ని చేజెక్కించుకోవడానికి ప్రయత్నాలు చేయగా ఫలితం ఫలించింది. గాడిపత్తి పూర్ణయ్య రమాదేవి గతంలో వైసిపి పార్టీలో కొనసాగారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వైసీపీకి దూరంగా ఉండి టిడిపిలో చేరడంతో ఎంపీకి సన్నిహితుడుగా ఉన్న పూర్ణయ్య టిడిపి లో చేరారు. తెలుగుదేశం పార్టీ కంచుకోట ను దక్కించుకుంది .దీనితో ఉత్కంఠకు తెరపడింది. ఉపాధ్యక్షుడి ఎన్నిక అధికారులకు సవాలుగా మారడంతో ఉపాధ్యక్షుడు ఎన్నిక ప్రశాంతంగా ముగించడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు . మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పూర్ణయ్య రమాదేవిని ఎన్నికల అధికారి. సిద్ధ లింగమూర్తి ప్రమాణ స్వీకారం చేయించారు. టిడిపి నేతలు పంగులూరి అంజయ్య, చప్పిడి రాము, దొడ్డ వెంకటనారాయణ,గొల్ల సురేష్ యాదవ్,తండా మస్తాన్ జానీ, కటికల బాలకృష్ణ,బొమ్మిన శేషగిరిరావు,జక్క నరసింహారావు, జక్కా పోతులేరయ్య, జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ బూస రామాంజనేయులు,బిజెపి నేతలు సన్మానించి అభినందనలు తెలిపారు.

# లావణ్య పట్టా భూమిని భూ భారతి ఆన్లైన్ లో చేర్చి పాసు బుక్కులు ఇవ్వాలని



**కుత్బుల్లాపూర్, మే 19 :** బౌరంపేట్ 166 సర్వే నెంబర్ లావణ్య పట్టా భూమిని భూ భారతి ఆన్లైన్ లో చేర్చి పాసు బుక్కులు ఇవ్వాలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం దుండిగల్ మున్సిపాల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్మంలో ఆయనతో పాటు బీజేపీ నాయకులు పాల్గొని బీజేపీ ఆధ్వర్యంలో పిర్యాదుచేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మా నిధులు మా నీళ్లు మా భూములు మాకే అని పోరాడి సాధించుకున్న తెలంగాణలో చేసింది ఏమి లేదన్నారు. తెలంగాణ వచ్చినంకనే మా బౌరంపేట్ 166 సర్వే నెంబర్ రైతుల లావన్ పట్టా భూమి తెలంగాణ రాక ముందు 2014 వరకు రైతులకు హక్కులు ఉండి తరువాత 2015 రైతుల హక్కులు తొలగించడం చాలా బాధాకరమని, అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ, నాయకుల సొంత లాభం కోసం రైతులకు అన్యాయం చేయడం జరిగిందన్నారు. గత పదేళ్లుగా అధికార పార్టీ నాయకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినాము ధరణిలో చేర్చి లావణ్య పట్టా పాసుబుక్కుల వస్తే రైతు బంధు,రైతు రుణాలు, కనీసం రైతు చనిపోతే రైతు భీమా ఐన వస్తుంది అని ఎన్నో ఆశలతో ఎప్పుడు వెళ్లిన వారం పది రోజులు పని అయిపోతుంది అని చెప్పి కాలయాపన చేసి మాకు అన్యాయం చేశారని అధికారుల వద్ద తీవ్ర మనోవేదన చెందిన రైతులు అధికారులు స్పందిస్తూ మీ మండలం లో మీ గ్రామం రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తాము అందులో ధరణిలో మిస్సింగ్ కింద అప్లై చేసుకునే అవకాశం ఉంది మీ సమస్య కు పరిష్కారం దొరుకుతుందని తెలియజేశారు ప్రస్తుతం ప్రభుత్వం మారడం పథకాలు మారడం ధరణి తీసేసి భూ భారతి ఏర్పాటు చేయడం ఎంత వరకు రైతులకు ప్రయోజనం ఉంటుందో చూడాలి దీని వలన ఇప్పుడైనా మా రైతుల కష్టాలు తీరుతాయని ఆశిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ బీజేపీ అధ్యక్షులు ఆకుల సతీష్ బీజేపీ సీనియర్ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి,అరుణ్ రావ్,శ్రీనివాస్ రెడ్డి, రాము,ఎన్ శ్రీపాల్ రెడ్డి, రైతులు వై శ్రీనివాస్ రెడ్డి, తలారి రాము, ఎం జీతయ్య, బాలాగారి బలరాం,కొమ్ము వీరయ్య సిహెచ్ జీతయ్య, దుర్గేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర క్రియాశీలకమైంది



## రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ : మే 19,** తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర క్రియాశీలకమైనదని రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.సోమవారం యాదగిరి గుట్టలోని లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఆత్మీయ సమ్మేళన సభకు ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిద్ధించిన వారి బతుకులు ఇంకా వెలుగు రాలేదని త్వరలో ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఉద్యోగాలు వచ్చేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అన్ని రకాలుగా బీసీలే వెనుకబడి ఉన్నారని వారికి న్యాయం జరిగేలా చూస్తానని, త్వరలో ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ తీసుకొని నిరుద్యోగుల సమస్యను వారి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ప్రముఖ సంఘ సేవకులు చిన్న శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ తాను హైదరాబాద్ యూసుఫ్ గూడలో నిర్మించబోయే రికార్డింగ్ స్టూడియోలో నిరుద్యోగ కళాకారులకు ఉచితంగా రికార్డింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నానని, భవిష్యత్తులో సినిమా అవకాశాలు చూపిస్తానని ఆయన అన్నారు, ఏపూరి సోమన్న మాట్లాడుతూ భవిష్యత్తు ఉద్యమంలో తాను అడుగులో అడిగై ఉంటానని హామీ ఇచ్చారు,నిరుద్యోగ కళాకారులు ఎదుర్కొంటు న్నటువంటి సమస్యలను కళ్ళ ముందు చూపించారు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,శ్రీనివాస్ గౌడ్ లకు సీఎం అప్పాయింట్మెంట్ ఇచ్చేలా మీరు కృషి చేయాలని వారిని కోరారు,యాదాద్రి భువన గిరి జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి మీసాల గణేష్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అనుమోజ్ వెంకటేష్ , నగరగంటి కిరణ్ యాక్షన్ టీం సభ్యులు గజ్వేల్ ప్రతాప్, జువ్వాడి ప్రవీణ్, కొండ్ర కుమార్, పేరాల యాదగిరి,సలీం, రమేష్, నర్మదా, రమా, మట్టెడ కవిత, కరుణాకర్,శివశంకర్, హరికృష్ణ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు,



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎన్నికలకు ముందే గ్రామాలు బలపడాలి !



స్థానిక ఎన్నికలు ఇదిగో అదిగో అంటూ కాలం గడిపేస్తున్నారు. ఇప్పటికైతే ఎప్పుడు ఎన్నికలు జరుపు తారన్న గ్యారెంటీ లేదు. తమకు పరిస్థితలు అనుకూలంగా ఉన్నాయా లేదా అన్న ధోరణిలో తెలుగు వల్లభులు లెక్కలు వేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో సానుకూల పరిస్థితుల కోసం చూస్తున్నారు. ఈ క్రమంలో వివిధ కార్యక్రమాలతో ప్రజల్లో మంచి మెప్పు పొందేలా కార్యక్రమాలు చేస్తున్నారు. అయితే ఎవరు అధికారంలోకి వచ్చినా స్థానిక సంస్థలను బలోపేతం చేసి, గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించడం లేదు. గ్రామస్థాయిలో కూడా పెత్తనం తమ చేతుల్లో ఉండేలా చూస్తున్నారు. వారు విధించే పన్నులను, పనులను వీరే చేస్తున్నారు. దీంతో గ్రామాలు ఆర్థికంగా బలపడడం లేదు. పెత్తనం తమ గుప్పిట్లో పెట్టుకుని సర్పంచ్‌లను డమ్మీలుగా గామర్చారు. గత జగన్ ప్రభుత్వం ఎపిలో సర్పంచ్‌లకు సమాంతరంగా వలంటీర్ల వ్యవస్థను ప్రవేశ పెట్టారు. చంద్రబాబు జన్మభూమి కమిటీలను పెట్టారు. ఇప్పుడు తెలంగాణలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తామంటున్నారు. రాజీవ్ గాంధీ స్థానిక ప్రభుత్వాల బలోపేతం కోసం తీసుకుని వచ్చిన రాజ్యాంగ సవరణలను తుంగలో తొక్కుతున్నారు. గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాలకురచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయి లో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగడం లేదు. కేంద్రం నేరుగా నిధులు ఇవ్వడం ద్వారా గ్రామాలను బలోపేతం చేయాలని కేంద్రం ఆలోచన చేసినా అందుకు పాలకులు సిద్దంగా లేరు. వివిధ పథకాలతో చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకోవడం లేదు. గ్రామాలు చేయాల్సిన నిర్ణయాలను సచివాల స్థాయిలో తీసుకుంటున్నారు. ఎన్నికైన సర్పంచ్‌లను డమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించకుండా..వారిని పనిచేయనీయ కుండా పెత్తనం చెలాయిస్తున్న తీరు వల్ల గ్రామాల సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్దం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్దం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్దకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ద తక్కువనే చెప్పాలి. ఇప్పటికీ ఆరుబయట మల విసర్జన అన్నది అలవాటుగా కొనసాగుతోంది. నిత్యం టీవీల్లో పత్రికల్లో ప్రకటనల ద్వారా ప్రజల్లో చైతన్యానికి కృషి చేస్తున్నా వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు పూర్తి కావడం లేదు. అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. వ్యక్తిగత మరుగుదొడ్ల కు 12వేల ఆర్థిక సాయం అందిస్తున్నా గ్రామాల్లో ప్రజలు వెంటనే మరుగదొడ్లు నిర్మించు కునేందుకు ముందుకు రావడం లేదు. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామాలను యూనిట్‌గా చేసి సర్పంచ్‌లకు బాధ్యత అప్పగించి ఉంటే ఇది వందశాతం సక్సెస్ అయ్యి ఉండేది. కానీ గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్ లను బాధ్యులను చేయక పోవడం వల్ల కార్యక్రమాలు విజయవంతం కావడం లేదు. గ్రామస్థాయిలో పని ఏదైనా సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా అమలు చేయాల్సి ఉంది. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. దీంతో వ్యవస్థ బలోపేతం అవుతుంది. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురుగుకాల్వల్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసేవారు లేనందున దుర్వాసన వెదజల్లు తుండటంతో పల్లె ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. రహదారుల్లోనే మురుగు నీరు ప్రవహిస్తుండటం దోమల బెడద తీవ్రం కావడంతో రోగాల బారిన పడుతున్నారు. అనేక అంటురోగాలు ప్రబలుతున్నాయి. మలేరియా, డెంగ్యూ విజృంభిస్తోంది. సర్పంచ్‌లు ఉన్నా లేకున్నా ఈ పనులను పెద్దగా పట్టించుకోవడంలేదు. ఇలాంటి సమస్యలనే ఇప్పుడు అధ్యయనం చేయాలి. గ్రామాలను బలోపేతం చేయాలి. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను,పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు.సర్పంచ్‌లకు పూర్తిస్థాయి అధకారాలను దఖలు పరచాలి. నిధులు సకాలంలో విడుదల చేయాలి. అప్పుడే గ్రామాలు బలపడతాయి. ఎన్నికలకు ముందే ఈ పనులు పూర్తి

# పంచాయితీలను ఆర్థికంగా ఆదుకోవాలి

- సర్పంచ్‌ల బాధ్యతలను పెంచాలి
- గ్రామస్థాయిలో ఉపాధి పనులను జోడించాలి

**హైదరాబాద్,మే19):** పంచాయితీరాజ్ చట్టాన్ని బలోపేతం చేసి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. కులవృత్తులను,గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొదిస్తే తప్ప మార్పు కానరాదని పలువురు ప్రముఖులు చెబుతున్నారు. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు, నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని అంటున్నారు. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. పల్లెల్లో ఏ పనులు చేయాలో సిఎం స్థాయిలో అధికారుల పర్యవేక్షణలోనే సాగుతోంది. గ్రామాల్లో సర్పంచ్‌ల బాధ్యత నామమాత్రంగా ఉంటోంది. వారికి బాధ్యత అప్పగిస్తే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేఛ్చతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్దంగా శిక్షించేలా చట్టం రూపొందించిన ప్రభుత్వం నిధుల కోసం కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామాల్లో పన్నులు ఇతరత్రా రూపంలో వస్తున్న ఆదాయం





సరిపోవడం లేదు. గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగితే తప్ప నిధులు సమకూరవు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామాల పరిధిలో అన్నీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగేలా చట్టసవరణ జరగాలి. ఎన్నికలకు ముందే ఇవన్నీ నిర్ధారించాలి. తెలుగు రాష్ట్రాల సిఎంలు ఇందుకు పూనుకోవాలి. గ్రామాల్లో జరిగే ప్రతి పని పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న సర్కార్ నిర్ణయంతో గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి. గ్రామాల నిధులు గ్రామాలకే చెందేలా చేయాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించేలా చేస్తే నిధుల దుర్వినియోగం తప్పుతుంది. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేస్తే పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థిక భారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. ఈక్రమంలో అధికారులు పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవాల్సిన అసవరం ఉంది. ఇలాచేస్తే కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏ పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి ఊరట కలుగనుంది. కూలీలకు పల్లెల్లోనే పారిశుద్ధ్య పనులు చూపించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించ వచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పారిశుద్ధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని పలువురు రాజకీయ నేతలు కూడా అంగీకరిస్తున్నారు. దీనివల్ల పల్లెలు పరిశుభ్రంగా మారతాయి. పంచాయతీలకు ఆర్థికభారం తప్పుతుంది.గ్రామ పంచాయతీల్లో ఇదివరకే డంపింగ్ యార్డుల నిర్మాణ పనులను ఉపాధి కూలీలతో చేపడుతున్నారు. పంచాయతీ పారిశుద్ధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు.



# పల్లె ప్రగతికి బిఆర్‌ఎస్ ప్రత్యేక కృషి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి వెల్లడి

**జనగామ,మే19:** పల్లె పట్టణ ప్రగతి కార్యాక్రమాలను ఉమ్మడి వరంగల్ జిల్లాలో పటిష్టంగా నిర్వహించామని, కానీ ప్రస్తుం గ్ఆమాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక కార్యక్రమాలు విజయం సాధించాయి. గ్రామాలను పచ్చగా,పరిశుభ్రంగా నిలిపేందుకు అధికారులు కృషి చేసారు. ప్రజాప్రతినిధులు, అధికారుల ఆశయానికి అడుగులు పడ్డాయి. సమీక్షలు, సమావేశాలు నిర్వహించి సర్పంచ్‌లను పురమాయించడంతో గ్రామాల అభివృద్ధిపై ప్రజలు దృష్టి సారించారు. గ్రామంలో గ్రామ పారిశుద్ధ్య కమిటీని ఏర్పాటు చేశాం. అందులో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు సభ్యులుగా ఉండేలా చర్యలు తీసుకున్నాం. ఎన్నికల హామీలో లేని అనేక సంక్షేమ పథకాలు, అందించిన ఘనత బిఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎర్రబెల్లి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం విస్మరించిందని, 24గంటల ఉచిత విద్యుత్ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఎర్రబెల్లి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. సమైక్య రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రైతుల కళ్లలో వెలుగులు చూడాలన్న లక్ష్యంతో కేసీఆర్ నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పడితే కరంటు కష్టాలు ఏర్పడుతాయన్న ఆంధ్ర పాలకుల విమర్శలకు దీటుగా 24గంటల ఉచిత కరంటు ఇచ్చి చూపారని అన్నారు.

## పాక్ దాడిని ఇలా తిప్పికొట్టాం ఇండియన్ ఆర్మీ



**ఢిల్లీ:**ఇటీవల పాక్-భారత్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' నేపథ్యంలో దేశ రక్షణ వ్యవస్థ పటిష్టతపై ప్రపంచ దేశాల నుంచి ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్య ంలో భారత రక్షణ వ్యవస్థ ఎంత సమర్థ వంతంగా పనిచేస్తుందో తెలియజేస్తూ మన డిఫెన్స్ సిస్టమ్‌లోని కీలక ఆయుధాలైన ఆకాశ్ మిస్సైల్స్ , ఎయిర్ డిఫెన్స్ గన్స్ పనితీరును వివరిస్తూ ఇండియన్ ఆర్మీ తాజాగా డెమో వీడియోలను విడుదల చేసింది.దేశ వైమానిక భద్రతలో ఆకాశ్ మిస్సైల్స్, ఎయిర్ డిఫెన్స్ గన్స్ కీలక పాత్ర పోషిస్తాయి. శత్రు క్షిపణులు, డ్రోన్ దాడులను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో ఇవి ముందుంటాయి. భారత సైన్యం విడుదల చేసిన డెమో వీడియోలలో వీటి పనితీరును స్పష్టంగా చూపించారు. ముఖ్యంగా, ఇటీవల పాకిస్థాన్ నుంచి వచ్చిన క్షిపణులు, డ్రోన్ దాడుల నుంచి పంజాబ్‌లోని అమృత్‌సర్ స్వర్ణదేవాలయాన్ని ఎలా కాపాడగలిగామో ఈ వ్యవస్థల సాయంతోనే అని సైన్యం పేర్కొంది. ఇది మన వైమానిక రక్షణ సామర్థ్యానికి నిదర్శనం.- ఏడీ గన్ తో సైన్యం వీడియో సందేశంఈ వీడియోలతో పాటు, పశ్చిమ కమాండ్ అధికారులు ఒక ప్రత్యేక వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఏడీ గన్ లతో కూడిన ఈ వీడియో ఎయిర్ డిఫెన్స్ గన్నర్ రూపొందించబడింది. ఇది అత్యంత కచ్చితత్వంతో కూడిన వైమానిక దాడులను ఎలా నిర్వహిస్తుందో చూపించింది. కూలిపోయిన పాకిస్థానీ డ్రోన్‌లను ఆర్మీ సిబ్బంది సేకరించడం, దాడి సమయంలో సైన్యం యొక్క అప్రమత్తత వంటి దృశ్యాలు ఈ వీడియోలో ఉన్నాయి. "దేశం ప్రశాంతంగా నిద్రపోవడానికి తాము మేల్కొని ఉన్నామని, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ భూమి నుంచి ఆకాశాన్ని రక్షిస్తున్నామని" సైన్యం ఈ వీడియో ద్వారా బలమైన సందేశం ఇచ్చింది. జాతీయ భద్రత పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించింది. శత్రువులను బూడిద చేసే వరకు తాము విశ్రమించమని స్పష్టం చేసింది.- పహల్గాం దాడికి ప్రతీకారం – ఆపరేషన్ సింధూర్భారత సైన్యం ఈ డెమోలు, వీడియోలను విడుదల చేయడానికి ప్రధాన నేపథ్యం పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'.

## నాన్న, అన్నయ్య పోలీసులు అతడికేమో ఉగ్ర లింకులు



**హైదరాబాద్:**హైదరాబాద్ లో పేలుళ్లకు కుట్ర పన్నిన ఉగ్రవాది సిరాజ్ కేసులో సంచలన విషయాలు వెలుగుచూస్తున్నాయి. గ్రూప్-2 శిక్షణ నిమిత్తం నగరానికి వచ్చిన దుండగుడు సిరాజ్ ఉగ్ర సంస్థ ఐసిస్ తో లింకులు ఏర్పరు చుకోవడమే కాకుండా, విజయనగరంలో తన సొంత ఇంటికే పేలుడు పదార్థాలను తెప్పిం చుకోవడం, అక్కడ రిహార్సిల్స్ కు ప్లాన్ చేయడం చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా సిరాజ్ తండ్రి తండ్రి, సోదరుడు పోలీసు శాఖలో పనిచేస్తున్నారు. సిరాజ్ ను కూడా పోలీసు అధికారిగా చూడాలని ఆ కుటుంబం భావించగా, అతడు చదువు పేరుతో హైదరాబాద్ కు వచ్చి ఉగ్రవాదం పట్ల ఆకర్షితుడయ్యాడని పోలీసుల దర్యాప్తులో తేలింది.హైదరాబాద్ నగరంలో పేలుళ్లకు ప్లాన్ చేసిన ఇద్దరిని ఆదివారం కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. నిందితుల్లో ఒకరు విజయనగరానికి చెందిన సిరాజ్ ఉర్ రెహ్మాన్ కాగా, మరొకరు హైదరాబాద్ బోయిగూడకు చెందిన సయ్యద్ సమీర్ గా పోలీసులు గుర్తించారు. సిరాజ్ ఉర్ రెహ్మాన్ డిగ్రీ చదువుకుని గ్రూప్-2 శిక్షణ నిమిత్తం విజయనగరం నుంచి హైదరాబాద్ వచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు. ఇక సమీర్ నగరంలోనే లిఫ్ట్ ఆపరేటింగ్ సంస్థలో పనిచేస్తున్నాడని సమాచారం.కేసు దర్యాప్తులో ప్రాథమిక ఆధారాల ప్రకారం ఈ ఇద్దరు ఆల్ హింద్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ (అహిం) పేరిట సంస్థను ఏర్పాటు చేసి కార్యకలాపాలు సాగించారు. ఆ సంస్థకు సిరాజ్ నంబర్ వన్ గా, సమీర్ నంబర్ టుగా వ్యవహరించారని పోలీసులు చెబుతున్నారు.సౌదీ అరేబియా నుంచి గుర్తు తెలియని ఉగ్రవాద సంస్థ హ్యాండ్లర్ ఉగ్ర కుట్రలో కోసం వీరిని ఆపరేట్ చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలిందని సమాచారం. సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం ఇన్ స్టాగ్రామ్ లో సౌదీ హ్యాండ్లర్ నిందితులతో సంప్రదింపులు జరిపినట్లు చెబుతున్నారు. దేశం లో పేలుళ్లకు పథకం రచించడంతోపాటు అందుకోసం పొటాషియం క్లోరేట్, సల్ఫర్ వంటి పేలుడు రసాయనాలను ఆన్ లైన్ లో కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు.

## నాలుగురోజులు వదలబొమ్మాళీ అంటున్న బంగాళాఖాతం



**హైదరాబాద్:**రాబోయే నాలుగు రోజుల పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం కారణంగా తెలంగాణ రాష్ట్రంలో రాబోయే నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.తెలంగాణా రాష్ట్రంలో వర్షాలుఇక నేడు, రేపు కొన్ని ప్రాంతాలలో తేలికపాటి జల్లులు, మరికొన్ని ప్రాంతాలలో ఒక మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. కాగా నేడు రాష్ట్రంలోని అనేక జిల్లాలలో పలు ప్రాంతాలలో ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆయా జిల్లాలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది.నేడు కామారెడ్డి ,సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, హన్మకొండ, వరంగల్, నాగర్ కర్నూల్, వనపర్తి , జోగులాంబ గద్వాల జిల్లాలలో ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మరికొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం కూడా ఉందని పేర్కొంది. ఇప్పటికే అనేక చోట్ల నేడు వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.వచ్చే నాలుగు రోజులూ వర్షాలేఇదిలా ఉంటే వచ్చే నాలుగు రోజులు ఉమ్మడి నిజామాబాద్, రంగారెడ్డి, మహబూబ్నగర్, కరీంనగర్ జిల్లాలలో మోస్తరు వర్షాలతో పాటు, భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నట్టు పేర్కొంది. వర్షం కురిసే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ వైర్ల కింద, చెట్ల కింద ఉండరాదని, ఉరుములు మెరుపులు వస్తున్న సమయంలో ఫోన్లు మాట్లాడరాదని సూచించింది. ఇక రైతులు పంటల విషయంలో జాగ్రత్తగా ఉండాలని పేర్కొంది.ఇదిలా ఉంటే ఈసారి నైరుతి రుతుపవనాలు అనుకున్న సమయం కంటే ముందుగానే కేరళ తీరాన్ని తాకే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో ఋతుపవనాలు పూర్తిగా విస్తరించి ఉన్నాయని ఈనెల 27వ తేదీన కేరళ తీరాన్ని తాకే అవకాశం అంచనా వేసినప్పటికీ, అంతకంటే ముందే ఈ నెల 24వ తేదీన కేరళలోకి ప్రవేశిస్తాయని, ఇక జూన్ మొదటి వారంలోనే తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది.

## పసిడి ప్రియులకు గుడ్ న్యూస్ మళ్లీ తగ్గిన బంగారం ధరలు



**హైదరాబాద్:**పసిడి ప్రియులకు గుడ్ న్యూస్. మే 19, 2025 నాటికి భారతదేశంలో బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. గత కొన్ని రోజులుగా వీటి రేట్లు తగ్గుతుండటం విశేషం. రెండు వారాల క్రితం 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర 98 వేల స్థాయిలో ఉండగా, ప్రస్తుతం మాత్రం 95 వేలకు వచ్చేసింది.ఈ నేపథ్యంలో గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం నేడు ఉదయం 6.30 గంటల నాటికి హైదరాబాద్‌లో 24 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ.95,120గా నమోదైంది. ఇక 22 క్యారెట్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 87,190గా కలదు. ఇదే సమయంలో దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ.95,270 కాగా, 22 క్యారెట్ పుత్తడి ధర 10 గ్రాములకు రూ. 87,340గా ఉంది.వెండి రేట్లు ఎలా ఉన్నాయంటే..ఇక వెండి ధరల విషయానికి వస్తే ఇవి కూడా తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో హైదరాబాద్, విజయవాడ, చెన్నైలో కేజీ వెండి ధర నిన్నటితో పోల్చితే రూ.100 తగ్గిపోయి రూ.106,900 స్థాయికి చేరుకుంది. ఇక ఢిల్లీలో కిలో వెండి రేటు రూ.96,900 కాగా, బెంగళూరు, పూణే, వడోదరా, ముంబై ప్రాంతాల్లో కూడా రూ.96,900 స్థాయిలోనే ఉంది.గోల్డ్ స్వచ్ఛత గురించి తెలుసా..24 క్యారెట్ల బంగారాన్ని అత్యంత స్వచ్ఛమైనదిగా పరిగణిస్తారు. స్వచ్ఛమైన బంగారం లేదా 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. బంగారు నాణేలు, కడ్డీలను తయారు చేయడానికి 24 క్యారెట్ల బంగారాన్ని ఉపయోగిస్తారు. ఆభరణాల తయారీకి 22 క్యారెట్ల బంగారం ఉపయోగిస్తారు.

# అమెరికాపై గెలిచిన భారతీయ విద్యార్థిని అందరికీ ఆదర్శం



**అమెరికా:**అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న భారతీయ పీహెచ్‌డీ విద్యార్థిని ప్రియ సక్సేనా, తనపై ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన అకస్మిక డిపోర్టేషన్ (బహిష్కరణ) ప్రయత్నాన్ని చట్టప రంగా దీటుగా ఎదుర్కొని, ఫెడరల్ కోర్టు ద్వారా విజయం సాధించారు. చిన్న ట్రాఫిక్ ఉల్లంఘనను కారణంగా చూపి ఆమె వీసాను రద్దు చేయడాన్ని కోర్టు కొట్టివేసింది.28 ఏళ్ల ప్రియ సక్సేనా దక్షిణ డకొటా స్కూల్ ఆఫ్ మైన్స్ అండ్ టెక్నాలజీ లో కెమికల్ బయాలాజికల్ ఇంజినీరింగ్‌లో పీహెచ్‌డీ చివరి దశలో ఉన్నారు. ఆమె చట్టబద్ధంగా మంజూరైన స్టూడెంట్ వీసా కలిగి ఉన్నారు. అయితే, 2024 ఏప్రిల్‌లో అమెరికా హెూంల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఆమె వీసాను అకస్మాత్తుగా రద్దు చేసింది. దీనికి కారణంగా ఆమెపై ఉన్న "క్రిమినల్ రికార్డ్" అని పేర్కొంది.

కానీ, వాస్తవానికి ఆ క్రిమినల్ రికార్డ్ కేవలం 2021లో జరిగిన ఒక చిన్న ట్రాఫిక్ ఉల్లంఘన. ఎమర్జెన్సీ వాహనానికి దారి ఇవ్వకపోవడం మాత్రమే. ఇందుకు ఆమె అప్పట్లోనే ఫైన్ చెల్లించి, విషయాన్ని పరిష్కరించారు. ఇలాంటి లఘు నేరాలు అమెరికా వలస చట్టాల ప్రకారం డిపోర్టేషన్‌కు కారణం కాబోవు అని ప్రియ న్యాయవాది కోర్టులో బలంగా వాదించారు. వీసా రద్దు చేయడంతో పాటు, ఆమె స్టూడెంట్ ఎక్స్చేంజ్ అండ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ రికార్డ్ కూడా తొలగించబడింది. దీంతో మే 10న పీహెచ్‌డీ పట్టా పొందే అవకాశం ఆమెకు దూరం అవుతుందనే తీవ్ర ఆందోళన నెలకొంది.న్యాయ పోరాటం – విజయం:ఈ నేపథ్యంలో, ప్రియ సక్సేనా తనపై తీసుకున్న చర్యను సవాలు చేస్తూ ఏప్రిల్ మధ్యలో ట్రంప్ ప్రభుత్వంపై ఫెడరల్ కోర్టులో కేసు దాఖలు చేశారు. కేసును విచారించిన ఫెడరల్ జడ్జి తొలుత ప్రియకు అనుకూలంగా తాత్కాలిక ఆదేశం జారీ చేసి, ఆమె విద్యాభ్యాసం కొనసాగించే హక్కును కల్పించారు. ఈ తాత్కాలిక ఉపశమనంతో, ప్రియ విజయవంతంగా తన డాక్టరేట్ పట్టాను ఈ మధ్య కాలంలో పొందారు. తాజాగా, ఈ వారం ఫెడరల్ కోర్టు మరో కీలక ముందస్తు ఉత్తర్వు ఇచ్చింది. ఈ ఉత్తర్వు ప్రకారం, డీహెచ్.ఎస్ ఆమెను అరెస్టు చేయడానికి లేదా నిర్బంధించడానికి కోర్టు అనుమతి లేకుండా ఎటువంటి చర్యలు తీసుకోవడానికి వీల్లేదు. జడ్జి తన తీర్పులో డీహెచ్.ఎస్ చర్యలు చట్ట విరుద్ధంగా కనిపిస్తున్నాయని మరియు ప్రియకు శాశ్వత నష్టం కలిగించవచ్చని స్పష్టం చేశారు.వలసదారులపై కఠిన వైఖరి విద్యార్థులపై ప్రభావం:వలసదారులపై కఠిన వైఖరితో ఉన్న ట్రంప్ పాలన, 2025లో తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత తన చర్యలను మరింత కఠినతరం చేసింది. అంతర్జాతీయ విద్యార్థులు కూడా ఈ కఠిన చర్యల వల్ల తీవ్రంగా ప్రభావితమవుతున్నారు. చిన్నచిన్న కారణాలతో వేలాది వీసాలు, సెవిస్ రికార్డులు రద్దు చేయబడినట్లు తీవ్ర ఆరోపణలు వెలువడుతున్నాయి.ఇటీవల కోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో, డీహెచ్.ఎస్ ఒక మిలియన్‌కు పైగా అంతర్జాతీయ విద్యార్థుల వివరాలను ఎఫ్.బీఐ డేటాబేస్ ద్వారా స్కాన్ చేశామని, అందులో 6,400 కేసుల్లో "మ్యాచ్" లభించిందని, వాటిలో సుమారు 3,000 వీసాలు రద్దు చేశామని స్వయంగా అంగీకరించింది. అయితే, ఈ విధంగా రద్దు చేయబడిన చాలా మంది విద్యార్థులు వాస్తవానికి చట్టబద్ధంగా అమెరికాలో నివసిస్తున్నవారే.ప్రియ విజయం – ఇతరులకు స్ఫూర్తిఈ నేపథ్యంలో, ప్రియ సక్సేనా తన న్యాయ పోరాటంలో సాధించిన విజయం అమెరికాలో ఉన్న వేలాది మంది అంతర్జాతీయ విద్యార్థులకు, ముఖ్యంగా చిన్నపాటి కారణాలతో ఇబ్బందులు పడుతున్న వారికి గొప్ప ఆశాకిరణంగా మారింది. చట్టబద్ధంగా ఉన్నవారిని కూడా చిన్న కారణాలతో వేధించే ప్రభుత్వ విధానంపై నిపుణులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ విజయంతో అంతర్జాతీయ విద్యార్థులకు కూడా అమెరికా చట్టవ్యవస్థ ద్వారా న్యాయ పరిరక్షణ లభిస్తుందని తేలింది. ప్రియ సక్సేనా న్యాయ విజయమొక వ్యక్తిగత గెలుపు మాత్రమే కాదు, వేలాది అంతర్జాతీయ విద్యార్థులకు అమెరికా న్యాయవిధానాలపై నమ్మకాన్ని కలిగించే సంఘటనగా నిలిచింది. ఇలాంటి కఠిన చర్యలపై నిఖార్సయిన సమీక్ష అవసరం ఉందని వలస నిపుణులు సూచిస్తున్నారు.

# బైడెన్‌కు క్యాన్సర్ నిర్ధారణ భార్య జిల్‌పై వెల్లువెత్తుతున్న విమర్శలు



**అమెరికా:**అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌కు తాజాగా ప్రొస్టేట్ క్యాన్సర్ నిర్ధారణ అవ్వడం ప్రపంచవ్యాప్తంగా చర్చ నీయా ంశమైంది. ఈ వార్త వెలువడిన వెంటనే, బైడెన్ భార్య జిల్ బైడె న్‌పై తీవ్ర ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బైడెన్ అనారోగ్య విషయం ఆమెకు ముందే తెలుసని, అయినప్పటికీ ఆయనను బలవంతంగా మీడియా ముందుకు నెట్టివేసి అవమానపరిచారని నెటిజన్లు, కొందరు విమర్శకులు మండిపడుతున్నారు.-జిల్‌పై ఆరోపణలు.. వృద్ధుల వేధింపుల కేసు పెట్టాలని డిమాండ్బైడెన్ ఆరోగ్యం క్షీణించినా, ఆయన వ్యవహారశైలి సరిగా లేకపోయినా, బహిరంగ వేదికలపై ఆయన ఇబ్బంది పడుతున్నా జిల్ కావాలనే వాటిని పట్టించుకోకుండా వ్యవహరించారని ఆరోపణలు వస్తున్నాయి. తాజా క్యాన్సర్ నిర్ధారణ తర్వాత ఈ విమర్శలు మరింత తీవ్రమయ్యాయి. జిల్ బైడెన్‌పై వృద్ధుల వేధింపుల కేసు పెట్టాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు.-ట్రంప్ అనుమానం.. వైద్యుడి పోస్ట్ఈ వ్యవహారంపై ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా స్పందించారు. డాక్టర్ జిల్‌కు తన భర్తలో క్యాన్సర్ లక్షణాలను గుర్తించడంలో ఎలా విఫలమయ్యారని ఆయన ప్రశ్నించారు. నిజానికి, ప్రొస్టేట్ క్యాన్సర్ ప్రారంభ దశలో గుర్తించడం సాధ్యమేనని, ఇది బోన్ మెటాస్టేసెస్ కావడానికి 5-7 ఏళ్లు పట్టవచ్చని ఓ వైద్యుడు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 2025 మేలో మెటాస్టాటిక్ క్యాన్సర్ నిర్ధారణ అయితే, దాని లక్షణాలు ఐదారేళ్ల ముందే కనిపించి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పోస్టును ట్రంప్ రీట్వీట్ చేస్తూ, "ఇదో మరో కప్పిపుచ్చుడా అని అనుమానం వ్యక్తం చేశారు.- వైట్‌హౌస్‌లో పారదర్శకత లోపం: మాజీ ఉద్యోగి లారోసా వ్యాఖ్యలుబైడెన్ పాలనా కాలంలో పారదర్శకత లోపించిందనే ఆరోపణలకు బలం చేకూరుస్తూ, మాజీ ప్రెస్ సెక్రటరీ లారోసా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. వైట్‌హౌస్‌లో బైడెన్ కుటుంబం కనీసం చిన్న చిన్న విషయాలను కూడా దాచిపెట్టడానికి ప్రయత్నిస్తుందని, ఇది వారి వ్యవహారశైలి అని లారోసా పేర్కొన్నారు. ప్రెస్ కవరేజ్ గురించి అబద్ధాలు చెప్పడం, కుక్క కాటు వంటివి కూడా దాచిపెట్టారని, ఇలాంటి చిన్న విషయాల్లోనే పారదర్శకత లేకపోతే, పెద్ద విషయాలను ఎలా దాచిపెడతారో ఊహించవచ్చని ఆమె అన్నారు.-నెటిజన్ల ఫైర్.. జిల్‌పై తీవ్ర విమర్శలుఇక సోషల్ మీడియాలో జిల్ బైడెన్‌పై నెటిజన్లు ఓ రేంజ్‌లో మండిపడుతున్నారు. వృత్తి రిత్యా డాక్టర్ అయి ఉండి, భర్త ప్రాణాంతక వ్యాధితో బాధపడుతుంటే గుర్తించలేదా అని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. కొందరు ఆమెను "దెయ్యం"గా అభివర్ణిస్తున్నారు. మతిమరుపు, క్యాన్సర్ ఉందని తెలిసి కూడా ఆయన్ను బయటకు పంపిందని ఆరోపిస్తున్నారు. "మీ జీవిత భాగస్వామికి ఇలా చేయడం మీరు ఊహించుకోండి?" అని ప్రశ్నిస్తున్నారు."జిల్ బైడెన్ ప్రేమగల భార్య కాదు. ఆమె కేవలం అధికార దాహం గలది. అందుకే మతిమరుపు, క్యాన్సర్‌తో బాధపడుతున్న భర్తను మీడియా ముందుకు నెట్టివేసింది. ఇది ప్రేమ కాదు, స్వార్థం" అని కొందరు నెటిజన్లు ఘాటుగా వ్యాఖ్యానిస్తున్నారు. కొందరైతే ఆమె "నిజమైన డాక్టర్ కూడా కాదు" అంటూ ఎద్దేవా చేస్తున్నారు. మొత్తం మీద, జో బైడెన్‌కు క్యాన్సర్ నిర్ధారణ తర్వాత జిల్ బైడెన్ వ్యవహారశైలిపై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి,

# ఉమ్మడి కృష్ణాలో 'సంచులు' సరిపోవట్లేదట



**కృష్ణాజిలా:**ఉమ్మడి కృష్ణాజిల్లా గురించి ప్రధాన పత్రికల్లో వరుస పెట్టి వస్తున్న కథనాలు.. ప్రభుత్వాన్ని ఇరుకున పడేస్తున్నాయి. ఆ వార్తలు కూడా.. జిల్లా ఎడిషన్లలోనో.. జోన్ విభాగాల్లోనో కాకుండా.. ఏకంగా.. ప్రధాన ఎడిషన్ల లోనే పతాక శీర్షికల్లోనే వార్తలు వస్తున్నాయి. దీంతో కూటమి పార్టీల మధ్య ఈ విషయం చర్చగా మారింది. సంచులు సర్దేస్తున్నారని.. సంచులు సరిపోవట్లేదని.. పెద్ద ఎత్తున వార్తలు వస్తున్నాయి. నిజానికి గతంలో నూ ఇలానే ఉన్నా.. ఇప్పుడు మరింతగా పెరిగిపోయినట్టు తెలుస్తోంది.ఏం జరుగుతోంది?ఉమ్మడి కృష్ణా జిల్లా అంటేనే.. ఇసుక, మద్యం, మట్టికి ప్రాధాన్యం ఉంటుంది. ఏ నాయకుడు అయినా.. ఈ మూడు అంశాలను పక్కన పెట్టి రాజకీయాలు చేసే పరిస్థితి లేదు. ఇది వైసీపీ అయినా.. టీడీపీ అయినా.. మరో పార్టీ అయినా.. నాయకులు నాయకులే కదా!. పైగా చెంతనే గలగలా పారే కృష్ణమ్మ ఉండడం.. కొండలకుకొదవ లేకపోవడం.. మందుబాబులు సైతం ఎక్కువగా ఉన్న జిల్లా కావడంతో ఈ జిల్లా ఈ మూడు అంశాల్లో పేరెన్నికగందనే చెప్పాలి.ఈ నేపథ్యంలోనే ఉమ్మడి కృష్ణాలో ఏ నాయకుడైనా.. బలంగా ఎదిగారంటే.. వారి వెనుక.. ఈ మూడింటిలో ఏదో ఒకటి కామన్‌గా ఉంటుంది. ఇది గతం మాట. కానీ.. ఇప్పుడు పరిస్థితి మారింది. వచ్చే ఎన్నికలను ముందుగానే ఊహించుకుంటున్న నాయకులు.. సొంత కూటమిలోనే పోటీ పడుతున్నారు. ఒకరిపై ఒకరు పైచేయి సాధించుకుంటున్నారు. ప్రస్తుతం ఉమ్మడి కృష్ణాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ కూటమి పార్టీల్లో డబుల్-త్రిబుల్ నాయకులు ఉన్నారు.అంటే.. ఒక్కొక్క నియోజకవర్గానికి బలమైన నాయకులు ఇద్దరేసి చొప్పున ఉన్నారు. అయితే.. గత ఎన్నిక ల్లో టికెట్లు త్యాగాలు చేశారు. కానీ, త్యాగ ధనులు ఇప్పుడు బలోపేతం అవుతున్నారు. వచ్చే ఎన్నికల నాటికి తమ గుర్రం ఎగిరితే.. అప్పటికి తమ దగ్గర సొమ్ములు లేకపోతే.. ఎలా అంటూ.. చెలరేగుతున్నారు. దీనిని చూసి.. అసలు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ఉన్న వారు.. వీరిని మించిన రీతిలో సంపాదనకు పగ్గాలు లేకుండా పరుగులు పెడుతున్నారు. దీంతో పోటా పోటీగా ఇసుక, మద్యం, మట్టి అక్రమాలు సాగుతున్నా యి. మరి ఇది మంచి చేస్తుందా? చెడు తెస్తుందా? అనేది వచ్చే ఎన్నికల వరకు వెయిట్ చేయాల్సిందే.

# కష్టంగా జైలు జీవితం.. బెయిలు కోసం గాలి తాపత్రయం



**కర్ణాటక :**ఓబులాపురం మైనింగ్ కేసులో శిక్ష అనుభవిస్తున్న కర్ణాటక మాజీ మంత్రి, ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి బెయిలు కోసం కో ర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన వయసు, సామాజిక సేవా కార్యక్రమాలను చూసి బెయిల్ మంజూరు చేయాలని న్యా యమూర్తిని కోరారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉం డటంతో జైలులో ఉండలేకపోతున్నానని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. గాలి బెయిల్ పిటిషన్ ను విచారణకు స్వీకరించిన హైకోర్టు ఎలాంటి తీర్పు వెలువరించనుందనేది ఆసక్తిరేపుతోంది.ఓబులాపురంలో అక్రమ మైనింగ్ నిర్వహి ంచారని, ఏపీ, కర్ణాటక సరిహద్దులు చెరిపేయడంతోపాటు నిబంధనలకు విరుద్ధంగా ఇనుప ఖనిజం ముడిసరుకు తవ్వుకు న్నారని గాలిపై అభియోగాలు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆయనపై దర్యాప్తు జరిపిన సీబీఐ పోలీసులు అక్రమ తవ్వకాలతో ప్రభుత్వానికి రూ.1,200 కోట్ల రూపా యలు నష్టం వాటిల్లిందని గుర్తించారు. సుదీర్ఘ విచారణ తర్వా త గత వారం ఓపులాపురంలో అక్రమ మైనింగుపై హైకోర్టు తీర్పు వెలువరించింది. నిందితుల జాబితాలో ఉన్న గాలి జనార్దన్ రెడ్డితోపాటు ఆయన బావమరిది బీ.వీ.శ్రీనివాసులరెడ్డి, రాజగోపాలరెడ్డి, అలీఖాన్ సహా ఇతరులకు ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. దీంతో మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డిని చంచల్ గూడ జైలుకు తరలించారు.అయితే వయసు మీద పడటం, పలు అనారోగ్య సమస్యలు వల్ల తాను జైలులో ఉండలేకపోతున్నానని, తన పరిస్థితిని గమనించి బెయిల్ మంజూరు చేయాలని ముద్దాయి గాలి జనార్దన్ రెడ్డి హైకోర్టులో బెయిలు పిటిషన్ దాఖలు చేశారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘ కాలిక సమస్యలతో బాధపడుతున్న చేశారు.

# కదిరిలో కందికుంట స్ట్రాటజీ.. వైసీపీకి భారీ షాక్



**అనంతపురం:**ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి నియోజ కవర్గంలో టీడీపీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్.. చాలా వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. ఎక్కడికక్కడ వైసీపీ నాయకులను కట్టడి చేయడమే కాదు.. వైసీపీని భారీ ఎత్తున ఇరుకున పెట్టేలా స్ట్రాటజీ ప్లే చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తం గా స్థానిక సంస్థలను కూటమి నాయకులు తమ వైపు తిప్పుకొంటున్న విషయం తెలిసిందే. దీనిని తప్పు బట్టాల్సిన అవసరం లేదు.ఈ క్రమంలోనే తాజాగా కదిరి మునిసిపా లిటీపైనా.. కందికుంట వ్యూహాత్మక ఎత్తుగడ వేశారు. దీనిని దక్కిం చుకునేందుకు చాలా రాజకీయం ప్లే చేశారు. సక్సెస్ కూడా అవుతున్నారు. మొత్తం వైసీపీ చేతిలో ఉన్న కదిరి మునిసిపాలిటీలో కొన్నాళ్ల కిందటి వరకు టీడీపీ ఉనికి పెద్దగా లేదు. కానీ, గత ఏడాది ఎన్నికల్లో విజయం దక్కించుకున్న కందికుంట.. ఇక్కడ పాగా వేయాలని నిర్ణయించుకున్నారు.ఈ క్రమంలోనే వైసీపీలోని టీడీపీ సానుభూతి పరులను తనవైపు తిప్పుకొన్నారు. పైగా.. వైసీపీని ముందుం డి నడిపించే నాయకులు కూడా కరువయ్యారు. ఎవరికివారే యమునా తీరే అన్నట్టుగా వ్యవహరిస్తుండ డంతో కదిరి మునిసిపల్ రాజకీయాలు దారి తప్పాయి. ఈ క్రమంలోనే వైసీపీ నుంచి పదుల సంఖ్యలో కౌన్సిలర్లు .. టీడీపీ గూటికి చేరిపోయారు. ప్రస్తుతం కదిరి మునిసిపాలిటీలో 25 మంది టీడీపీకి అనుకూలంగా ఉన్నారు.మరో 11 మంది మాత్రమే వైసీపీకి అనుకూలంగా ఉన్నారు. దీంతో కదిరి మునిసిపల్ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు.. కందికుంట వ్యూహాత్మ కంగా వ్యవహరిస్తున్నారు. గత రెండు రోజులుగా కౌన్సిలర్లను బెంగళూరులోనే ఉంచి.. వారిని జాగ్రత్తగా కాపాడుకున్నారు.. తాజాగా సోమవారం సాయంత్రం.. చైర్మన్ ఎన్నిక జరగనుంది. దీనిలో విజయం దక్కించుకునేలా.. మరింత మందిని వైసీపీ నుంచి తనవైపు తిప్పుకొనేలా కందికుంట ప్రయత్నిస్తున్నారు. ఇది జరిగినా.. జరగక పోయినా.. కదిరి ఇప్పటికే టీడీపీ వశం అయిందని అంటున్నారు పరిశీలకులు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 140 కోట్ల మందితో ఇబ్బంది పడుతున్నాం శరణార్థులకు చోటు లేదు



**ఢిల్లీ:** శరణార్థులకు భారతదేశంలో ఆశ్రయం ఇవ్వలేమని సుప్రీం కోర్టు ఒక సంచలన తీర్పును వెలువరించింది. "భారత్ ఏదో ప్రపంచం నలుమూలల నుండి వచ్చే శరణార్థులకు ఉచితంగా ఉండే ధర్మశాల కాదు" అని తేల్చి చెప్పింది. అంతేకాదు, దేశంలో ఉన్న శరణార్థులు వెంటనే ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని కూడా స్పష్టం చేసింది. ఈ మేరకు శ్రీలంక శరణార్థులు వేసిన ఒక పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. "ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు భారతదేశం ఆతిథ్యం ఇవ్వాలా? ఇప్పటికే మనకు 140 కోట్ల మంది జనాభా ఉన్నారు. మనం అన్ని ప్రాంతాల నుంచి వచ్చే విదేశీయులకు వినోదం అందించే ధర్మశాల కాదు" అని జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. శ్రీలంకకు చెందిన ఒక తమిళ వ్యక్తిని నిర్బంధంలో ఉంచడాన్ని సవాలు చేస్తూ వేసిన పిటిషన్‌లో జోక్యం చేసుకోవడానికి కోర్టు నిరాకరించింది. ఈ కేసును జస్టిస్ కె వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారించింది. పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు వివరిస్తూ.. అతను శ్రీలంకకు చెందిన తమిళ వ్యక్తి అని, వీసాపై భారతదేశానికి వచ్చాడని, ఒకవేళ తన స్వదేశానికి తిరిగి వెళ్తే ప్రాణాలకు ముప్పు ఉందని వాదించారు. అంతేకాకుండా, పిటిషనర్‌ను దాదాపు మూడు సంవత్సరాలుగా ఎలాంటి బహిష్కరణ ప్రక్రియ లేకుండా నిర్బంధంలో ఉంచారని కూడా ఆయన కోర్టుకు తెలిపారు. దీనికి జస్టిస్ దత్తా స్పందిస్తూ.. "ఇక్కడ స్థిరపడటానికి మీకు ఏ హక్కు ఉంది?" అని సూటిగా ప్రశ్నించారు. పిటిషనర్ ఒక శరణార్థి అని, అతని భార్య, పిల్లలు భారతదేశంలో స్థిరపడ్డారని పిటిషనర్ తరపు న్యాయవాది మళ్లీ నొక్కి చెప్పడానికి ప్రయత్నించారు. అయితే, జస్టిస్ దత్తా స్పందిస్తూ చట్ట ప్రకారం ఏర్పాటు చేసిన విధానం ప్రకారమే పిటిషనర్ స్వేచ్ఛను హరించడం జరిగిందని, ఇందులో రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఉల్లంఘన ఏమీ జరగలేదని స్పష్టం చేశారు. అంతే కాకుండా, భారతదేశంలో స్థిరపడే ప్రాథమిక హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం కేవలం భారతీయ పౌరులకు మాత్రమే అందుబాటులో ఉంటుందని జస్టిస్ దత్తా తేల్చి చెప్పారు. పిటిషనర్ తన స్వదేశంలో ప్రాణాలకు ముప్పు ఎదుర్కొంటున్నాడని న్యాయవాది ఆందోళన వ్యక్తం చేసినప్పుడు, జస్టిస్ దత్తా మరింత కఠినంగా స్పందిస్తూ "వేరే దేశానికి వెళ్లిపో" అని సూచించారు. ఇదిలా ఉండగా, ఇటీవల రోహింగ్యా శరణార్థులను భారతదేశం నుంచి బహిష్కరించే విషయంలో జోక్యం చేసుకోవడానికి కూడా సుప్రీంకోర్టు నిరాకరించిన విషయం తెలిసిందే. ఈ కేసు పూర్వాపరాలు పరిశీలిస్తే.. 2015లో పిటిషనర్‌ను మరో ఇద్దరితో పాటు ఎల్‌టిటిఇ కార్యకర్త అనే అనుమానంతో క్యూ బ్రాంచ్ పోలీసులు అరెస్టు చేశారు. 2018లో, ట్రయల్ కోర్టు పిటిషనర్‌ను యుఎపిఎ (చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం) సెక్షన్ 10 కింద నేరానికి పాల్పడినట్లు నిర్ధారించి 10 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. అయితే, 2022లో మద్రాస్ హైకోర్టు అతని శిక్షను 7 సంవత్సరాలకు తగ్గించింది. కానీ, అతను తన శిక్ష పూర్తి చేసుకున్న వెంటనే భారతదేశం విడిచి వెళ్లాలని, అతను భారతదేశం విడిచి వెళ్లే వరకు శరణార్థి శిబిరంలోనే ఉండాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. పిటిషనర్ తన వాదనలు వినిపిస్తూ, 2009లో శ్రీలంక యుద్ధంలో ఎల్‌టిటిఇ మాజీ సభ్యుడిగా పోరాడినందున, తనను శ్రీలంకలో బ్లాక్ గెజిటెడ్‌గా ఉంచారని తెలిపారు. అందువల్ల, తనను తిరిగి అక్కడికి పంపిస్తే, అరెస్టు చేసి హింసిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, తన భార్య అనేక దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతోందని, తన కుమారుడు పుట్టుకతో వచ్చిన గుండె జబ్బుతో బాధపడుతున్నాడని కూడా ఆయన కోర్టుకు విన్నవించుకున్నారు. పిటిషనర్ తరపున న్యాయవాదులు ఆర్.సుధాకరన్, ఎస్.ప్రభు రామసుబ్రమణియన్, ఏఎస్ఏఓఆర్ వైరవన్ తమ వాదనలు వినిపించారు.

# రూ.3,200 కోట్లు ఎక్కడున్నాయి లిక్కర్ స్కాంలో కింగ్ పిన్ సమాచారం లభ్యంకాలేదా



**అమరావతి:** ఏపీ లిక్కర్ స్కాం దర్యాప్తు చురుగ్గా కొనసాగుతోంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉందనే ఆరోపణలతో పలువురు కీలక వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మరోవైపు నిందితులను కస్టడీలోకి తీసుకుని సుదర్ఘంగా విచారిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన నుంచి లిక్కర్ స్కాంపై దృష్టి పెట్టింది. ముందు విజిలెన్స్ తో విచారణ చేపట్టి ఆ తర్వాత కేసును సీఐడీకి బదిలీ చేయింది. కేసును సీఐడీ కొలిక్కి తెస్తున్న సమయంలో సిట్ కు అప్పగించింది. అయితే ఏ సంస్థ దర్యాప్తు చేసినా స్కాంలో కొన్ని కీలక విషయాలపై ఆధారాలు సేకరించారా? లేదా? అన్నదే సస్పెన్స్ గా మారింది. లిక్కర్ స్కాంలో ప్రధాన నిందితుడిగా మాజీ ఐటీ సలహాదారు రాజ్ కేసిరెడ్డిని అరెస్టు చేశారు. అదేవిధంగా రాజ్ కేసిరెడ్డి సమీప బంధువులతోపాటు ఆయన స్నేహితులు కొందరిని, వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని సైతం నిందితుల జాబితాలో చేర్చారు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయరెడ్డి, మాజీ సీఎం జగన్ ఓఎస్డీ క్రిష్ణమోహన్ రెడ్డిని జైలుకు పంపారు. ప్రధాన నిందితుడు కేసిరెడ్డి రాజ్ తోపాటు నిందితుల జాబితాలో ఉన్న మిథున్ రెడ్డి, విజయసాయిరెడ్డి, ధనుంజయరెడ్డి, క్రిష్ణమోహన్ రెడ్డిని సిట్ విచారించింది. మిథున్ రెడ్డి, సాయిరెడ్డి మినహా మిగిలిన వారిని అరెస్టు చేసీ ఆ తర్వాత కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించింది. అయితే సిట్ విచారణలో ఎన్నో విషయాలపై కూపీ లాగుతున్నప్పటికీ ఒక విషయంలో స్పష్టత రావడం లేదని ప్రచారం జరుగుతోంది. బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డితోపాటు ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యప్రసాద్ వాంగ్మూలంతో లిక్కర్ స్కాం ఎలా జరిగింది? కమీషన్లుగా ఎంత సేకరించింది. ఆ డబ్బు ఎవరి ద్వారా ఎవరికి చేరింది అనే విషయాలపై సిట్ కీలక ఆధారాలు సేకరించినట్లు చెబుతున్నారు. ఈ సమాచారంతోనే ఏ1 నుంచి ఏ33 వరకు నిందితుల జాబితాలో ఉన్నవారిని అరెస్టు చేసినట్లు చెబుతున్నారు. అయితే తాజాగా అరెస్టు అయిన ఏ31 ధనుంజయరెడ్డి, ఏ2 క్రిష్ణమోహన్ రెడ్డి విచారణ తర్వాత అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. లిక్కర్ స్కాంలో నెలకు రూ.50 కోట్ల నుంచి రూ.60 కోట్ల వరకు కమీషన్లుగా దండుకున్నారని తొలి నుంచి ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. ఇలా మొత్తం రూ.3,200 కోట్లు సేకరించారని అంటున్నారు. అయితే ఈ డబ్బు అంతా ఎక్కడుంది? ఎవరికి చేరింది? అంతిమ లబ్ధిదారు ఎవరు? అన్న విషయాలపై ఇంకా క్లారిటీ రావడం లేదని అంటున్నారు. సుమారు పది నెలలుగా స్కాంపై పోలీసు యంత్రాంగం దర్యాప్తు చేస్తున్నా, కమీషన్ గా వసూలు చేసిన మొత్తంలో ఒక్క రూపాయిని కూడా సీజ్ చేయలేదు. సరికదా, ఆ మొత్తం ఎక్కడుంది? ఏ రూపంలో ఉందన్న విషయంపైనా సమాచారం సేకరించలేదన్న ప్రచారం జరుగుతోంది. దీనికి ప్రధాన కారణం నిందితులు ఎవరూ కూడా అంతిమ లబ్ధిదారు పేరు చెప్పడం లేదని, స్కాం జరగలేదన్న వాదనకే కట్టుబడుతున్నట్లు చెబుతున్నారు. దీంతో లిక్కర్ స్కాంలో పేర్కొన్న రూ.3,200 కోట్లు ఏ రూపంలో ఉన్నది ఎవరూ చెప్పలేకపోతున్నారని అంటున్నారు. అయితే షెల్ కంపెనీల ద్వారా కొంత మొత్తం విదేశాలకు తరలించారని, బంగారం రూపంలో నిల్వ చేశారని ప్రచారం జరుగుతున్నా, ఎవరి నుంచి ఎవరికి ఏ రూపంలో నగదు బదిలీ అయిందనే విషయమై క్లారిటీ రావడం లేదు. అయితే స్కాంపై ఈడీ రంగ ప్రవేశం చేయడం, ఈడీ దర్యాప్తు ఎక్కువగా డబ్బు ఫ్లో పైనే ఉండే అవకాశం ఉండటంతో రూ.3,200 కోట్లు ఎక్కడున్నది త్వరలో తెలుస్తుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికి సిట్ దర్యాప్తులో అంతిమ లబ్ధిదారును ఇప్పటివరకు గుర్తించలేకపోవడం, కమీషన్ గా వసూలు చేసిన రూ.3,200 కోట్ల లెక్క బయట వ్యక్తమవుతున్నాయి.

# శశిధరూర్ తో కాంగ్రెస్ కన్ను పొడుస్తున్న బీజేపీ



**కేరళ:** భారతీయ జనతా పార్టీ చాలా చాణక్య రాజకీయాలను చూసింది. వాటిని అంతే ధీటుగా అమలు చేస్తుంది. చేతికి మట్టి అంటకుండా బీజేపీ వేసే ఎత్తుగడలు కాంగ్రెస్ వంటి తాతల నాటి పార్టీకే దగ్గులు కొత్తగా నేర్పిస్తున్నాయని చెప్పక తప్పదు. కాంగ్రెస్ కి చెందిన సీనియర్ నేత కేంద్ర మాజీ మంత్రి కేరళ రాష్ట్రంలోని కీలకమైన స్థానం తిరువనంతపురం లోక్ సభ సభ్యుడు శశిధరూర్ ఇపుడు సొంత పార్టీ కాంగ్రెస్ కే అడ్డం తిరుగుతున్నారా లేక కాంగ్రెస్ ని ఇరకాటంలో పెట్టడానికి బీజేపీ పెద్దలు ఆయనను ముందు పెట్టి కాంగ్రెస్ కన్ను పొడుస్తున్నారా అన్నదే చర్చగా ఉంది. కాంగ్రెస్ సీనియర్ నేత శశిధరూర్ ని ఏకంగా కేంద్ర ప్రభుత్వం విదేశాలలకు వెళ్ళే అఖిల పక్ష బృందం లో ఒకదానిని నాయకత్వం వహించ బాధ్యతలు అప్పగించింది. పాక్ చేస్తున్న దుశ్చర్యలు ఇతర దేశాలలో ఎండగట్టాలని ఏడు కమిటీలను వివిధ దేశాలకు కేంద్ర ప్రభుత్వం పంపిస్తున్న సంగతి విధితమే. అందులో శశిధరూర్ ని కూడా ముందుకు తెచ్చి కీలక బాధ్యతలు అప్పగించింది. అలా ఆయన తొందరలో విదేశాలకు వెళున్నారు. తనకు ఎంతో బాధ్యతతో కేంద్రం అప్పగించిన పనిని చిత్తశుద్ధితో చేయాలని చూస్తున్నారు. ఇదే ఇపుడు కాంగ్రెస్ లో చిచ్చు రాజేసేలా ఉంది. శశిధరూర్ పేరుని కాంగ్రెస్ ఏమీ ప్రతిపాదించలేదు. నిజానికి అఖిలపక్ష బృందాలను ఎంపిక చేస్తున్నామని మీ పార్టీ తరపున ఎవరిని అయినా ప్రతిపాదిస్తారా అని కేంద్రం అన్ని రాజకీయ పార్టీలను కోరుతుంది.

ఇదే పద్ధతి కూడా. కానీ కేంద్రం అలా కాంగ్రెస్ ని కోరింది కాంగ్రెస్ నుంచి సమాధానం రాకుండానే మరో వైపు శశిధరూర్ ని ఎంపిక చేసింది దాంతో కాంగ్రెస్ కి పుండు మీద కారం చల్లినట్లుగా ఉంది. ఇక శశిధరూర్ చూస్తే తన పార్టీ పెద్దల ఆలోచనలు ఏ మాత్రం పట్టించుకోకుండా కేంద్రం అప్పగించిన బాధ్యతలను ఆనందంగా స్వీకరించడం కూడా ఆ పార్టీ పెద్దలకు ఆగ్రహం కలిగిస్తోంది.

పోనీ పార్టీ ఆలోచనలు ఏమిటి అన్నది ఈ సందర్భంగా శశిధరూర్ ఆలోచించలేదు అని అంటున్నారు. దాంతో కాంగ్రెస్ కి మరింతగా మండుతోంది అని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే కనుక శశిధరూర్ వైఖరి ఈ మధ్య బాగా మారింది అని అంటున్నారు. ఆయన కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ వైపు మొగ్గు చూపేలా వ్యవహరిస్తున్నారు అని అంటున్నారు


ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ కేరళ పర్యటనలో శశిధరూర్ ప్రధానితో కలసి వేదిక పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని వ్యాఖ్యానిస్తూ కాంగ్రెస్ ఈ విధంగా శశిధరూర్ ని చూస్తే కనుక నిద్ర లేని రాత్రులే మిగులుతాయ్యని అన్నారు. అంటే బీజేపీతో కాంగ్రెస్ సీనియర్ నేత సావాసం చేస్తున్నారు.

# అమెరికాలో వీసా గడువు మించితే జీవితకాల నిషేధం



**అమెరికా:** అమెరికాలో తమకు కేటాయించిన వీసా గడువు కంటే ఎక్కువ కాలం నివసిస్తున్న విదేశీయులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, అమెరికాలో నివసిస్తున్న , భవిష్యత్తులో అక్కడికి ప్రయాణిం చాలనుకుంటున్న భారతీయ పౌరులకు అమెరికా ఎంబసీ ఇన్ ఇండియా ఒక తీవ్రమైన హెచ్చరిక జారీ చేసింది. వీసా గడువు మించితే కేవలం దేశ బహిష్కరణ (డిపోర్టేషన్) మాత్రమే కాకుండా, భవిష్యత్తులో అమెరికాలోకి ప్రవేశించేందుకు జీవితకాల నిషేధం ఎదురయ్యే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ కీలక హెచ్చరికను అమెరికా ఎంబసీ తమ అధికారిక ఖాతా ద్వారా వెల్లడించింది. "మీకు అనుమతించిన దానికంటే ఎక్కువ కాలం అమెరికాలో నివసిస్తే, మిమ్మల్ని దేశం నుండి పంపిం చివేయవచ్చు. అంతేకాకుండా భవిష్యత్తులో అమెరికా వెళ్లేం దుకు మీకు శాశ్వత నిషేధం విధించబడే అవకాశం ఉంది" అని ఆ సందేశంలో స్పష్టంగా పేర్కొన్నారు. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షతన ఉన్న అమెరికా ప్రభుత్వం ప్రవేశపెట్టిన కఠినమైన ఇమ్మిగ్రేషన్ విధానాలలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.. ఇటీవలి కాలంలో వీసా గడువు మించి అమెరికాలో నివసిస్తున్న భారతీయుల సంఖ్య పెరుగుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో ఈ హెచ్చరికకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ హెచ్చరిక అన్ని రకాల నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాలకు వర్తిస్తుంది. విద్యార్థులు (స్టూడెంట్ వీసా) , ఉద్యోగులు (వర్క్ వీసా), పర్యాటకులు (టూరిస్ట్ వీసా), వ్యాపార వీసాలు (బిజినె స్ వీసా) వంటివాటిపై అమెరికాలో ఉన్నవారందరూ దీని పరిధి లోకి వస్తారు. ప్రతి ఒక్కరూ తమ వీసాపై పేర్కొన్న గడువును, అనుమతించిన స్టేటస్ ను జాగ్రత్తగా పాటించాలని సూచించింది. ఇదే సమయంలో అమెరికాలో 30 రోజుల కంటే ఎక్కువగా నివసించే విదేశీయులు తమ వివరాలను ఫెడరల్ అధికారుల ప్రస్తావిస్తున్నారు.

# పాక్ కు ఉప్పందించిందా ఉగ్రదాడికి ముందు పహల్గాంకు జ్యోతి మల్హోత్రా



**ఢిల్లీ:** పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తున్నారనే తీవ్ర ఆరోపణలపై హరియాణాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్ అయ్యారు. ఆమె కేసులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన భీకర ఉగ్ర దాడికి కొద్ది నెలల ముందు ఆమె ఆ సున్నితమైన ఈ పహల్గాం ప్రాంతాన్ని సందర్శించినట్లు దర్యాప్తులో బయటపడింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడికి సుమారు మూడు నెలల ముందు జ్యోతి మల్హోత్రా అక్కడికి వెళ్లినట్లు సమాచారం. ఆమె అక్కడ వీడియోలు కూడా చిత్రీకరించినట్లు తెలుస్తోంది. పహల్గాంకు సంబంధించిన కీలక సమాచారాన్ని ఆమె పాకిస్థానీ ఏజెంట్లకు చేరవేసి ఉంటుందని భద్రతా సంస్థలు తీవ్రంగా అనుమానిస్తున్నాయి. ఈ కోణంలో పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

గూఢచర్యం ఆరోపణలపై గత వారం హరియాణా పోలీసులు జ్యోతిని అరెస్ట్ చేశారు. దర్యాప్తులో ఆమె పాకిస్థాన్ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ సంబంధాలున్నట్లు భావిస్తున్న పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో సన్నిహితంగా మెలిగినట్లు తేలింది. డానిష్ జ్యోతిని ట్రాప్ చేసి, ఆమె ద్వారా సమాచారం రాబట్టాలని ప్రయత్నించినట్లు అధికారులు గుర్తించారు. ట్రావెల్ బ్లాగర్, యూట్యూబర్‌గా వ్యవహరిస్తున్న జ్యోతి మల్హోత్రా పేరుతో యూట్యూబ్ ఛానెల్‌ను నిర్వహిస్తోంది. 2023లో ఆమె పాకిస్థాన్‌లో పర్యటించిన సమయంలో డానిష్‌తో పరిచయం ఏర్పడింది. భారత్‌కు తిరిగి వచ్చిన తర్వాత కూడా డానిష్‌తో ఆమె నిరంతరం సంప్రదింపులు జరిపింది. డానిష్ సూచనల మేరకు ఆమె అలీ అహ్సాన్ అనే మరో వ్యక్తిని కలిసింది. ఇతడు జ్యోతిని పాకిస్థాన్‌కు చెందిన నిఘా, రక్షణ విభాగాధికారులకు పరిచయం చేసినట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. పహల్గాం దాడికి ముందు జ్యోతి పలుమార్లు పాకిస్థాన్‌లో పర్యటించిందని, ఒకసారి చైనాకు కూడా వెళ్లి వచ్చిందని పోలీసులు వెల్లడించారు. 'ఆపరేషన్ సింధూర్' అనంతర ఉద్రిక్తతల సమయంలోనూ ఆమె దిల్లీలోని పాక్ రాయబార కార్యాలయంలోని డానిష్‌తో టచ్‌లో ఉన్నట్లు దర్యాప్తులో నిర్ధారించారు. దేశ రక్షణకు సంబంధించిన అత్యంత సున్నితమైన సమాచారాన్ని జ్యోతి పాకిస్థానీ వ్యక్తులకు చేరవేసిందని అధికారులు ఆరోపిస్తున్నారు.

## కూకట్ పల్లిలో హైడ్రా కూల్చివేతలు 79మంది హర్షం



**కూకట్పల్లి :** హైడ్రా మరొకమారు అక్రమార్కుల భరతం పట్టడానికి రంగంలోకి దిగింది. కూకట్పల్లి పరిధిలోని అల్విన్ కాలనీ, హైదర్ నగర్ లోని డైమండ్ ఎస్టేట్ లేఅవుట్లో ఎన్నో సంవత్స రాలుగా కొనసాగుతున్న భూ వివాదానికి చెక్ పెట్టింది. ఈ లేఅవుట్లో 79 మంది అసలు ప్లాట్ల యజమానులకు హైడ్రా న్యాయం చేసింది. కబ్జాదారుల చెరలో ఉన్న ఈ లేఅవుట్ ను హైడ్రా అధికారులు విడిపించి అసలు యజమానులకు అప్పగించారు. డైమండ్ ఎస్టేట్స్ లే అవుట్ కబ్జాహైదర్ నగర్ డివిజన్లోని సర్వేనెంబర్ 145 లో సుమారు 9 ఎకరాల 27 గుంటల విస్తీర్ణంలో డైమండ్ ఎస్టేట్స్ లేఅవుట్ ఏర్పాటు చేశారు. అయితే 2000 సంవత్సరంలో 79 మంది మధ్యతరగతి ప్రజలు ఈ లేఔట్ లో ప్లాట్లను కొనుగోలు చేశారు. ఆ తర్వాత కొంతకాలానికి ఆ స్థలం తమదని శివ దుర్గ ప్రసాద్ అనే ఒక వ్యక్తి మరికొందరితో కలిసి ఆ స్థలాన్ని ఆక్రమించుకున్నారు. అసలు యజమానులు ప్లాట్ల వద్దకు రాకుండా, న్యాయస్థానం నుండి స్టే తెచ్చుకుని అసలు యజమానులను ఇబ్బంది పెట్టారు. ఇక్కడ 79మంది ప్లాట్ల యజమానులు కోర్టు మెట్లెక్కారు. న్యాయ పోరాటం చేసి సుదీర్ఘ విచారణ తర్వాత గత సంవత్సరం సెప్టెంబర్లో శివ దుర్గ ప్రసాద్ పైన కేసు గెలిచారు. న్యాయస్థానం ఈ స్థలాలు బాధితులకు చెందుతాయని తీర్పు ఇవ్వడంతో బాధితులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ కబ్జాదారులు మాత్రం స్థలాన్ని ఖాళీ చేసిపోలేదు. హైడ్రా కబ్జా దారుల కట్టడాల కూల్చివేత, అసలు యజమానులకు అప్పగింతదీంతో బాధితులంతా ప్రజావాణి కార్యక్రమంలో హైడ్రాను ఆశ్రయించి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వారి ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా అధికారులు తక్షణమే స్పందించి నేడు కబ్జాదారులు కట్టిన నిర్మాణాలను కూల్చివేసి, ఆ లే అవుట్ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. అసలు యజమానులకు స్థలాన్ని ఇవ్వడంతో 79 మంది మధ్య తరగతి వర్గాలకు చెందిన యజమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వారంతా హైడ్రా పనితీరుకు జయ జయ ధ్వానాలు పలికి సుదీర్ఘ పోరాటం తర్వాత తమ స్థలాన్ని దక్కించుకున్నారు. వారంతా అక్రమార్కుల చెర నుండి తమ స్థలాన్ని విడిపించిన హైడ్రాకు ధన్యవాదాలు తెలిపారు.

## హైదరాబాద్ లో పేలుళ్లకు భారీ కుట్ర ఉగ్రవాదులతో లింక్స్ ఉన్న ఇద్దరు అరెస్ట్



**హైదరాబాద్:** భారత్- పాకిస్థాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో హైదరాబాద్ లో పేలుళ్లకు భారీ కుట్ర పన్నిన ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఉగ్రవాదుల కుట్రను రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ బృందం భగ్నం చేసింది. విజయనగరానికి చెందిన సిరాజ్(29).. హైదరాబాద్ కు చెందిన సమీర్(28).. నగరంలో భారీ పేలుళ్లకు కుట్ర పన్నినట్లు తేలింది. వీరిద్దరినీ పోలీసులు అరెస్ట్ చేశారు. వీళ్లకు ఐసిస్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. పహల్గాం దాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత దేశవ్యాప్తంగా ప్రజల్లో ఒక అభద్రతాభావం మొదలైంది. ఇక హైదరాబాద్ లాంటి నగరాల్లో అయితే ప్రజలు బిక్కుబిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. ఏ క్షణాన ఏం వార్త వినాల్సి వస్తుందోనని భయంతో ఉన్నారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లోనూ ఉగ్రమూలాలు ఉన్నాయని తేలింది. దీంతో తెలుగు రాష్ట్రాల పోలీసు యంత్రాంగం తీవ్రంగా గస్తీ నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు హైదరాబాద్ లో భారీ పేలుళ్లకు పన్నిన భగ్నం చేశారు. నగరంలో విధ్వంసానికి కుట్ర చేసిన సిరాజ్ ఉర్ రెహ్మాన్ , సయ్యద్ సమీర్ లను అరెస్ట్ చేశారు. అరెస్టయిన సిరాజ్, సమీర్ లకు ఐసిస్ ఉగ్రవాదులతో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్నారు. వారి నుంచి పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు దుండగులను రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు. హైదరాబాద్ లో డమ్మీ బ్లాస్టింగ్?చేసేందుకు వీరు యత్నించినట్లు సమాచారం. దీనిపై పూర్తి స్థాయిలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మరోవైపు పోలీసులు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే దగ్గర్లోని పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో జరిగే ఎలాంటి దుష్ప్రచారాలను నమ్మొద్దన్నారు. ఫేక్ న్యూస్ కు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులు సూచించారు.

## ఏపీలోని ఆ జిల్లాల్లో ఉగ్ర కదలికలు సీఎస్ డీజీపీకి పవన్ లేఖలు




**విజయనగరం:** కేంద్రం పాకిస్తాన్ పై చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత ఏపీలోని విజయనగరంలో ఉగ్ర కదలికలు కలకలం రేపాయి. విజయ నగరానికి చెందిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసి వారు ఐసిస్ ఆదేశాలతో బాంబులు తయారు చేసినట్లు గుర్తించారు. దీంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇవాళ ఈ ఘటనపై స్పందించారు. సీఎస్, డీజీపీలకు ఆయన వేర్వేరుగా లేఖలు రాశారు. ఇందులో పలు కీలక అంశాల్ని పవన్ ప్రస్తావించారు. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఏపీలోని అన్ని జిల్లాల్లో ఉగ్రవాద కదలికలు, వారి సానుభూతిపరుల జాడలపై అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం పవన్ రాష్ట్ర సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ గుప్తాల్ని కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికీ, డీజీపీకి లేఖలు రాశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అనుక్షణం అప్రమత్తంగా ఉండాల్సిన తరుణం వచ్చిందనీ, దీనిపై సంబంధిత శాఖలతో సమన్వయం అవసరమని ఇందులో తెలిపారు. విజయనగరంలో ఒక యువకుడికి ఐసిస్ తో సంబంధాలున్నాయని, పేలుళ్లకు కుట్ర పన్నిన విషయాన్ని తెలుగు రాష్ట్రాల నిఘా వర్గాలు గుర్తించి అరెస్టు చేసిన క్రమంలో మన రాష్ట్ర పోలీసులు మరింత కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించాలని పవన్ కోరారు. ఉగ్రవాద సానుభూతిపరులు, స్లీపర్ సెల్స్, అక్రమ వలసదారులు, రోహింగ్యాల ఉనికిపై, అలాంటివారి కదలికలపైనా అన్ని జిల్లాల అధికారులు తక్షణం అప్రమత్తమై, ఎక్కడైనా ఉగ్ర నీడలు, వారి జాడలు కనిపిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు.

## విజయనగరంలో ఉగ్ర కుట్ర మూలాలు ఐసిస్ ఆదేశాలతో బాంబుల తయారీ



**విజయనగరం:** ఓవైపు కశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి నుంచి కోలుకోకముందే భారత్ లో మరో కల్లోలం రేపేందుకు అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ ఐసిస్ భారీ కుట్ర చేసింది. తెలుగు రాష్ట్రాల కేంద్రంగా జరిగిందని భావిస్తున్న ఈ కుట్రను పోలీసులు ఛేదించారు. ఏపీలోని విజయనగరం జిల్లాలో ఇద్దరు అనుమానిత తీవ్రవాదుల్ని అరెస్టు చేశారు. వారిని కోర్టులో హాజరు పర్చి రిమాండ్ కు పంపేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. విజయనగరం జిల్లాకు చెందిన సిరాజ్, సమీర్ అనే అనుమానిత తీవ్రవాదులు కర్నాటక, మహారాష్ట్రకు చెందిన నలుగురు యువకులు కలిసి మొత్తం ఆరుగురు ఇన్ స్టా లో గ్రూప్ తయారు చేసుకుని సమాచారం పంచుకున్నట్లు తెలుస్తోంది. ఈ ముఠా మూడు రోజుల పాటు హైదరాబాద్ లోనే ఉంటూ ఉగ్ర కుట్రకు ప్లాన్ చేసినట్లు సమాచారం. సౌదీలో ఉన్న ఐసిస్ హ్యాండ్లర్ నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం వీరు బాంబులు కూడా తయారు చేసినట్లు పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

## స్టాక్ మార్కెట్లకు నష్టాలు.. 25 వేల దిగువకు నిఫ్టీ



**ఢిల్లీ:** ఐటీ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తడంతో దేశీయ సూచీలు నష్టాలను నమోదు చేశాయి. ఇటీవల మార్కెట్లు వరుసగా లాభాలను ఆర్జిస్తుండడంతో మదుపర్లు ఈ రోజు లాభాల స్వీకరణకు దిగారు. అలాగే అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు కూడా మార్కెట్లకు నెగిటివ్‌గా మారాయి. అమెరికా ప్రభుత్వ క్రెడిట్ రేటింగ్ తగ్గడంతో ఐటీ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మళ్లీ 25 వేల దిగువకు వచ్చింది. గత శుక్రవారం ముగింపు (82, 330)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభనష్టాలతో దోబూచులాడింది. మధ్యాహ్నం తర్వాత నష్టాల్లోకి జారుకుంది. 81, 964 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరింది. సోమవారం సెన్సెక్స్ 81, 964-82, 424 శ్రేణి మధ్యలో కదలాడింది. చివరకు 271 పాయింట్ల నష్టంతో 82,059 వద్ద రోజును ముగించింది.

## విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నికలో ట్విస్ట్ లోకేష్ సీరియస్



**విశాఖపట్నం:** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖపట్నం మహానగర పాలక సంస్థపై పట్టు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగ ంగా ఇప్పటికే జీవీఎ ంసీలో వైసీపీ కార్పోరేటర్లను తమ వైపు తిప్పుకుని మేయర్ పదవిని దక్కిం చుకున్న కూటమి.. ఇవాళ డిప్యూటీ మేయర్ ఎన్నిక విషయంలో మాత్రం తడబాటు ప్రదర్శించింది. డిప్యూటీ మేయర్ గా ఏ పార్టీ కార్పోరేటర్ ఉండాలనే విషయంలో కూటమి పార్టీల మధ్య తలెత్తిన విభేదాలతో ఇవాళ కోరం లేక ఎన్నిక వాయిదా పడింది.విశాఖ నగర పాలక సంస్థలో డిప్యూటీ మేయర్ పదవి కోసం టీడీపీ, జనసేన నేతలు పోటీ పడ్డారు. అయితే వీరి మధ్య ఆధిపత్య పోరును పరిష్కరించడంలో కూటమి పెద్దలు విఫలం కావడంతో ఇవాళ జరగాల్సిన డిప్యూటీ మేయర్ ఎన్నికకు అవసరమైన కోరం లేకుండా పోయింది. దీంతో రేపటికి ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ వ్యవహారంతో కూటమి పార్టీల మధ్య విభేదాలు కూడా బయటపడ్డాయి.విశాఖ నగర పాలక సంస్థలో డిప్యూటీ మేయర్ ఎన్నిక రేపటికి వాయిదా పడటంపై మంత్రి నారా లోకేష్ సీరియస్ అయ్యారు. పార్టీ నేతలకు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి పార్టీల మధ్య సమన్వయ లోపాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కు ఫోన్ చేసి లోకేష్ సీరియస్ అయినట్లు తెలుస్తోంది.

## ముంచుకొస్తున్న తుపాను తెలుగు రాష్ట్రాలకు బిగ్ అలెర్ట్



**అరేబియా:** అరేబియా సముద్రంలో తుపాను ఏర్పడిన కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది. మే 19 నుంచి 23 వరకు దక్షిణాది రాష్ట్రాల్లో ముఖ్యంగా కర్ణాటక, ఏపీ, తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసింది. దక్షిణ గుజరాత్ వద్ద ఈశాన్య అరేబియా సముద్రంపై సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో వాయు తుఫాను కొనసాగుతుందని తెలిపింది. మే 21 నాటికి కర్ణాటకలో తీరాన్ని దాటే అవకాశం ఉందని.. దీని కారణంగా మే 20 నుంచి దక్షిణాది రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నట్లు పేర్కొంది.ఇప్పటికే భారీ వర్షాలకు బెంగళూరు నగరం అతలాకుతలం అవుతోంది. గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా బెంగళూరులో భారీ వర్షాలు కురుస్తు న్నాయి. దీంతో అక్కడి వ్యవస్థలు ఎక్కడికక్కడ ఆగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. అనేక ప్రాంతాలు నీట మునిగాయి. వీధులతోపాటు, ఇళ్లల్లోకి నీరు చేరడంతో ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారు. రోడ్డు మీద నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్?సమస్యలు తీవ్రంగా మారాయి. భారీ వర్షాలకు బెంగళూరు వాసులు నరకయాతన పడుతున్నారు.

మరోవైపు బెంగళూరుతోపాటు ముంబై, థానే, రాయ్ గఢ్, మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆ ప్రాంతాలకు యెల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 23 వరకు ఇదే పరిస్థితి ఉంటుందని ఐఎండీ పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది. అరేబియా సముద్రంలో ఏర్పడిన తుపాను కారణంగానే దేశవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నట్లు పేర్కొంది.ముఖ్యంగా రానున్న మూడు రోజులు ఏపీ, తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలతో పాటు ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని వాతావారణ శాఖ తెలిపింది. పలుచోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ అధికారులు సూచించారు. ఇక ఏపీలోని చిత్తూరు, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో భారీ వర్షాలు పడే కురిసే ఛాన్స్ ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. అనకాపల్లి, అన్నమయ్య, శ్రీకాకుళం, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, కడప జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## ఓఎంసీ కేసు.. సీబీఐ కోర్టు తీర్పుపై హైకోర్టులో సవాల్



**హైదరాబాద్, మే 19:** ఓబులాపురం మైనింగ్ కేసులో నిందితులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాల్ చేశారు నిందితులు. ఇప్పటికే ఈ కేసులో గాలి జనార్దన్ రెడ్డికి సీబీఐ కోర్టు ఏడు సంవత్సరాల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. సీబీఐ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ బెయిల్ మంజూరు చేయాలని నిందితులు హైకోర్టును కోరారు. నిందితులు దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌పై ఈ నెల 21న హైకోర్టు విచారించనుంది

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన ఓబులాపురం మైనింగ్ కేసులో ఇటీవల సీబీఐ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. దాదాపు 15 ఏళ్ల పాటు సుదీర్ఘ విచారణ తర్వాత ఓఎంసీ కేసులో ఐదుగురు నిందితులను దోషులుగా తేల్చుతూ శిక్షను ఖరారు చేసింది. ఈ కేసులో ఏ1 శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఏ2 మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి, ఏ3 వీ.డీ రాజగోపాల్, ఏ4 ఓబుళాపురం మైనింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, ఏ7 అలీ ఖాన్‌లకు కోర్టు శిక్షను ఖరారు చేసింది. వీరందరికీ ఏడేళ్ల పాటు శిక్షను విధించింది న్యాయస్థానం. అలాగే ఓఎంసీ కేసులో మాజీ మంత్రి సబిత, ఐఏఎస్ కృపానందలకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలను లేనందున వారిని నిర్దోషులుగా తేల్చింది న్యాయస్థానం.కాగా.. ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై 2009, డిసెంబర్ 7న కేసు నమోదు చేసిన సీబీఐ.. 2011లో మొదటి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఈ కేసులో ఐపీసీ 120బి రెడ్ విత్ 420, 409, 468, 471లతో పాటు కొంతమందిపై అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13 (2) రెడ్ విత్ 13 (1)(డి)కింద సీబీఐ అధికారులు అభియోగాలు నమోదు చేశారు. ఈ కేసులో దాదాపు 219 మంది సాక్షులను సీబీఐ విచారించింది. అలాగే డాక్యుమెంట్ ఎవిడేషన్ కింద 3337 డాక్యుమెంట్లను కోర్టుకు సమర్పించింది. వీటిని పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం వారికి ఏడేళ్ల పాటు శిక్షను ఖరారు చేస్తూ సంచలన తీర్పునిచ్చింది.

## ఎఫ్‌డీ ఆశలకు బ్రేక్.. రెండోసారి కోత పెట్టిన ఎస్‌బీఐ



**ఢిల్లీ:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కస్టమర్లకు మరోసారి షాక్ ఇచ్చింది. బ్యాంక్ ఇటీవల ఫిక్స్‌డ్ డిపాజిట్ల పై వడ్డీ రేట్లను తగ్గించింది. ఇది కస్టమర్లకు ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఈ క్రమంలో అన్ని కాలపరిమితి గల రేట్లను 20 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఈ నిర్ణయం సామాన్య ప్రజలతో పాటు సీనియర్ సిటిజన్ల డిపాజిట్లపై కూడా ప్రభావం చూపిస్తుంది. వెబ్‌సైట్ ప్రకారం ఈ వడ్డీ రేట్ల కోత చివరిసారిగా ఏప్రిల్ 15, 2025న జరిగింది. అంటే, కేవలం ఒక నెల వ్యవధిలోనే బ్యాంక్ మరోసారి వడ్డీ రేట్లను తగ్గించడం విశేషం.తగ్గింపు కారణంగా..ఈ వడ్డీ రేట్ల తగ్గింపుతో పెట్టుబడులు పెట్టే కస్టమర్లు ఇప్పుడు తక్కువ వడ్డీని పొందనున్నారు. ఉదాహరణకు, 1 నుంచి 2 సంవత్సరాల కాలపరిమితి గల వడ్డీ రేట్లు 6.75% నుంచి 6.55%కి తగ్గాయి. అలాగే, 2 నుంచి 3 సంవత్సరాల పై వడ్డీ రేట్లు 6.75% నుంచి 6.55%కి తగ్గించారు. సీనియర్ సిటిజన్లకు అందించే ప్రత్యేక రేట్లు కూడా ఈ కోతకు గురైంది. ఇది వీరి ఆర్థిక భద్రతను ప్రభావితం చేస్తుంది. ఈ వడ్డీ రేట్ల తగ్గింపు కారణంగా కస్టమర్లు ఇతర బ్యాంకుల ఫోకస్ చేసే అవకాశం ఉంది. ఎందుకంటే కొన్ని ప్రైవేట్ బ్యాంకులు ఇంకా మంచి వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. ఈ పరిస్థితి, బ్యాంకింగ్ రంగంలో పోటీని మరింత పెంచుతుంది.మీ డిపాజిట్లు చెక్ చేశారా.. ఈ నిర్ణయం ఆర్థిక మార్కెట్లలో మార్పులు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విధానాలు, ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి తీసుకుంటుంది. వడ్డీ రేట్లను తగ్గించినప్పుడు, బ్యాంకులు కూడా తమ వడ్డీ రేట్లను తగ్గిస్తాయి. ఆ క్రమంలో ఇది కస్టమర్లకు నష్టాన్ని కలిగి స్తుంది. ఈ నేపథ్యంలో కస్టమర్లు తమ పెట్టుబడులను పునఃసమీక్షించుకోవాలి. ఈ సమయంలో ఇతర బ్యాంకుల పరిశీలించడం, ఆర్థిక నిపుణుల సలహాలను తీసుకోవడం మంచిది. డిపాజిట్లను ఏ బ్యాంకులో పెట్టుబడులు చేయాలి, ఎక్కడ వడ్డీ రేట్లు ఎక్కువగా ఉన్నాయనేది తెలుసుకోవడం మంచిది. వడ్డీ రేట్లు మారిన వెంటనే నిర్ణయం తప్పించుకోవచ్చు.

## పాకిస్థాన్ కోసం పనిచేస్తున్న అస్సాం వాసులు మిలటరీ ఇంటెలిజెన్స్ సమాచారంతో ఏడుగురి అరెస్టు

**సంగారెడ్డి :** మన మిలటరీ ఇంటెలిజెన్స్ అప్రమత్తత మూలంగా భారీ నష్టం తప్పింది. అస్సాం పోలీసుల పకడ్బందీ చర్యలతో దేశద్రోహానికి పాల్పడుతున్న ఏడుగురి ఆటకట్టింది. తప్పుడు చిరునామాలతో మన దేశంలో సిమ్ కార్డులు తీసుకుంటూ పాకిస్థాన్ చేరవేస్తున్న పెద్ద ముఠా గుట్టురట్టు చేశారు మన పోలీసులు. ఈ వ్యవహారంలో మొత్తం ఏడుగురిని అరెస్టు చేయగా, అందులో ఒకడు తెలంగాణలోని సంగారెడ్డిలో తలదా చుకోవడం ఉలికిపాటుకు గురిచేసింది.పహల్గామ్ లో ఉగ్రదాడి అనంతరం చోటుచేసుకుంటున్న పరిణామాలు కలవరానికి గురిచేస్తున్నాయి. ఉగ్ర మూకలకు ఆపరేషన్ సింధూర్ తో మన త్రివిధ దళాలు బుద్ధి చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఆ తర్వాత వరుసగా వెలుగుచూస్తున్న ఉగ్ర లింకులు టెన్షన్ పుట్టిస్తున్నాయి. ఇప్పటికే హైదరాబాద్ లో విధ్వంసానికి ప్లాన్ చేసిన ఇద్దరు ఉగ్రవాదులను ఏపీ, తెలంగాణ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేయగా, యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా వ్యవహారం మరింత చర్చనీయాంశమైంది. ఇదే సమయంలో మిలటరీ ఇంటెలిజెన్స్ సమాచారంతో అస్సాం పోలీసులు మరో భారీ కుట్రను ఛేదించారు.మిలటరీ ఇంటెలిజెన్స్ సమాచారంతో 'ఆపరేషన్ ఘోస్ట్ సిమ్' పేరుతో రంగంలోకి దిగిన అస్సాం పోలీసులు మూడు రాష్ట్రాల్లో తనిఖీలు నిర్వహించి ఏడుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి 948 సిమ్ కార్డులను స్వాధీనం చేసుకోవడం గమనార్హం. అస్సాం డీజీపీ హర్మీత్ సింగ్ వెల్లడించిన వివరాల ప్రకారం మిలటరీ ఇంటెలిజెన్స్ కు చెందిన



గజరాజ్ కార్ప్స్ నుంచి పాకిస్థానులో వాడుతున్న ఘోస్ట్ సిమ్ నంబర్లపై అస్సాం పోలీసులకు సమాచారం వచ్చింది. మన దేశంలో సిమ్ కార్డులను కొనుగోలు చేసిన వాటి ద్వారా వాట్సాప్, ఇన్ స్టా, టెలిగ్రాం వంటి సోషల్ ప్లాట్ ఫామ్స్ లో పాకిస్థాన్ లో లాగిన్ అవుతున్నారు. ఈ నంబర్ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడటమే కాకుండా, ఉగ్రవాదానికి ప్రయత్నిస్తున్నట్లు అస్సాం డీజీపీ వెల్లడించారు.మిలటరీ ఇంటెలిజెన్స్ సమాచారంతో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందుతులు ఏడుగురు దేశంలో వేర్వేరు ప్రాంతాల్లో తలదాచుకున్నారు. అయితే వీరంతా అస్సాం రాష్ట్రానికి చెందిన వారు మాత్రమే కావడం గమనార్హం. వీరితోపాటు మరో 14 మందికి ఈ కేసుతో లింకు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. వీరిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు చెబుతున్నారు. దీంతో అరెస్టుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు. కాగా, నిందితుల నుంచి సీజ్ చేసిన 948 సిమ్ కార్డులు, అక్రమ కమ్యూనికేషన్ కు ఉపయోగించే పరికరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.అస్సాం, రాజస్థాన్, తెలంగాణల్లో వేర్వేరుగా తిష్ట వేసిన ఈ ముఠా నకిలీ పత్రాలతో సిమ్ కార్డులను సేకరించి పాకిస్థాన్ పంపుతున్నట్లు కేసు దర్యాప్తులో వెల్లడైంది. మన దేశం నుంచి పాక్ చేరిన సిమ్ కార్డులను యాక్టివేట్ చేసి పలు నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో గుర్తించారు. మన దేశ టెలిఫోన్ నెంబర్లతో పాకిస్థాన్ నుంచి ఫోన్లు చేస్తూ సైనికులపై హనీట్రాప్ తోపాటు భారీ మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు.అయితే ఆపరేషన్ సింధూర్ తో ఈ వ్యవహారం వెలుగుచూడటం గమనార్హం. ఆపరేషన్ సింధూర్ తర్వాత పాకిస్థాన్ ఐఎస్ఐకి చెందిన వారు మన దేశం నుంచి సేకరించిన సిమ్ కార్డులను వాడటాన్ని మన మిలటరీ ఇంటెలిజెన్స్ పసిగట్టింది. ఆపరేషన్ సింధూర్ సమాచారం తెలుసుకోడానికి ఆ సిమ్ కార్డుల ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వాట్సాప్ లో సందేశాలు రావడంతో అసలు గుట్టు రట్టు అయిందని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చిన వాట్సాప్ సందేశాల సిమ్ అడ్రసులు మన దేశంలో చూపగా, వాట్సాప్ వినియోగం పాక్ లో ఉన్నట్లు గుర్తించారు. దీంతో అప్రమత్తమైన మిలటరీ ఇంటెలిజెన్స్ సిమ్ కార్డులు ఎక్కువగా అస్సాం అడ్రసులతో ఉండటంతో ఆ రాష్ట్ర పోలీసు యంత్రాంగానికి సమాచారమిచ్చింది.

## ఆపరేషన్ సిందూర్ పాక్ కుట్ర తుత్తునియలు స్వర్ణ దేవాలయం సురక్షితం



**కశ్మీర్:** భారత సైన్యం పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై మెరుపుదాడి చేసి వందలాది మంది ఉగ్రవాదులను మట్టుబెట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను జీర్ణించుకోలేని పాకిస్థాన్, ప్రతీకారేచ్ఛతో భారతదేశంపై క్షిపణులు, డ్రోన్లతో దాడులకు పాల్పడింది. ఈ క్రమంలో పాకిస్థాన్ పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఉన్న పవిత్ర స్వర్ణ దేవాలయం (గోల్డెన్ టెంపుల్)ను లక్ష్యంగా చేసుకుందని భారత ఆర్మీకి చెందిన మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి వెల్లడించారు. అయితే, భారత సైన్యం పాకిస్థాన్ కుట్రను సమర్థవంతంగా తిప్పికొట్టి, స్వర్ణ దేవాలయానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా రక్షించిందని ఆయన తెలిపారు.ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్థాన్ భారత్‌పై ప్రతీకార దాడులకు పాల్పడవచ్చని భారత సైన్యం ముందుగానే అంచనా వేసింది. ఈ దాడుల్లో సైనిక స్థావరాలతో పాటు పౌర సదుపాయాలు, మతపరమైన ప్రాంతాలు లక్ష్యంగా మారే అవకాశం ఉందని ఊహించింది. ఈ నేపథ్యంలోనే అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయంపై ప్రత్యేక నిఘా ఉంచి, అదనపు వైమానిక రక్షణ వ్యవస్థలను మోహరించింది. మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి మాట్లాడుతూ, "పాక్ సైన్యానికి ఎలాంటి కచ్చితమైన సైనిక లక్ష్యాలు లేవని మాకు తెలుసు. అందుకే వారు పౌర ప్రాంతాలను, ముఖ్యంగా గోల్డెన్ టెంపుల్‌ను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందని మేము ముందుగానే ఊహించాం. దానికి అనుగుణంగానే అదనపు రక్షణ కల్పించి, పూర్తిగా సిద్ధంగా ఉన్నాం" అని పేర్కొన్నారు.మే 8 తెల్లవారుజామున పాకిస్థాన్ స్వర్ణ దేవాలయం లక్ష్యంగా క్షిపణులు, డ్రోన్లతో దాడికి పాల్పడింది. అయితే, అప్రమత్తంగా ఉన్న భారత సైన్యం ఎయిర్ డిఫెన్స్ గన్నర్లు పాకిస్థాన్ పన్నాగాన్ని భగ్నం చేశారు. అత్యాధునిక ఎస్-400, ఆకాశ్ క్షిపణి వ్యవస్థలు, ఎల్-70 ఎయిర్ డిఫెన్స్ గన్స్‌తో సహా భారత గగనతల రక్షణ వ్యవస్థలు పాక్ ప్రయోగించిన అన్ని డ్రోన్లు, క్షిపణులను గగనతలంలోనే కూల్చివేశాయి. దీంతో స్వర్ణ దేవాలయంపై ఒక్క గీత కూడా పడకుండా భారత సైన్యం

ఆ మహా పవిత్ర మందిరాన్ని కాపాడింది.'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా భారత సైన్యం పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై మే 7న మెరుపుదాడి చేసి, 100 మందికి పైగా ఉగ్రవాదులను హతమార్చిన విషయం తెలిసిందే. దీనికి ప్రతీకారంగా పాకిస్థాన్ వందలాది డ్రోన్లు, మిస్సైళ్లను భారత్‌పైకి ప్రయోగించింది. భారత సైన్యం పశ్చిమ కమాండ్ కూల్చివేసిన పాక్ డ్రోన్లు, క్షిపణుల శకలాలకు సంబంధించిన వీడియోలను విడుదల చేసింది. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. భారత సైన్యం సన్నద్ధత, ధైర్యసాహసాలకు ఈ ఘటన నిదర్శనంగా నిలిచిం

## బెంగళూరును ముంచెత్తిన భారీ వర్షాలు మునిగిన టెక్ పార్క్..

**బెంగళూరు :** బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం బలపడి అల్పపీడనంగా మారడం, తీరం వైపు కదలడం వంటి కారణాలతో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా సిలికాన్ సిటీ బెంగళూరు ఈ వర్షాల ధాటికి అతలాకుతలం అవుతోంది. గత నాలుగైదు రోజులుగా సాయంత్రం వేళల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు బెంగళూరును పలకరిస్తుండగా, ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు కురిసిన కుండపోత వర్షం నగరాన్ని పూర్తిగా నీట ముంచింది.పదేళ్లలో మే నెలలో ఈ స్థాయిలో భారీ వర్షపాతం నమోదు కావడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. ఈ తెల్లవారుజామున 6 గంటల వరకు బెంగళూరు దక్షిణ ప్రాంతంలోని కెంగేరిలో అత్యధికంగా 132 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. చామరాజనగర- 130, ఎన్ఎండీసీ క్యాంపస్- 125.8, సోమశెట్టిహళ్లి- 119.5, మాదనాయకనహళ్లి-116.5, యలహంక చౌడేశ్వరి- 103.5 మిల్లీ మీటర్ల మేర వర్షం కురిసింది. కొడిగేహళ్లి- 100,



కోరమంగళ- 96, హెచ్ఏఎల్- 93, మార్థహళ్లి- 92, రాజరాజేశ్వరి నగర- 80, హెచ్ఎస్ఆర్ లే అవుట్- 73 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. హంపీనగర, కాటన్ పేట్, అంజనాపుర, బాగలకుంటె, జక్కూరు, హొరమావు, శెట్టిహళ్లి, విశ్వేశ్వరపురా, విద్యాపీఠ, హెమ్మిగెపురా, సిల్క్ బోర్డ్ వంటి పలు ప్రాంతాలు నీట మునిగాయి.ఈ భారీ వర్షాల ప్రభావంతో దేశంలోనే అతిపెద్ద ఐటీ హబ్ అయిన మాన్యత టెక్ పార్క్ పూర్తిగా నీట మునిగిపోయింది. 300 ఎకరాల్లో విస్తరించిన ఈ టెక్ పార్క్ లో అనేక ఐటీ కంపెనీల కార్యాలయాలున్నాయి. వేలాది మంది ఉద్యోగులు పనిచేసే ఈ ప్రాంతం, హెబ్బాళ-కృష్ణరాజపురం రద్దీ మార్గంలో ఉంది. వర్షపునీరు టెక్ పార్క్ ప్రాంగణంలోకి భారీగా చేరడంతో సోమవారం కార్యాలయాలకు వెళ్లాల్సిన ఉద్యోగులకు పలు సంస్థలు వర్క్ ఫ్రమ్ హోమ్ సదుపాయాన్ని కల్పించినట్లు సమాచారం.నగరంలో పలు ప్రాంతాల్లో రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. ఈజీపురాలో ఇళ్లలోకి నీరు చేరగా, హెబ్బాళ్ అండర్ పాస్ లో వరదనీరు పోటెత్తడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శాంతినగర బీఎంటీసీ బస్ డిపోలో మోకాలి లోతు వరకు నీరు నిలిచిపో వడంతో బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఈదురు గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు, చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. బెంగళూరులో నెలకొన్న ఈ పరిస్థితి ప్రభావం చూపింది.

## డెలివరీ బాయ్ వేషంలో వచ్చి ఇన్ఫ్లుయెన్సర్ ను కాల్చిచంపి



కొలంబియాలో ఓ దారుణ ఘటన చోటు చేసుకుంది. సోషల్ మీడియాలో మంచి పాపులారిటీ పొందిన యువతి మరియా జోస్ (22) దారుణ హత్యకు గురైంది. ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆమెను కాల్చి చంపాడు. ఈ ఘటన కలకలం రేపుతోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మరియా ఇంటికి వచ్చిన ఓ ఆగంతకుడు డెలివరీ బాయ్ తరహాలో ఉన్నాడు. ఆమె తలుపు తీసే సమయాననే తుపాకీతో మూడు సార్లు కాల్చి పారిపోయాడు. ఈ ఘటన ఆమె ఇంటి బయట సీసీటీవీలో స్పష్టంగా రికార్డయింది. తీవ్రంగా గాయపడిన మరియాను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించినా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు.ఈ హత్య వెనుక కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా మరియా జోస్ వ్యక్తిగత జీవితం, ఇటీవలి వివాదాలపై ఆరా తీస్తున్నారు. ఇటీవలే మరియా తన మాజీ ప్రియుడిపై గృహ హింస కేసు పెట్టి న్యాయపరంగా విజయం సాధించారు. న్యాయస్థానం అతనిని పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. దీంతో పోలీసులు మొదట అనుమానాస్పదుడిగా మరియా మాజీ ప్రియుడిపై దృష్టి పెట్టి విచారణ చేపట్టారు. అతడు ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్నట్లు సమాచారం. పాత కక్షల నేపథ్యంలోనే ఈ హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.ఇంతకుముందు కూడా ఇలాంటి ఘోరమైన సంఘటన మెక్సికోలో చోటుచేసుకుంది. అక్కడ టిక్‌టాక్ స్టార్ వలేరియాను లైవ్ స్ట్రీమ్ సందర్భంగా ఓ వ్యక్తి కాల్చి చంపిన విషయం తెలిసిందే. ఈ రెండు ఘటనలు సోషల్ మీడియా సెలబ్రిటీల భద్రతపై తీవ్ర సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. ఆన్‌లైన్ ప్రపంచంలో ప్రజాదరణ పొందిన వ్యక్తులు వాస్తవ జీవితంలో ఎలాంటి ప్రమాదాలను ఎదుర్కొంటున్నారో ఈ సంఘటనలు కళ్లకు కట్టాయి.

సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు, న్యాయవ్యవస్థలు మరింత కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. సోషల్ మీడియా ప్రముఖుల భద్రతపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ దారుణ హత్యపై కొలంబియాలో భద్రతా లోపాలపై చర్చ జరుగుతోంది.

## విశాఖ పాలిటిక్స్ అభ్యర్థి రెడీ కానీ ఎన్నిక వాయిదా

**విశాఖపట్నం :** విశాఖపట్నం రాజకీయాలు కాక రేపుతున్నాయి. ఇక్కడి గ్రేటర్ విశాఖ పట్నం మునిసిపల్ కార్పొరేషన్‌ను కొన్ని రోజుల కిందట కూటమి పార్టీలు హస్తగతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మేయర్ పీఠాన్ని టీడీపీ దక్కిం చుకుంది. ఇక, తాజాగా డిప్యూటీ మేయర్ ఎన్నికకు శ్రీకారం చుట్టారు. దీనిని కూటమి మిత్ర పక్షం జనసేన దక్కించుకుంది.అంతేకాదు.. జనసేన తరఫున సీనియర్ నాయకుడు, ఉత్త రాంధ్రలో పార్టీ చీఫ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యా ణ్ పర్యటనలను దగ్గరుండి పర్యవేక్షించిన దల్లి గోవింద్‌కు డిప్యూటీ మేయర్ పీఠాన్ని ఇవ్వాలని అనుకున్నారు. దీనికి సంబంధించి పార్టీ అధినేత సీల్డ్ కవర్‌లో గోవింద్ పేరును ఒక్కదాన్ని ఈ సీటుకు సూచించా రు. దీంతో సోమవారం డిప్యూటీ మేయర్ ఎన్నిక పూర్తవుతుందని అందరూ భావించారు.ఈ అంచనాలతోనే కౌన్సిల్‌ను కూడా కొలువు దీర్చారు. అయితే..




అనూహ్యంగా రాజకీయాలు యూటర్న్ తీసుకున్నాయి. టీడీపీ మద్దతు దారులుగా ఉన్న వైసీపీ సభ్యులు కొందరు గైర్హాజరయ్యారు. కారణాలు తెలియదు. దీంతో డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా గోవింద్‌ను ఎన్నుకునే ప్రక్రియ వాయిదా పడింది. అయితే.. ఈ వ్యవహారంపై జనసేనలోనూ చర్చ సాగ ుతోంది.పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించి న గోవింద్‌కు డిప్యూటీ మేయర్ పీఠాన్ని ఇచ్చేందు కు పార్టీ కార్పొరేటర్లు ఇష్టపడలేదని ప్రచారం జరుగుతోంది. ఆయన కన్నా సీనియర్లు ఉన్నారని.. వారిని కాదని ఎలా కేటాయిస్తారన్న ప్రశ్న జనసేన వర్గాల్లో వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో వైసీపీ నుంచి జనసేన లోకి వచ్చిన నాయకులు సహా.. ఇతర నేతలు కూడా ఈ ఎన్నికకు దూరంగా ఉన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మృతురాలి కుటుంబానికి వెంకటయ్య గౌడ్ ఆర్థిక సాయం



**వెల్దండ:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మంగళగిరి బాలరాజు భార్య అలివేలు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించి తన వ్యక్తిగతంగా ఆ కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేనున్నట్టు ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సిమ్ముల తిరుపతి రెడ్డి, కొయ్యల పుల్లయ్య, గుద్దేటి కిష్టాలు, మారేపల్లి శ్రీను, కొండి గారి శ్రీను, రేవెల్లి రాజు, ఆనంద్, దాసరి మహేష్, జంగిలి కొండల్, మట్ట భరత గౌడ్, పుట్ట శివ, ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**నెల్లికుదురు:** మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నేత బానోతు శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు నేడు(మంగళవారం)మండలంలోని పార్వతమ్మ గూడెం ఎం.కె.ఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ యువజన విభాగం డివిజన్ అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్, ప్రధాన కార్యదర్శి గుదె వీరన్న గౌడ్, ఉపాధ్యక్షులు కొమ్మినేని సందీప్ పటేల్ తెలిపారు. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, యువజన, విద్యార్థి విభాగం నాయకులు ఉద్యమకారులు ప్రతి ఒక్కరూ ప్రతి ఊరు నుంచి కదలి రావాలని వారు పిలుపునిచ్చారు.

## వర్గల్‌లో వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు



**హైదరాబాద్ :** వర్గల్‌లో వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరీ శంకర్, స్థానిక నాయకులతో కలిసి రథోత్సవంలో పాల్గొన్నారు. వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత వర్గల్ సరస్వతి దేవీ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 800 ఏళ్ళక్రితం ఈ వేణు గోపాలస్వామి దేవాలయాన్ని నిర్మించారని వివరించారు. ఇప్పుడు గ్రామస్థులందరూ కలిసి పునఃనిర్మించారు. 35 ఏళ్లుగా ఈ ప్రాంతంతో నాకు అనుబంధం ఉంది. నిత్యం ఈ దేవాలయాన్ని సందర్శించుకునే వాడిని. బాసర తర్వాత అంత గొప్ప దేవాలయం వర్గల్ సరస్వతి దేవీ ఆలయం. లక్షల మంది పిల్లలకు ఇక్కడ విద్యాభ్యాసం చేసుకున్నారు. ఇంకా దినదిన అభివృద్ధి చెందాలని కోరుకుంటున్న అని ఈటల రాజేందర్ అన్నారు. వర్గల్ మండలం అధ్యక్షుడు బొల్లిపల్లి తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



**నెల్లికుదురు:** ప్రగతి సేవా సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన మండల కేంద్రం నెల్లికుదురు గెస్ట్ హౌస్ లో హైదరాబాదు శంకర కంటి ఆసుపత్రి వైద్యులచే సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. దీనికి శిక్షణ ఎస్ఐ శివరామకృష్ణ, ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్,మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరం ప్రారంభించారు. ట్రైనీ ఎస్ఐ మాట్లాడుతూ..శరీరానికి కండ్లు ఎంతో ప్రాముఖ్యమని, కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. కాగా క్యాంపులో 75 మందికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 48 మందిని కంటి ఆపరేషన్ కోసం శంకర ఆసుపత్రికి పంపారు. కార్యక్రమంలో యాదగిరి రెడ్డి,యాలాద్రి, ప్రగతి సేవా సమితి మండల కోఆర్డినేటర్ క్యాంపు నిర్వహకులు చెడుపాక వెంకన్న, శంకర ఆసుపత్రి మేనేజ్మెంట్ అధికారి రాజేష్ శ్యామ్, విలేజ్ కోఆర్డినేటర్లు మహేంద్ర, మహేశ్వరి, సంధ్య, రాధిక వాలంటీర్స్ వంశీ, మానస, శృతి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ శాస్త్రం కామ్రేడ్ సుందరయ్య

**సిపిఎం**



**నెల్లికుదురు :** దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ సాయుధ పోరాట ముఖ్య నాయకులు, హక్కుల కోసం పోరాడిన నిస్వార్థ ప్రజా సేవకుడు,సత్యం కోసం జీవితాన్ని ధార పోసిన పుచ్చలపల్లి సుందరయ్య నిజానికి మహోన్నత విప్లవ శాస్త్రమని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు అన్నారు. సుందరయ్య 40వ వర్ధంతి తోట యాకయ్య అధ్యక్షతన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సోమవారం నెల్లికుదురులో నిర్వహించారు. దీనికి సైదులు హాజరై మాట్లా డుతూ.. కార్మిక శక్తి చెరబడుతున్న, ఆర్థిక వలసవాదం దేశాన్ని కబళిస్తున్న, మానవ హక్కులు తుడిచిపెట్టుకుపోతున్న, మతోన్మాదం పెట్రేగి పోతున్న ప్రస్తుత సమయంలో సుందరయ్య వంటి మహానేతల అవసరం ఎంతో ఉందన్నారు. సుందరయ్య ఆశయాలకు పునరంగితులమవుదామని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీనియర్ నేత పెరుమాండ్ల బాబుగౌడ్,పుల్లయ్య,బానాల యాకయ్య,తోట నర్సయ్య,ఘణపురం ఎల్లయ్య,ఎల్లయ్య,కొట్టం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ డిపో, బస్ స్టేషన్‌లో టీజీఎస్ఆర్టిసీ ఎండీ వీసీ సజ్జనర్ తనిఖీలు



**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ డిపో, బస్ స్టేషన్‌ను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ సోమవారం తనిఖీ చేశారు. డిపో పరిధిలోని తిరుగుతున్న సర్వీసులు, ప్రయాణికులకు కల్పి స్తోన్న సౌకర్యాలు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డ్రైవర్లు కండక్టర్లతో పాటు గ్యారేజీ సిబ్బందితో మాట్లాడారు. క్షేత్రస్థాయిలో మహాలక్ష్మి-మహిళలకు ఉచిత రవాణా అమలు తీరును ఆరా తీశారు. అలాగే బస్టాండ్ లోని ప్రయాణి కులతో ముచ్చటిం చారు. బస్ స్టేషన్ లో ఆర్టీసీ అందిస్తోన్న సేవలకు సంబంధించిన క్యూఆర్ కోడ్‌తోకూడిన కీ చైన్ లను ప్రయాణికులకు అందజేశారు. ఈ సందర్భంగా వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేస్తుండటం వల్లే సంస్థ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను సంస్థ సమకూర్చుకుంటోందని చెప్పారు. గత మూడేళ్ళలో 50 శాతం మేర కొత్త బస్సులను వాడకంలోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేలా సంస్థ ప్లాన్ చేస్తోందని వివరించారు. ఆదిలా బాద్‌లోని పర్యాటక ప్రాంతాలకు బస్సులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ ఉద్యోగుల పెండింగ్ అంశాలను దశలవారీగా పరిష్కరించేలా యాజమాన్యం చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

# 31న టీజేఎఫ్ రజతోత్సవాలు: అల్లం నారాయణ



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31 న టీజే ఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తున్నామని మీడియా అకాడమీ మాజీ చైర్మన్, ఫోరం అధ్యక్షులు అల్లం నారాయణ అన్నారు. ఈ సందర్భంగా హైదరాబాదు సోమాజిగూడ లోని ప్రెస్ క్లబ్ లో పోస్టర్ విడుదల చేశారు. 2001 మే 31న ప్రారంభమైన తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ తెలంగాణ రాష్ట్రం సాధించేంత వరకు, 2014 దాకా ఎన్నో సందర్భాల్లో క్రియాశీలక పాత్ర పోషించిందని అల్లం నారాయణ తెలిపారు. వివిధ ప్రజా సంఘాలను, రాజకీయ పార్టీలను, విద్యార్థులను ఒకే వేదిక మీదకు తీసుకు వచ్చి తెలంగాణ ఉద్యమంలో టీజే ఎఫ్ కీలకపాత్ర పోషించిందన్నారు. మాక్ అసెంబ్లీ, ఛలో ఢిల్లీ, సాగర హారం, అసెంబ్లీ ముట్టడి వంటి కార్యక్రమాలను చేసిన ఘనత జర్నలిస్ట్ ఫోరందని అల్లం నారాయణ అన్నారు. ఉద్యమం చల్లబడ్డప్పు అల్లా టీజే ఎఫ్ కీలకపాత్ర పోషించి ఉద్యమాన్ని ముందుకు నడిపింది అల్లం నారాయణ గుర్తు చేశారు. ఇలాంటి ఎన్నో విషయాలను సమాజానికి మరోసారి తెలియజెప్పడానికి హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు లోని జలవిహార్ లో ఈ నెల 31న టీజే ఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తున్నట్లు అల్లం నారాయణ తెలిపారు. తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ చేసిన ఉద్యమం మిగతా ఉద్యమాలకు ఒక దిక్సూచి లాంటిదని టీజే ఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్ అన్నారు. మే 31న జలవిహార్ లో నిర్వహించే టీజే ఎఫ్ రజతోత్సవాల పోస్టర్ ను సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చంటి క్రాంతి కిరణ్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, ఎ. రమణ కుమార్, పీ శశికాంత్, ఎంవీ రమణ, కోశాధికారి పీ యోగానంద్, జాయింట్ సెక్రటరి యార నవీన్ కుమార్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, టీయూడబ్ల్యూజే హైదరాబాద్ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు రాకేష్ రెడ్డి, సోమేశ్వర్, కోశాధికారి బాబు రావు, కళ్యాణ్ చక్రవర్తి, చిన్న పత్రికల సంగం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఆగస్టీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

**కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సమ్మర్ క్యాంప్ ముగింపు**
**డీఈఓ డా. రవీందర్ రెడ్డి**



**గూడూరు :** గూడూరు మండలం లోని బ్రహ్మణపల్లి చెందిన కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో ఈనెల 05-05-2025 నుండి 19-05-2025 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో సోమవారం వివిధ కేజీబీవీలకు చెందిన విద్యార్థినీలు హాజరయ్యారు. ఈ క్యాంప్‌లో రిసోర్స్ పర్సన్స్ (సీఆర్‌పీ)లు విద్యార్థినులకు వివిధ రకాల స్కిల్స్ మ్యూజిక్, డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మ్యాథ్స్ ఆట పాటలతో నేర్పించారు. 19-05 - 2025 క్యాంప్ చివరి రోజున జరిగిన కార్యక్రమానికి డీఈఓ రవీందర్ రెడ్డి, డీపీఆర్ఓ రాజేంద్రప్రసాద్, జీఈసీఓ విజయకుమారి హాజరై విద్యార్థినీల యాక్టివిటీస్ పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని, తద్వారా మానసిక ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ సమ్మర్ క్యాంప్ కార్యక్రమం విజయవంతంగా ముగిసినదని, భవిష్యత్తులో కూడా ప్రతి కేజీబీవీలో ఇటువంటి సమ్మర్ క్యాంప్ లు నిర్వహించి విద్యార్థినీల అభివృద్ధికి తోడ్పడుతామని పెర్కొన్నారు. అనతరం ఈ క్యాంప్‌లో ఉత్తమ విద్యార్థినీలకు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ ఆజాద్, ఎమ్ఈఓ రవికుమార్, ఎస్ఓ సునిత, స్వర్ణలత, భవాని, సరస్వతి, మున్ని, నీలిమ , సోమలక్ష్మి, వివిధ కేజీబీవీ ప్రత్యేక అధికారులు కేజీబీవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రుల ఆర్థిక సహాయం



**ఆమనగల్లు :** ఆమనగల్ మండలం శంకర్ కొండ గ్రామ పంచాయతీ పరిధిలోని దయ్యాలబోడు తాండ కు చెందిన వి.వినోద్ తండ్రి పత్య కి కడుపులో ఇన్ఫెక్షన్ వలన హైదరాబాద్ లోని ఓవైసీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న తోటి మిత్రులు వైద్య ఖర్చుల నిమిత్తం 16వేల రూపాయలను జమా చేసి ఓవైసీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వినోద్ అమ్మానాన్నలకు అందజేశారు.

## వేసవి శిక్షణ తరగతుల ముగింపు



**, మహబూబాబాద్ :** కేసముద్రం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించామని కేసముద్రం మండలం విద్యా శాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేసముద్రం మండల విద్యా శాఖ ధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ ..వేసవి సెలవుల్లో విద్యార్థులు వారి యొక్క సమయాన్ని వృధా చేయకుండా వారి విద్యాభివృద్ధికి ఈ సెలవులు ఉపయోగపడే విధంగా రాష్ట్ర విద్యాశాఖ ఈ శిక్షణ తరగతులను నిర్వహించారని, ఈ శిక్షణ తరగతుల్లో విద్యార్థులకు గణితము, ఇంగ్లీషు, ఫిజికల్ సైన్స్ , బయో సైన్స్, తెలుగు, హిందీ మరియు సోషల్ సబ్జెక్టులతో పాటు వివిధ అంశాలతో రకరకాల ఆటలను అదేవిధంగా వ్యాయామాన్ని నేర్పిస్తూ విద్యార్థులు మానసికంగా శారీరకంగా ఏవిధంగా దృఢంగా ఉండాలి అనేది ఈ యొక్క వేసవి శిక్షణ తరగతులలో విద్యార్థులకు నేర్పించినట్లు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ.. వేసవి శిక్షణ తరగతుల్లో కేవలం పాఠశాల విద్యార్థులకు కాకుండా ఇతర పాఠశాలల విద్యార్థులకు కూడా అవకాశం కల్పించడం జరిగిందని,ప్రతిరోజు విద్యార్థులకు అల్పాహారం కూడా అందజేశామని శిక్షణను విజయవంతం చేయడం కోసం శ్రమించినటువంటి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థులకు ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదయ్య, లక్ష్మి, కుమారి, ఆ గుర్తు సురేష్, ఫిసికల్ డైరెక్టర్ మధు పాల్గొన్నారు.

## పులిమామిడిలో ఆలయ పునః ప్రతిష్ఠ

**మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**మహేశ్వరం :** కందుకూరు మండలం పులిమామిడి గ్రామంలో నూతనంగా నిర్మితమైన బొడ్రాయి రేణుక ఎల్లమ్మ దేవి, శివ పరివారం, రామ పరివారం, ఆంజనేయస్వామి, నవగ్రహాలు, జీవ, ధ్వజస్తంభం, దీప స్తంభాల పునఃప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించా. ఈ మహోత్సవంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, గ్రామ ప్రజలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఎంపిటిసిలు, వార్డు మెంబర్స్, గ్రామస్తులు, భక్తులు, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు, నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని వేడుకను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## ఘనంగా సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు



**, కల్వకుర్తి:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్చాలలో గత 15 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌లో ఘనంగా ముగింపు వేడుకలు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ ఏడాది ఎంపిక చేసిన పాఠశాలలలో వేసవి సెలవులలో సమ్మర్ క్యాంపు నిర్వహించారు. దీంట్లో భాగంగానే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్చాలలో 100 మంది విద్యార్థులతో సమ్మర్ క్యాంప్ ప్రారంభం కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వి సిహెచ్ వెంకటరమణ తెలిపారు. ఈ క్యాంపులో విద్యార్థిని విద్యార్థులకు బేసిక్ మ్యాథమెటిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, డాన్స్, స్పోర్ట్స్, కరాటే,పేపర్ క్రాఫ్ట్, కుట్లు అల్లికలు వంటి వాటిలో శిక్షణ ఇవ్వడం జరిగిందని ఈ 15 రోజుల్లో విద్యార్థులు ప్రోత్సాహంగా పాల్గొని క్యాంపును విజయవంతం చేశామని వేసవిలో విద్యార్థులకు ఆటవిడుపుగా ఈ క్యాంపు విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయడానికి ఉపయోగపడిందని మార్చాల పాఠశాల సమ్మర్ క్యాంపుకు సెలక్ట్ కావడం సంతోషదాయకమని గ్రామ విద్యార్థులు వేసవిలో ఈ క్యాంపును సద్వినియోగం చేసుకున్నారని,ఈ సంవత్సరం ఎస్ఎస్సీ ఫలితాల్లో ఈ పాఠశాల కల్వకుర్తి డివిజన్లోనే ముందుండడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంతోష మల్లేష్, గ్రామ యువకులు యూసుఫ్ బాబా,గణేష్ ,ఉపాధ్యాయులు నారాయణ గౌడ్, మనసూర్, యాదయ్య గౌడ్,పాండు, డాన్స్ మాస్టర్ రాజు మాధురి, హేమ విద్యార్థుల విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నేత రాజేష్ వివాహం



**నెల్లికుదురు:** మండల కేంద్రం నెల్లికుదురు పట్టణానికి చెందిన కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షులు మద్ది రాజేష్ మ్యారేజ్ రిసెప్షన్ పురస్కరించుకొని సోమవారం ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ హాజరై వధూవరులైన రాజేష్ దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సీనియర్ నేత సత్యపాల్ రెడ్డి, డిసిసి కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, పిఎసిఎస్, ఏఎంసీ డైరెక్టర్లు మంగు నాయక్, భాస్కర్, నాయకులు గుట్టయ్య గౌడ్, జిలకర యాలాద్రి, కొప్పు శ్రీను, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూల్లో విద్యా హక్కు చట్టం అమలు అయ్యేంతవరకు పోరాటం

**25% ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వమన్న నిర్ణయాన్ని ట్రస్మా వెనక్కి తీసుకోవాలి**
**అశోక్ రెడ్డి**



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వా అనుమతి పొందిన ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ మేనేజ్మెంట్స్ (ట్రస్మా) ప్రైవేటు స్కూల్సులో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయము అన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి, పేద మధ్యతరగతి విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రైవేటు స్కూల్స్ లో అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే అశోక్ రెడ్డి బాగ్ లింగంపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 25% ఫ్రీ ఎడ్యుకేషన్ అమలు చేయము అన్న నిర్ణయాన్ని వెంటనే ట్రస్మా వెనక్కి తీసుకోవాలి. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రైవేటు స్కూల్స్ విద్యా హక్కు చట్టం అమలు అయ్యేంతవరకు పోరాటం చేస్తామని అన్నారు. ప్రభుత్వము బకాయిలు ఇవ్వడం లేదని ఈ నిర్ణయాన్ని తీసుకోవడం సరైనది కాదు అని అన్నారు. ప్రైవేటు స్కూల్స్ ఇష్టానుసారంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్స్ ఫీజులు ఉన్నాయి. ఫీజుల రూపంలో కాకుండా బుక్స్ యూనిఫామ్స్ పేరుతోటి కూడా పెద్ద ఎత్తున దందా చేస్తూ ఉన్నారు. ప్రభుత్వం ఫీజులు నిర్ణయించక ముందే వాళ్ళ ఇష్టానుసారంగా 10% నుంచి 30% వరకు ఫీజులు పెంచుతున్నారు. కాబట్టి ప్రభుత్వం విద్యా హక్కు చట్టము ప్రైవేటు స్కూల్స్ అమలయ్యే విధంగా చూడాలన్నారు.ం

## నాలా పనులను త్వరగా పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే ముఠా గోపాల్**



**హైదరా బాద్ :** ముషీరాబాద్ నియోజకవర్గం లోని అడిక్మెట్ డివిజన్ ఆనంద్ నర్సింగ్ హోమ్ ఎదురుగా నాలా స్లాప్ వర్కు పనులను పర్య వేక్షించి పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించిన ముషీరాబాద్ శాసన సభ్యులు ముఠా గోపాల్. ఈ సందర్భంగా పర్యవేక్షణ పనులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు ముఠా జై సింహా స్థానిక డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ తండ్రి మృతి సిపిఎం నాయకుల పరామర్శ



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి తండ్రి తిమ్మాపురం నారాయణ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ కూరెళ్ళ నర్సింహా చారి, శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్, తాటిపాముల శ్రీశైలం, అంబటి సురేందర్ రెడ్డి, ఆవనగంటి స్వామి, తాటిపాముల మహేష్, కన్నీబోయిన రాజలింగం, రాపోలు ప్రభాకర్, కుమార్, తాటిపాముల నరేష్ తదితరులున్నారు.

# పేద యువతి పెళ్లికి పుస్తె మట్టెలు అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకుడు



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నిరుపేద యువతి పెళ్లికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి ఆర్థికంగా సాయం చేసి తన దాతృత్వం చాటుకున్నాడు. నీర్నెముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు నోముల కృష్ణ చెల్లెలు పుష్పలత అనే యువతికి పెళ్లి నిశ్చయమైంది. నిరుపేద కావడంతో విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కందిమల్ల గోపాల్ రెడ్డి సహాయం చేసేందుకు ముందుకొచ్చాడు. మండల కేంద్రంలోని సాయిరామ ఫంక్షన్ హాలులో జరిగిన వివాహంలో పాల్గొని పెళ్లి కుమార్తె పుష్పలతకు పుస్తే మెట్టెలు, పెళ్లి చీరను అందజేశారు. సాయం చేసిన కందిమల్ల గోపాల్ రెడ్డికి పెళ్లి కుమార్తె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల శివ, నోముల స్వామి, చిప్పలపల్లి స్వామి, నోముల శివ, చిప్పలపల్లి ఉపేందర్, సుర్వి శివ, నోముల శంకర్, నోముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు గరిక ఫౌండేషన్ చేయూత



**, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని పేద కుటుంబానికి చెందిన వనం లలిత చనిపోయిన విషయం తెలుసుకొని గరిక ఫౌండేషన్ తరపున ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గరిక సత్యనారాయణ ఆదివారం వనం లలిత పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా దహన సంస్కారాలకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. వీరి వెంట మహమ్మద్ నజర్, జమ్మిరుద్దీన్, ఎండీ అక్రమ్, వహీద్, పెద్దబోయిన మణి, వనం చంద్రశేఖర్, పల్లపు రవి, గౌలుసుల ప్రసాద్, కోట సుధాకర్, లవనం నరేందర్, కొమ్ము శేఖర్, లంకల ప్రవీణ్, ఘటక నవీన్, లవణం సాయి, తదితరులు పాల్గొని తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# షుగర్ వ్యాధిపై అవగాహన సదస్సు



**నడివాడ :** కంబాలపల్లి పీహెచ్‌సి పరిధిలోని నడివాడ గ్రామంలో, రక్తపోటు చక్కెర వ్యాధి పరీక్షలు నిర్వహించి వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు వ్యాయామం చేయాలని మెడికల్ ఆఫీసర్ సాగర్ వృద్ధులకు చక్కగా వివరించి చెప్పారు. అనంతరం హెచ్ఈఓ నరేష్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు, జబ్బులపైన, అవగాహన కల్పిస్తూ, వాటి వలన వచ్చే, దుష్పరిణామాలు గూర్చి, వివరిస్తూ, వారి జీవిత విధానంపై ఎలా ఉండాలో, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరిత ఆశాలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి



**హనుమకొండ :** హనుమకొండ జితేందర్ సింగ్ నగర్, అంబేద్కర్ నగర్ నిర్మించిన డబల్ బెడ్రూం ఇండ్లు స్థానికులైన తమకు ఇవ్వాలని కోరుతూ హనుమకొండ కలెక్టర్‌కు కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సర్వే చేసిన అధికారులు అర్హులైన వారిని కాకుండా.. ఇతరులను సర్వే చేశారాని తెలిపారు. పెద్దమనుషులు, అధికారులు ఒక్కటై అర్హులకు అన్యాయం చేస్తున్నారాని, తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ సంబందిత అధికారులను అర్హులైన వారికి న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.

# కృష్ణవేణిని పరామర్శించిన ఎంపీ వద్దిరాజు



**హైదరాబాద్ :** ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘం ముద్దుబిడ్డ వ్యాపారవేత్త యర్రా అప్పారావు సతీమణి కృష్ణవేణి ఇటీవల హైదరాబాద్‌లో శస్త్రచికిత్స చేయించుకుని ఖమ్మంలో విశ్రాంతిలో ఉన్న విషయం తెలిసి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర యర్రా అప్పారావు నివాసానికి వెళ్ళి కృష్ణవేణిని పరామర్శించారు. అనంతరం వారితో కాసేపు మాట్లాడి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఏ కష్టం వచ్చినా నేను మీకు ఉన్నానని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్‌పల్లి పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మెట్ పల్లి పట్టణ, మెట్ పల్లి మండలానికి చెందిన రూ.12,614,616/- విలువగల 126 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారుసాయిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య

**జాన్ వెస్లీ**



**హైదరాబాద్ :** సిపిఎం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్ లోని సుందరయ్య విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం గ్రేట్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శివర్గ సభ్యులు ఎం దశరథ్ అధ్యక్షత వహించగా. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంటర్ సుందరయ్య పార్క్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడమే కాకుండా వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాల భూములను పేదప్రజలకు పంపిణీచేసిన యోధుడు కామ్రేడ్ సుందరయ్య అని కొనియాడారు. దేశంలోని సంపద ఒక్క శాతంగా ఉన్న అగ్రవర్ణాల చేతిలో 40% పైగా పోగుపడి ఉంది అది అందరికీ దక్కాలని నిరంతరం కృషి చేసి పీడిత ప్రజల కోసం తన ఆస్తులు భూములను దానం చేసి సమాజం కోసం పిల్లల్ని కూడా వద్దనుకున్న ఆదర్శనేత పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. చట్టబద్ధ పదవులను అనుభవించినప్పటికీ ఆడంబరాలకు పోకుండా సైకిల్ పైనే పార్లమెంటుకు వెళ్లి, నిరాడంబరతకు నిలువెత్తున నిదర్శనంగా నేటి రాజకీయ నాయకులకు కూడా ఆదర్శప్రాయాలుగా నిలిచిపోయారు. పేద ప్రజల సమస్యలను చట్ట సభలలో చర్చించిన మహోన్నత నేత కామ్రేడ్ సుందరయ్య అని అన్నారు. చట్ట సభలలో వ్యక్తులపై వ్యక్తిగత విమర్శలు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాల ప్రాతిపదికగా అర్థవంతమైన రీతిలో ప్రజా సమస్యలను చర్చించి పార్లమెంటును ప్రజా సమస్యల చర్చా వేదికగా నిలిపారన్నారు. సిపిఎం గ్రేట్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ.. అగ్రకులంలో పుట్టినప్పటికీ తన పేరులో నుంచి రెడ్డిని తొలగించి సుందరయ్యగా మార్చుకున్నాడు. కుల వివక్షకు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి దళిత చేత ఆలయ ప్రవేశాలు చేయించి, సహపంక్తి భోజనాలు నిర్వహించిన ఆదర్శ నేత సుందరయ్య అని కొనియాడారు. సమాజంలో వస్తున్న మార్పులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న చట్టాలను అధ్యయనం చేసి ప్రజలను పోరాటాల్లోకి తీసుకువచ్చి వారిని చైతన్యం చేశారని అన్నారు. నీటి వనరులను వినియోగం, భూమిపై ఉన్న సహజ వనరులు ప్రజలందరివని సంపద వికేంద్రీకరణ జరగాలని దున్నేవాడికే భూమి ఇవ్వాలని ప్రజల కోసం భూ పోరాటాలు చేసిన మహోన్నత నేత సుందరయ్య స్ఫూర్తితో ఆర్థిక సామాజిక రాజకీయ అసమానతలు లేని సమాజం కోసం చేసే పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుచ్చలపల్లి సుందరయ్య అభిమానులుసాగర్, స్కైలాబ్ శ్రీనివాసరావు, కిరణ్, మహేందర్, వెంకటేష్, నిరంజన్ రెడ్డి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రుసుముల పట్టిక అందరికీ కనిపించేలా ఉండాలి

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ బీ రవి రాథోడ్**



**, మహబూబాబాద్ :** ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అందించు సేవలకు సంభందించిన రుసుముల పట్టికను ఆసుపత్రికి వచ్చినవారందరికి కనిపించేలా ఆసుపత్రి ఆవరణలో ప్రదర్శించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బీ రవి రాథోడ్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆకస్మికంగా తనికి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ 2010 నిబంధనలను అనుసరించి మాత్రమే రుసుములను తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీకి సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని, బయో మెడికల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు ఇచ్చే సర్టిఫికేట్లను విధిగా తీసుకొని అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని పేర్కొంటూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ 2010 నిబంధనలను ఉల్లంగించినట్లైతే అట్టి ఆసుపత్రులకు షో కాజ్ నోటీసులను జారీ చేసి వారి అనుమతి పత్రాలను రద్దు చేయడం కానీ లేక అపరాధ రుసుములను విధిస్తామని ఆయన హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్ట్ లు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, స్కానింగ్ చేసిన తర్వాత ఆడ, మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచి యుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు విధిగా పెట్టాలని, ఫామ్ -F లు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య' ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని తెలుపుతూ ఫామ్ -F ఏరోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని ఆదేశించారు. ఈ తనికీల కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెచ్ఈఓ లోక్య, ఎల్‌డి.కంప్యూటర్ లు అరుణ్ మనోహర్, సీసీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ అద్వైత్ సుడిగాలి పర్యటన

**ప్రత్యేక అధికారులు ధాన్యం కొనుగోళ్లపై క్షేత్రస్థాయిలో పర్యటనలు, తనిఖీలు**
**రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి**
**ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**చిన్నగూడురు :** సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూ బాబాద్, చిన్నగూడురు మండలంలోని చిన్నగూడురు, విస్సంపల్లి, ఉగ్గంపల్లి, శనిగపురం, కంబాలపల్లిలో మెప్మా, ఐకేపీ వారు నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వహిస్తున్న రిజిష్టర్ లను పరిశీలించారు. ఇంతవరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, రైస్ మిల్లులకు తరలించిన వివరాలు మద్దతు ధర చెల్లించిన వివరాలు మొదలగు అంశాలను అడిగి తెలుసు కున్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, కొనుగోలు కేంద్రాలలో సరిపడా ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచుల సమాచారం పట్ల రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారులు ధాన్యాన్ని మిల్లులకు సకాలంలో తరలించి రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వాతావరణ మార్పు దృష్ట్యా అకాల వర్షాలు సంభవించే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ సూచించిన ప్రకారం రైతుల నుంచి ధాన్యంలో సేకరించడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. ధాన్యం కొనుగోళ్లు, రవాణా చేయు సందర్భంలో కేంద్రాల నిర్వహకులు సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్స్, ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో ఉండాలన్నారు. గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో ఈ సంవత్సరం అధిక దిగుబడి ఉన్నందున అందుకు అనుగుణం గా కొనుగోలు కేంద్రాలు తదితర అంశాలపై జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుందని తెలిపారు. గత పది రోజులుగా ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడం కోసం షిఫ్ట వారిగా పనిచేస్తూ నిరంతరం రైతులు లారీ కాంట్రాక్టర్స్, హమాలీలు, సంబంధిత కేంద్రాల ఇన్చార్జి లకు సమన్వయ పరుస్తూ ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు.

# లావణ్యకు కెమిస్ట్రీలో పీహెచ్డీ



**, సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని లావణ్య కె. డాక్టరేట్ కు అర్హత సాధించారు. బయో మాక్రోమోలిక్యూల్స్ తో కూమరిన్ అనలాగ్ లను బంధించడం, వాటి యాంటీ ఆక్సిడెంట్ అధ్యయనాలపై, బయోఫిజికల్ అంతర్దృష్టులపై ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ బి జయకేతన్ సాహూ సోమవారం ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ లావణ్య పరిశోధనకు మాలిక్యులర్ డాకింగ్ అధ్యయనా లు మరింత మద్దతు ఇచ్చాయని, ఆయా విధానాలపై లోతైన అంతర్దృష్టులను అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ అధ్యయనం నూతన కూమరిన్ ఆధారిత ఔషధ రూపకల్పనకు, లక్ష్య ఔషధ పంపిణీ వ్యవస్థలు, జీవశాస్త్రపరంగా చురుకైన హైబ్రిడ్ సమ్మేళనాలలో సంభావ్య అనువర్తనాలతో ఒక ఆశాజనకమైన పునాదిని వేస్తుందన్నారు. డాక్టర్ లావణ్య సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు పేర్కొన్నారు.

# సకాలంలో సరఫరాకై తహసిల్దార్‌కు వినతి



**ఇనుగుర్తి :** ఎరువులు,విత్తనాలు సకాలంలో సరఫరా చేయాలని, నకిలీ విత్తనాలు అరికట్టాలని కోరుతూ ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కుసుమ రవిందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కన్మంత రెడ్డి, భాస్కర్ రెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ.. కర్షకులు సాగుకు సమాయత్తమవుతున్న తరుణంలో ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూడాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు పురుగుమందులు అమ్మకానికి పాల్పడినట్లయితే సంబంధిత షాపుల లైసెన్స్ లు రద్దు చేసి యాజమాన్యంపై పిడి ఆక్ట్ నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. కార్యక్రమంలో యాకుబ్ పాష, బొల్లం చంద్రయ్య, తిలక్, హనుమ తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం మేనేజ్మెంట్‌లో నిమ్మల రాజేశ్‌కు డాక్టరేట్



**హనుమకొండ :** హనంకొండ కాకతీయ విశ్వవిద్యాలయం టూరిజం మేనేజ్మెంట్ పరిశోధకులు నిమ్మల రాజేష్ కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. హిస్టారికల్ మోనుమేంట్స్ ఇన్ నార్త్ తెలంగాణ ఫర్ ది ప్రమోషన్ ఆఫ్ టూరిజం ఏ స్టడీ అనే అంశంపై టూరిజం మేనేజ్మెంట్ అండ్ హిస్టరీ ఆచార్యులు తక్కళ్ళపల్లి దయాకర్ రావు పర్యవేక్షణలో పరిశోధనాత్మక సిద్దాంత గ్రంథాన్ని యూనివర్సిటీకి సమర్పించినందుకు గాను డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరిక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా రాజేష్ తొర్రూరు మండలం కంటాయపాలెం గ్రామంలో నిరుపేద కుటుంబం, స్వయంశక్తితో, పట్టుదలతో చదువుకోని గ్రామంలోనే డాక్టరేట్ పట్టా పొందిన మొదటి వ్యక్తి కావడం విశేషం. రాజేశ్‌ను ఈ సందర్భంగా అధ్యాపకులు, పరిశోధకులు, కంతాయపాలెం గ్రామస్తులు అభినందించారు.

# మెడికల్ క్యాంపు కరపత్రాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు



**పరిగి :** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆనంద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పటాన్ చెరువులోని టిఆర్ఆర్ మెడికల్ కళాశాలలో మే 20న మెడికల్ క్యాంపునకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నస్కల్ గ్రామం నుంచి ఉచిత బస్సు సౌకర్యం కలదని అనారోగ్యానికి గురైన గ్రామస్తులు మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని, ఉచిత భోజన సౌకర్యం కూడా కలదని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పదవి ఉన్నా లేకపోయినా పరిగి నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకులాల్లో ప్రవేశానికి అడ్మిషన్ల పోస్టర్ ఆవిష్కరణ



**మహబూబాబాద్ :** మైనార్టీ గురుకులాల్లో ప్రవేశానికి అడ్మిషన్లకు సంబంధించిన పోస్టర్లను రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారీ సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. మైనార్టీ గురుకులాల్లో 5వ తరగతి, ఇంటర్లో ప్రవేశానికి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డీఎండబ్ల్యూఓ శ్రీనివాస రావు, ఆర్ఎల్సీ రమేష్ లాల్ హట్కె, ప్రిన్సిపాల్స్ జీ శ్రీనివాస్ రావు, ఎండీ రహీం, వనజ, రిజ్వానా, స్వప్న పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పచ్చి రొట్టె విత్తనాలపై సబ్సిడీ అని చెప్పి రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి**




**వర్ధన్నపేట ప్రతినిధి: మే 19'**
వరంగల్ జిల్లా.వర్ధన్నపేట. మండలం రైతులు భూసారం పెంచుకోవడం కోసం అందించే పచ్చి రొట్టె విత్తనాలను గత సంవత్సరం 30 కిలోల బ్యాగును 1200 రూపాయలు అందించిన ప్రభుత్వం ఇప్పుడు 2130 రూపాయలకు అందిస్తూ 50 శాతం సబ్సిడీ అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం ఏ రకంగా సమంజసం అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని, వ్యవసాయ శాఖ మంత్రిని ప్రశ్నించారు. గత సంవత్సరం అందిన ధర కంటే రెండు రేట్లు ధర పెంచి వాటిని రైతులకు అందిస్తూ సబ్సిడీ కింద జీలుగు విత్తనాలు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏ విధంగా సహాయం చేస్తుందో చెప్పాలని అడిగారు. రైతులను మోసం చేస్తూ సబ్సిడీ అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ ఉన్న దరను పెంచి దాన్ని సబ్సిడీ కింద అందిస్తున్నామని కంపెనీలకు లాభం చేయడం వల్ల మంత్రులు కమిషన్లు తీసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమైందని మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఇటీవల ఓ మంత్రి మాట్లాడుతూ.. కమిషన్ తీసుకొనే మా మంత్రులు ఫైల్ మీద సంతకం చేస్తారని నేను మాత్రం తీసుకోనని బాహాటంగా చెప్పిన విషయం రాష్ట్ర ప్రజలందరూ గమనించారు. ఇప్పుడు వ్యవసాయ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి కమిషన్లు తీసుకొని జీలుగు విత్తనాల మీద ధర పెంచి కమిషన్ తీసుకుంటున్నారా? రైతులను ఆదుకోవడం పోయి నష్టపరచడమే ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తుందని, ఇప్పటికైనా రైతుల బాధలను పట్టించుకోని రైతులకు లాభం చేకూరే విధంగా ప్రభుత్వం పని చేయాలని లేదంటే రైతుల తరపున భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేయాలని వినతి




**కల్వకుర్తి:మే19,** కల్వకుర్తి పట్టణంలోని 21 వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ కు వినతి పత్రాన్ని మాజీ కౌన్సిలర్ కార్వంగ సైదులు గౌడ్ అందిం చారు.ఇందిరా నగర్ కాలనీ బోర్డు నుండి ప్రభుత్వ పెట్రోల్ బంక్ వరకు సీసీ రోడ్డు మంజూరు చేసి,6 నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఎలాంటి పురోగతి కనిపించడం లేదని వినతి లో పేర్కొన్నారు.2,3 రోజుల్లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని కమిషనర్ ను కోరారు. పనులు ప్రారంభం కాకపోతే ఇందిరా నగర్ కాలనీ వాసులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తామని మాజీ కౌన్సిలర్ తెలిపారు.

# గుర్తింపు కార్డులకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి



**కౌటాల :మే 19,**
:కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలో రైతులు గుర్తింపు కార్డుల కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారిని కల్పన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ విర్ధండి గ్రామ పంచాయతీ లో రైతుల వివరాలు నమోదు కార్యక్రమం చేపట్టారు. పీఎం కిసాన్ పథకం డబ్బులు వచ్చే రైతులందరూ కూడా ఈ రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో వివరాలు నమోదు చేసు కోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే రైతు సంక్షేమ పథకాలు ఇక మీదట రైతు గుర్తింపు కార్డుల ద్వారానే ఇచ్చే అవకాశం ఉందన్నారు. నమోదు కార్యక్రమం ఈ నెల 31 వరకు ఉంటుందని తెలిపారు. రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్షు ఆధార్కు అనుసంధానమైనా సెల్ ఫోన్ తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# జాతీయ రక్షణ నిధికి విరాళం అందజేసిన గోరంట్ల లక్ష్మి కాంతారెడ్డి



**జోగులాంబ గద్వాల : మే 19,**
జోగులాంబ గద్వాల. అలంపూర్ అంతర్జాతీయ రక్షణ నిధికి విరాళంగా లక్ష రూపాయలు అందజేసిన గోరంట్ల లక్ష్మికాంతా రెడ్డి ని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అభినందించారు. సోమవారం కలెక్టర్ ఐడీఓసీ సమావేశం హాల్ నందు వడ్డేపల్లి మండలం కోయిల దిన్నె గ్రామానికి చెందిన గోరంట్ల లక్ష్మికాంతా రెడ్డి రైతు,విశ్రాంత ఉపాధ్యాయులుగా, సమాజ సేవకు అంకితమై, అపారమైన దేశ భక్తిని ప్రదర్శించారు.రైతు భరోసా పథకం ద్వారా తన బ్యాంకు ఖాతాలో జమైన రూ. 1,00,000ను జాతీయ రక్షణ నిధికి విరాళంగా అందజేసి, దేశ రక్షణ కోసం నిరంతరం సాహసంగా సేవలందిస్తున్న భారత సాయుధ దళాల పట్ల తన గాఢమైన గౌరవాన్ని,సేవా భావాన్ని గోరంట్ల లక్ష్మికాంతా రెడ్డి ప్రదర్శించారు.సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని ఇతరులకు చేరువ చేయడం గొప్ప ఉదాహరణ. లక్ష్మీకాంతారెడ్డి సేవా స్ఫూర్తి అందరికీ ప్రేరణగా నిలవాలని అన్నారు.

# విశ్వకర్మ అభివృద్ధి సహకార సంఘం కమ్యూనిటీ హాల్ నూతన భవనం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి**



**వరంగల్ జిల్లా: మే. 19.** :వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ - రవి, గారు ఈరోజు స్థానిక డివిజన్లోని లక్ష్మీ నగర్ లో విశ్వకర్మ అభివృద్ధి సహకార సంఘం కమ్యూనిటీ హాల్ నూతన భవన గృహ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ విశ్వకర్మ సహకార సంఘం సభ్యులకు బంధువులకి మిత్రులకి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ప్రత్యేకంగా ఆహ్వానించిన కమిటీ సభ్యులకు ధన్యవాదములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమిటీ సభ్యులు అధ్యక్షులు నర్సింగ్ రోజు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మహారాజు భరత్, కోశాధికారి వేమనూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గన్నోజు మహేందర్, సహాయ కార్యదర్శి మారేడుకొండ రాజమౌళి, మరియు సంఘ సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# సుందరయ్య పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**గార్ల, బుద్దారం, పినిరెడ్డిగూడెం గ్రామాలలో ఘనంగా సుందరయ్య వర్ధంత**



**గార్ల: మే19,** :స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు అన్నారు. పుచ్చల పల్లి సుందరయ్య వర్ధంతి ని సిపిఎం మండల కమిటీ అధ్వర్యంలో స్థానిక పోలీసు స్టేషను సమీపంలో ఉన్న సుందరయ్య స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ ఎగురవేయగా, సుందరయ్య చిత్ర పటానికి మండల కార్యదర్శి అలవాల సత్యవతి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చింత మౌనిక అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ ఉన్నత వర్గం లో జన్మించిన సుందరయ్య ఉద్యమమే ఊపిరిగా పోరాటం చేసి నిరాడంబరుడుగా జీవించరన్నారు.రైతులు,కార్మీకుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ కుల వ్యవస్థను రూపు మాపు మాపేందుకు తన తల్లిదండ్రులు పెట్టిన పేరులో ఉన్న రెడ్డి అనే కూల సూచిక పదాన్ని తొలగించుకొని ఆదర్శంగా నిలిచారని చెప్పారు.నిజాం రాజు దోపిడీ ని,భూ స్వాముల వెట్టి చాకిరీ లను ఎదురించి దున్నే వాడికి భూమి అనే నినాదంతో రైతులను సమికరించి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికారని, రజాకార్లకు ఎదురొడ్డి బడుగు, బలహీన వర్గాలకు ప్రజా గొంతు కాగా నిలిచి తుదిశ్వాస వరకు ఎర్రజెండా అభ్యున్నతికి కృషి చేసి కమ్యూనిస్టు గాంధీ పేరు గాంచారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు వి.వెంకటేశ్వర్లు, యం.నాగమణి,బి.ఉపేందర్ రెడ్డి,ఎల్లయ్య, సిహెచ్ మౌనిక,బి.లోకేశ్వరావు,ఎ.రామకృష్ణ,ఎన్.కె.మౌలానా, లల్లూ,జి.వీరభద్రం, మల్లయ్య, సర్వాన్, ప్రవీణ్, ఇస్తారి,ఎస్. నాగరాజు, పిఎన్ యం జిల్లా కార్యదర్శి నక్కా సైదులు,సిపిఎం కార్యకర్తలు,సానుభూతి పరులు ఉన్నారు.ఎపినిరెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా సుందరయ్య వర్ధంతిమండలంలోని పినిరెడ్డి గూడెం గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి ని సిపిఎం గ్రామ శాఖ అధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ను తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ్ల అప్పిరెడ్డి ఎగురవేశారు. సుందరయ్య చిత్ర పటానికి మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లెల నాగమణి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వంగూరి కొండయ్య అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి, జిల్లా కమిటీ సభ్యులు భూక్య హరి లు సుందరయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు, కె.బాల,జీ. సీతారాం,వి. వీరభద్రం,వి. పద్మ,బి.నరేష్,గ్రామ పెద్దలు బి.ఆనంద్,బిచ్చా,కార్యకర్తలు, యూత్ సభ్యులు ఉన్నారు.ఎబుద్దారం సిపిఎం శాఖ అధ్వర్యంలో బుద్దారం సిపిఎం గ్రామ శాఖ అధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జెండాను సీనియర్ నాయకులు బట్టు లక్ష్మయ్య ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు మాట్లాడుతూ సుందరయ్య ఆశయ సాధనకొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు యం.నాగమణి, భాగం లోకేశ్వరావు,సిహెచ్. మౌనిక,సింగం వెంకటేశ్వర్లు, గుంటి శ్రీను,గౌని వాణి,వి.మోహన్, కార్యకర్తలు, మహిళలు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో అత్యధిక మార్కులు సాధించినవిద్యార్థిని సన్మానించిన జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ :మే 19**
:కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కళాశాల లో సి ఈ సి గ్రూపులో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో విద్యార్థి ని ఏ, ప్రేమల 947/1000.మెజారిటీ మార్కులు సాధించి నందున జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే విద్యార్థిని ప్రేమల ను ఘనంగా సన్మానించారు. అనంతరం మట్లా డుతూ క్రమ శిక్షణతో ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సాదించి తల్లి తండ్రుల కు మంచి పేరు తేవాలని అన్నారు. ఏఈ కార్యక్రమంలో జిల్లా డి ఐ ఓ కళ్యాణి, ఏ ప్రమీల విద్యార్థిని కళాశాల అధ్యాపకులు అభినందించారు..

# దళితుల భూములను ఆక్రమించుటకు ప్రయత్నం చేస్తున్న వారి పై చర్యలుతీసుకోవాలని

**న్యాయం చేయాలని రైతు బీంరావ్ కుటుంబ సభ్యులు ఆవేదన**



**కాగజ్ నగర్:మే 19**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కాగజ్ నగర్ మండలం అంకుసాపూర్ జీపీ గ్రామస్తుడైన చునార్కర్ బీమ్ రావు కుటుంబ సభ్యులు మీడియా తో మాట్లాడుతూ నేను గత నలుబై సంవత్సరాలనుండి సర్వే నంబర్ ముపై ఒకటి, ఏడు ఎకరాల యాభై మూడు గుంటలు భూమి కాగజ్ నగర్ నుండి వయా ఖమన,వాంకిడి ప్రధాన రహదారి పక్కన అంకుసాపూర్ లో కలదు. ఇట్టి భూమి కారుబాయ్ వద్దకొన్నానని, సాగుచేస్తూ కుటుంబ పోషణ చేస్తూ జీవనోపాధి గడుపుచున్నాను. ఇట్టి భూమిపై అమాయకులను ఆసరాగా అదును చూసి,దలితులైన మమ్ములను సాగుచేయకుండా ఆంధ్ర నుండి బతుకు దెరువు వచ్చిన కోనేరు అనుచరులు దళితులైన మమ్ములను భయభ్రాంతులకు మానసికంగా, మనో వేదనకు గురి చేస్తూ మహిళా అని చూడకుండా వేధింపులకు గురిచేస్తుకులం పేరుతొ దుషించుతూ, నానా బూతులు తిట్టినారు. కోనేరు వారికి ఈ భూమితో ఎలాంటి సంబంధము లేకున్నా,మమ్ములను చంపుతనంటూ ట్రాక్టర్లు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని,ఇతని వల్ల ప్రాణహాని ఉందని,కంటి తడి పెడుతూ మీడియా ను ఆశ్రయించి న్యాయం చేయాలని వేడుకొంటున్నారు. నా వద్దఅన్ని ఆధారాలున్న నన్ను ఆంధ్ర వలస వాది భూములకు పట్టా కాకుండా అధికారులను బెదిరింపులు చేస్తూ అడ్డుకుంటున్నారని, మేము,రెవిన్యూ పోలీస్, ఉన్నత అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని వాపోయారు. బతుకు దెరువు వచ్చినా కోనేరు అనుచరులు బెదిరిస్తున్నారని బీమ్ రావు అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వాస్తవాలు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి నాకు న్యాయం చేయాలని వేడుకున్నారు. స్థానికులను వివరణ కోరగా చేను చుట్టూ పక్కల వారిని విచారించగా ఈ భూమి చూణాకర్ బీమ్ రావు దే అతని భార్యపెరట పట్టా ఉందని,, మోకా పై వీరే ఉన్నారనివారు ఇట్టి భూమిని ఎప్పుడు సాగు చేయలేదనితెలిపారు.భీమ్ రావు న్యాయం చేయాలని కోరుచున్నారు.

# కాళ్ళ నరాల నొప్పులు ఈ వ్యాధుల డేంజర్ బెల్స్



చాలామంది విపరీతమైన కాళ్ల నొప్పులతో, కాళ్ల నరాల నొప్పులతో బాధపడుతూ ఉంటారు. అయితే కాళ్ళ నరాల నొప్పులు ఎందుకు వస్తాయి? ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉంటే కాళ్ల నరాల నొప్పులు వస్తాయి? దీనికి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అంటే అనేక వివరాలను ప్రస్తుతం తెలుసుకుందాం.కాళ్ళ నరాల నొప్పులకు కారణాలు ఇవే
కాళ్ల నరాల నొప్పులకు చాలా కారణాలు ఉంటాయి. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు దయాబెటిస్ కంట్రోల్లో లేకపోతే కాళ్ల నరాల నొప్పులను చూస్తారు. దీనిని నిర్లక్ష్యం చేస్తే దయాబెటిక్ న్యూరోపతి సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇక మధుమేహం ఉన్న వారికే కాకుండా నరాలకు గాయాలు అయిన వారికి, సయాటికా వంటి సమస్యలు ఉన్నవారికి, వెన్నెముక సమస్యలు ఉన్నవారికి. శరీరంలో విటమిన్ లోపాలు ఉన్నవారికి విపరీతంగా కాళ్లనరాల నొప్పులు వచ్చే ప్రమాదం ఉంది. కాలు లేదా వెన్నెముకకు సంబంధించి గాయాలైనా,కండరాలకు గాయమైనా, కీళ్లకు గాయాలైనా, నరాలనొప్పులు వచ్చే అవకాశం ఉంది. ఇక వెన్నెముకలో సయాటికా నరం కుదించబడటం లేదా దెబ్బ తినడం వల్ల కాళ్ల నరాల నొప్పులు వచ్చే ప్రమాదం ఉంది. ఇక వెన్నెముక సమస్యలు ఉన్నవారికి కాళ్ళ నరాలు మరింత బాధిస్తాయి. శరీరంలో విటమిన్ బి1, బి6, బి12 మరియు విటమిన్ ఈ లోపాలు ఉన్నవారికి కాళ్లనరాల నొప్పులు బాధించే అవకాశం ఉంది.ఈ సమస్యలతో కూడా కాళ్ళ నరాల నొప్పులు కొంతమందిలో శరీరంలో రక్తం గడ్డ కడుతుంది. ఇలా రక్తం గడ్డకట్టే సమస్య ఉన్నవారికి కూడా కాళ్ళ నరాల నొప్పి వచ్చే అవకాశం ఉంది. ఇక రుమటాయిడ్ ఆర్థరైటిస్, లూపస్ వంటి ఆటో ఇమ్యూన్ వ్యాధులు ఉన్నవారికి కూడా కాళ్ల నరాలు నొప్పులు వచ్చే ప్రమాదం ఉంది. కనుక ఎవరైనా కాళ్ళ నరాలు నొప్పి తో బాధపడుతూ ఉంటే అటువంటి వాళ్ళు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.
ముఖ్యంగా దయాబెటిస్ బాధితులు కాళ్ళను ఎంత ఆరోగ్యంగా చూసుకుంటే అంత మంచిది. కాళ్ళ నరాల నొప్పులను నిర్లక్ష్యం చేయకుండా అందుకు గల కారణాలను తెలుసుకోవడంతో పాటు చికిత్స తీసుకోవాలి. తగిన జాగ్రత్తలను కూడా పాటించాలి.

# బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గించే సూపర్ టిప్స్ ఇవే.. తగ్గకుంటే చెయ్యాల్సిందిదే



దయాబెటిస్ తో బాధపడుతున్న చాలామంది బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గించుకోవడానికి చాలా కష్టపడుతూ ఉంటారు. అయితే కొన్ని రకాల చిట్కాలను పాటిస్తే త్వరగా బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గుతాయి. మరి ఆ చిట్కాలు ఏమిటో తెలుసుకుందాం. బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గాలంటే దయాబెటిస్ కంట్రోల్ కావాలంటే శరీరాన్ని డీహైడ్రేట్ కాకుండా చూసుకోవాలి.బ్లడ్ షుగర్ కంట్రోల్ చేసుకోవాలంటే ఇలా చెయ్యండి
దయాబెటిస్ కంట్రోల్ చేసుకోవటం కోసం ఎక్కువగా నీళ్లను తాగాలి. ఇక బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గించుకోవడానికి దాల్చిన చెక్క చాలా బాగా ఉపయోగపడుతుంది. ఒక టీ స్పూన్ దాల్చిన చెక్క పొడిని నీళ్లలో కలుపుకుని తాగడం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తి పెరిగి, బ్లడ్ షుగర్ కంట్రోల్ అవుతుంది.షుగర్ లెవెల్స్ తగ్గించుకోవడానికి ప్రతిరోజూ తప్పనిసరిగా అరగంట సేపైనా వ్యాయామం చేయాలి. వ్యాయామం చేసే వారిలో ఇన్సులిన్ ఉత్పత్తి పెరిగి బ్లడ్ షుగర్ కంట్రోల్ లోకి వస్తుంది. షుగర్ లెవెల్స్ తగ్గాలంటే మంచి ఫైబర్ కంటెంట్ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. ముఖ్యంగా ఓట్స్, చియా సీడ్స్, ఆపిల్ వంటివి ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలు ఇవి తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ ను కలిగి ఉంటాయి.షుగర్ కంట్రోల్ కావాలంటే ఇవి కూడా ముఖ్యమేబ్లడ్ షుగర్ తగ్గాలంటే తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ ఉన్న ఆకుకూరలు, కూరగాయలను తీసుకోవాలి. షుగర్ లెవల్స్ తగ్గించడానికి మరొక మార్గం. మనసును ప్రశాంతంగా ఉంచుకోవడం. టెన్షన్ ఎక్కువగా ఉన్న వారికి షుగర్ లెవెల్స్ బాగా పెరుగుతాయి. కనుక స్ట్రెస్ ను తగ్గించుకోవడానికి ధ్యానం, శ్వాస వ్యాయామాలు చేయాలి.
బ్లడ్ షుగర్ లెవల్ తగ్గాలంటే ఇది తీసుకోం డిభోజనానికి ముందు ఒకటి రెండు టీ స్పూన్ల ఆపిల్ సైడర్ వెనిగర్ ను నీళ్లలో కలిపి తాగితే కూడా షుగర్ లెవెల్స్ ఒక్కసారిగా పెరగవు. ఇది షుగర్ లెవల్స్ ను కంట్రోల్ చేస్తుంది అదేవిధంగా తినే ఆహారంలో తెల్లటి ఆహారాలను తినకుండా ఉంటేనే మంచిది. అన్నం, తెల్ల రొట్టెలు వంటి వాటికి దూరంగా ఉండాలి. ప్రోటీన్ ఆహారాన్ని తీసుకుంటే షుగర్ లెవల్స్ కంట్రోల్లో ఉంటాయి.ఆహారంలో గుడ్లు, చికెన్, గ్రీక్ యోగర్ట్ వంటి ప్రోటీన్ ఉండే ఆహారాలు తినడం మంచిది. ఆహారంలో ఏ ఏ పదార్థాలను తింటే షుగర్ లెవెల్స్ పెరుగుతున్నాయో తెలుసుకొని వాటిని తినకుండా ఉంటే మంచిది. ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా, షుగర్ లెవెల్స్ చాలా ఎక్కువగా పెరిగితే తక్షణం

# శ్రేయస్ అయ్యర్ అరుదైన ఘనత




పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అరుదైన ఘనతను సాధించాడు. 3 ఫ్రాంచైజీలను ఐపీఎల్ ప్లేఆఫ్‌కు తీసుకెళ్లిన మొదటి కెప్టెన్‌గా శ్రేయస్ నిలిచాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ విజయం సాధించి ప్లే ఆఫ్స్‌కు చేరుకుంది. దాదాపు దశాబ్దకాలం తర్వాత పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌లో ఆడనుంది. పంజాబ్ చివరిసారిగా 2014లో ప్లేఆఫ్‌కు చేరి ఫైనల్‌లో తలపడింది. అయితే, టైటిల్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓడిపోయింది.పంజాబ్ కింగ్స్‌కు మొదటిసారి నాయకత్వం వహిస్తున్న శ్రేయస్ అయ్యర్ జట్టును ప్లేఆఫ్స్‌కు తీసుకెళ్లాడు. గతేడాది కేకేఆర్ తరఫున టైటిల్ గెలుచుకున్నాడు. 2020 సీజన్‌లో ముంబయి ఇండియన్స్‌తో జరిగిన ఫైనల్‌తో సహా రెండు సందర్భాల్లో దిల్లీ క్యాపిటల్స్‌ను ప్లేఆఫ్‌కు తీసుకెళ్లాడు. ఈ ఏడాది మెగా వేలానికి ముందే శ్రేయస్ కేకేఆర్‌ను విడిచిపెట్టాడు. గత సీజన్‌లో కోల్‌కతాకు టైటిల్‌కు వచ్చినప్పటికీ, తనకు తగిన క్రెడిట్ లభించలేదని శ్రేయస్ అన్నాడు. ఈ కారణం వల్ల ఐపీఎల్? 2025 మెగా వేలంలోకి ప్రవేశించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. వేలానికి ముందు పంజాబ్ కింగ్స్?కు ఆస్ట్రేలియా బ్యాటర్ రికీ పాంటింగ్‌ను ప్రధాన కోచ్‌గా నియమించింది. ఇదివరకే దిల్లీ కేపిటల్స్ తరఫున వీరి మధ్య భాగస్వామ్య ఉండడం వల్ల అయ్యర్‌ను కెప్టెన్‌గా తీసుకోవడానికి రికీ పాంటింగ్ ఆసక్తి చూపించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్లకు శ్రేయస్‌ను కొనుగోలు చేసింది. దీంతో చరిత్రలో రెండో అత్యంత ఖరీదైన ఆటగాడిగా శ్రేయస్ నిలిచాడు. ఈ సీజన్‌లోని ఇతర ఖరీదైన ఆటగాళ్ల కాకుండా, అయ్యర్ కెప్టెన్‌గా, బ్యాటర్‌గా అంచనాలకు మించి రాణిస్తున్నాడు. ఆడిన 12 మ్యాచ్‌ల్లో శ్రేయస్ 48.33 సగటుతో 435 పరుగులు చేశాడు. ఈ సీజన్?లో 174.70 స్ట్రైక్ రేట్‌తో 4 హాఫ్ సెంచరీలు చేసి నిలకడగా రాణిస్తున్నాడు. లఖనవూ సూపర్ జెయింట్స్ బ్యాట్స్‌మన్ నికోలస్ పూరన్ (34) తర్వాత ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన రెండవ ఆటగాడిగా శ్రేయస్ (27) నిలిచాడు.ఈ సీజన్?లో పంజాబ్ తొలి ఐపీఎల్? టైటిల్‌ను లక్ష్యంగా పరుగులు పెడుతోంది. ఇప్పటివరకూ ఆడిన 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలతో 17 పాయింట్లు సాధించింది. ఇంకా 2 మ్యాచ్‌లు మిగిలి ఉండగానే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించడం గమనార్హం. ఫైనల్‌కు చేరుకునే అవకాశాన్ని మెరుగుపరచడానికి పాయింట్ల పట్టికలో మొదటి రెండు స్థానాల్లో నిలవాలని పంజాబ్ లక్ష్యంగా చేసుకుంది. శ్రేయస్ అయ్యర్ పంజాబ్ కింగ్స్‌కు తమ తొలి టైటిల్‌ను అందించగలరా లేదా అని క్రికెట్ అభిమానులు వేచి చూస్తున్నారు.

# ఆసియా కప్ నుంచి భారత్ ఔట్?



పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న క్రమంలో బోర్డ్? ఆఫ్?? కంట్రోల్? ఫర్? క్రికెట్? ఇన్? ఇండియా– బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది ఆ వార్తలను ఖండించింది.కాగా, అంతకుముందు ఈ ఏడాది జరిగే ఆసియా కప్ టోర్నీ నుంచి వైదొలగాలని నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయి. బీసీసీఐ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా సంస్థలు కథనాలు వెల్లడించాయి. దీనిపై ఇప్పటికే ఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ)కి భారత బోర్డు సమాచారం ఇచ్చినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. తద్వారా ఈ ఏడాది సెప్టెంబరులో జరిగే పురుషుల ఆసియా కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత జట్టు ఆడే అవకాశాలు లేనట్లు చెప్పాయి. ఇక, జూన్‌లో జరిగే మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ నుంచి కూడా వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా క్లారిటీ ఇచ్చారు."ఈరోజు ఉదయం నుంచి, ఆసియా కప్ మరియు ఉమెన్స్ ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్‌లో పాల్గొనకూడదని నిర్ణయించినట్లు కొన్ని వార్తల నివేదికలు మా దృష్టికి వచ్చాయి. అలాంటి వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ఈవెంట్‌ల గురించి చర్చించలేదు లేదా అలాంటి చర్యలు తీసుకోలేదు. ఏం లేఖ రాయడం గురించి కూడా చెప్పలేదు. ఈ దశలో, మా ప్రధాన దృష్టి ఐపీఎల్?, పురుషులు– మహిళల తదుపరి ఇంగ్లాండ్ సిరీస్‌లపై ఉంది." అని క్లారిటీ ఇచ్చారు. అంతకుముందు, జమ్ముకశ్మీర్?లోని పహల్గాం ఉగ్ర దాడిలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్‌ను ఏకాకిని చేయాలనే ఉద్దేశంతోనే బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇంటర్నేషనల్ క్రికెట్ ఈవెంట్లకు ఉన్న స్పాన్సర్లలో ఎక్కువ మంది భారత్‌కు చెందిన వారే. కాగా, భారత్–పాకిస్థాన్? మధ్య మ్యాచ్? లేకుండా ఆసియా కప్ ఉంటే, దాన్ని ప్రసారం చేసేందుకు బ్రాడ్‌కాస్టర్లు కూడా అంత ఆసక్తి చూపించే అవకాశాలు కనిపించడం లేదు. దీంతో టీమ్?ఇండియా లేకుండా ఆసియా కప్ టోర్నీని నిర్వహించడం అనేది సరైన నిర్ణయం కాదని ఏసీసీ భావించే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాల అభిప్రాయపడ్డట్లు వార్తలు వచ్చాయి.2023 ఆసియా కప్ ఎడిషన్‌పైనా భారత్–పాకిస్థాన్ సంబంధాలు ప్రభావం చూపిచాయి. ఆ ఎడిషన్?లో టోర్నీకి పాకిస్థాన్? ఆతిథ్యమిచ్చింది. ఆ దేశానికి వెళ్లేందుకు బీసీసీఐ ఒప్పుకోలేదు. దీంతో శ్రీలంక వేదికగా భారత్ మ్యాచ్‌లను ఏర్పాటు చేశారు. మామూలుగానే ఇండియా–పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగట్లేదు. కేవలం ఐసీసీ టోర్నీల్లోనే ఆడుతున్నాయి. ఇప్పుడు ఆసియా కప్ నుంచి వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించిన నేపథ్యంలో టోర్నీని వాయిదా వేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

# గుజరాత్ రికార్డు ఛేజింగ్..

గుజరాత్ జూలు విదిల్చింది. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో పది వికెట్లతో గెలుపొంది, దర్జాగా ప్లే ఆఫ్స్ కు చేరుకుంది. గుజరాత్ తో గెలుపుతో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ కూడా నాకౌట్ కు అర్హత సాధించాయి. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఆదివారం జరిగిన ఈ మ్యాచ్ లో పది వికెట్లతో ఏక పక్ష విజయంతో ఢిల్లీని ఓడించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 199 పరుగులు చేసింది. ఓపెనర్ కేఎల్ రాహుల్ (65 బంతుల్లో 112 నాటౌట్, 14 ఫోర్లు, 4 సిక్సర్లు) అజేయ సెంచరీతో సత్తా చాటాడు. అర్షద్ ఖాన్ పొదుపుగా బౌలింగ్ చేసి ఒక వికెట్ తీశాడు. అనంతరం ఛేజింగ్ ను కేవలం 19 ఓవర్లలో వికెట్లేమీ నష్ట పోకుండా 205 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ అజేయ సెంచరీ ( 61 బంతుల్లో 108 నాటౌట్, 3 ఫోర్లు, 7 సిక్సర్లు) ఐపీఎల్ కెరీర్లో రెండో సెంచరీతో సత్తా చాటాడు. తాజా విజయంతో 18 పాయింట్లతో పాయింట్ల పట్టికలో టాప్ లోకి జీటీ మళ్లీ వచ్చింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఢిల్లీ స్లోగా స్టార్ట్ చేసింది. ఆరంభంలోనే ఫాఫ్ డుప్లెసిస్ (5) వికెట్ కోల్పోయి, కాస్త ఆత్మ రక్షణలో పడింది. ఈ దశలో రాహుల్ అభిషేక్ పోరెల్ (30) జంట జట్టును ఆదుకునే ప్రయత్నం చేసింది. ఓ ఎండ్ లో పొరెల్ దూకుడుగా ఆడగా, రాహుల్ కాస్త టైం తీసుకున్నాడు. ఆ తర్వాత తను కూడా రెచ్చిపోయి ఆడాడు. ఈ క్రమంలో వీరిద్దరూ రెండో వికెట్ కు 90 పర్నగులు జోడించాడు. ఈ క్రమంలో 35 బంతుల్లో రాహుల్ ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత పోరెల్ వెనుదిరిగినా, కెప్టెన్ అక్షర్ పటేల్ (25), ట్రిస్టన్ స్టబ్స్ (21 నాటౌట్) వేగంగా ఆడి, రాహుల్ కు మద్ధతుగా నిలిచారు. మరో ఎండ్ లో ఫిఫ్టీ తర్వాత గేర్ మార్చిన రాహుల్ వేగంగా ఆడి, ఐపీఎల్ లో ఐదో సెంచరీ పూర్తి చేశాడు. కాస్త భారీ టార్గెట్ తోనే బ్యాటింగ్ ప్రారంభించిన గుజరాత్ కు ఓపెనర్లు సుదర్శన్, కెప్టెన్ శుభమాన్ గిల్ (53 బంతుల్లో 93 నాటౌట్, 3 ఫోర్లు 7 సిక్సర్లు) మరో వికెట్ పడకుండా విజయాన్ని కట్టబెట్టారు. ఆరంభం నుంచి ఢిల్లీ బౌలర్లపై ఎదురు దాడికి దిగి, వారిని ఆత్మ రక్షణలో పడేశారు. ఓ ఎండ్ లో గిల్ యాంకర్ ఇన్నింగ్స్ ఆడగా, సుదర్శన్ మాత్రం ఆది నుంచి వేగంగా ఆడాడు. ఈ క్రమంలో 30 బంతుల్లో సుదర్శన్, 33 బంతుల్లో గిల్ ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత ఇరువురు గేర్ మార్చారు. ముఖ్యంగా సుదర్శన్ ఏ బౌలర్ ను లెక్క చేయకుండా సిక్సర్లతో విరుచుకు పడ్డాడు. ఈ నేపథ్యంలో 56 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకు న్నాడు. ఆఖర్లో తగినన్ని పరుగులు లేకపోవడంతో గిల్ కు సెంచరీ చేసే భాగ్యం దక్కలేదు. తను శతకానికి ఏడు పరుగుల దూరంలో నిలిచాడు. మరోవైపు వికెట్ పోకుండా అత్యధిక ఛేదన ఇదే కావడం విశేషం. గుజరాత్ తోపాటు ఆర్సీబీ, పంజాబ్ ప్లే ఆఫ్ కు చేరుకున్నాయి. దాదాపు 11 ఏళ్ల తర్వాత పంజాబ్ ప్లే ఆఫ్ కు చేరుకుంది. మూడు జట్లు నాకౌట్ కు చేరడంతో మిగతా ఒక బెర్త్ కోసం ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ పోటీ పడుతున్నాయి.

# అంతుబట్టని ఐపీఎల్ 2025 ప్లే ఆఫ్ లెక్కలు

ఐపీఎల్ 2025 ప్లే ఆఫ్ రేసు రసవత్తరంగా మారింది. టేబుల్ టాప్ నిలిచిన గుజరాత్ టైటాన్స్ అధికారికంగా 18 పాయింట్లతో ప్లే ఆఫ్ బెర్త్ ఖాయం చేసుకోగా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ లెవెన్ దాదాపుగా ప్లే ఆఫ్‌కు చేరాయి. ఇక నాలుగో బెర్త్ కోసం పోటీ ఆసక్తిగా మారింది. ఐపీఎల్ 2025 సీజన్ 18లో గుజరాత్ టైటాన్స్ జట్టు 12 మ్యాచ్‌లలో 9 గెలిచి 18 పాయింట్లు సాధిస్తే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 12 మ్యాచ్‌లు ఆడి 17 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఇక మూడో స్థానంలో ఉన్న పంజాబ్ కింగ్స్ లెవెన్ 12 మ్యాచ్‌లు ఆడి 17 పాయింట్లతో ఉంది. గుజరాత్ టైటాన్స్ అధికారికంగా ప్లే ఆఫ్ చేరగా ఆర్సీబీ, పంజాబ్ జట్లు దాదాపుగా ప్లే ఆఫ్ ఖాయం చేసుకున్నాయి. ఇప్పుడు మిగిలిన నాలుగో స్థానం కోసం పోటీ గట్టిగా ఉంది. ప్రధానంగా ముంబై ఇండియన్స్, ఢిల్లీ కేపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మధ్య ఉంది. ఈ మూడు జట్లలో ముంబై ఇండియన్స్ 12 మ్యాచ్‌లు ఆడి 14 పాయింట్లతో ఉంటే ఢిల్లీ కేపిటల్స్ జట్టు 12 మ్యాచ్‌లు ఆడి 13 పాయింట్లతో ఉంది. లక్నో సూపర్ జెయింట్స్ 11 మ్యాచ్‌లు ఆడి 10 పాయింట్లు సాధించింది. ముంబై ఇండియన్స్ జట్టు ప్లే ఆఫ్ చేరాలంటే మిగిలిన రెండు మ్యాచ్‌లు తప్పనిసరిగా గెలవాల్సి ఉంటుంది. లేకపోతే వైదొలగనుంది. అటు ఢిల్లీ కేపిటల్స్ పరిస్థితి కూడా అంతే. మిగిలిన రెండు మ్యాచ్‌లు గెలిస్తే 17 పాయింట్లతో ప్లే ఆఫ్ ఖాయం చేసుకుంటుంది. లక్నో సూపర్ జెయింట్స్ పరిస్థితి అంత సులభంగా లేదు. మిగిలిన మూడు మ్యాచ్‌లు గెలవడమే కాకుండా మిగిలిన రెండు జట్ల జయాపజయాల సమీకరణాలు ఆధారమౌతాయి. ఇప్పటికే సీఎస్కే, ఎస్ఆర్‌హెచ్, రాజస్థాన్, కేకేఆర్ జట్లు ప్లే ఆఫ్ నుంచి నిష్క్రమించాయి.





# కంటి చూపుతోనే కుల్దీప్ అంపైర్‌కి వార్నింగ్

ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్ VS గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన అత్యంత ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో, కుల్దీప్ యాదవ్ ఓ వివాదాస్పద డీఆర్ఎస్ నిర్ణయంపై తన సహనాన్ని కోల్పోయిన సంఘటన హైలైట్‌గా నిలిచింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో మే 18న జరిగిన ఈ మ్యాచ్‌లో, గుజరాత్ బ్యాట్స్‌మన్ సాయి సుదర్శన్‌పై కుల్దీప్ గూగ్లీ బౌలింగ్ చేశాడు. ఎనిమిదో ఓవర్ తొలి బంతిలో బంతి ప్యాడ్‌లను తాకడంతో ఢిల్లీ ఆటగాళ్లు బిగ్గరగా ఎల్బీడబ్ల్యూకు అప్పీల్ చేయగా, ఆన్–ఫీల్డ్ అంపైర్ సమ్మతించలేదు. దీనికి ముందు రెండు బంతులకే ఢిల్లీ ఇప్పటికే ఒక రివ్యూను కోల్పోవడంతో కెప్టెన్ అక్షర్ పటేల్ స్వల్ప సంశయంతో అయినా, కుల్దీప్ విజ్ఞప్తి మేరకు మరోసారి రివ్యూ తీసుకోవాలని నిర్ణయించాడు. అయితే, రీప్లేలో బంతి లెగ్ స్టంప్‌ను తాకినట్లు కనిపించినా, అది అంపైర్ కాల్ పరిధిలోకి వచ్చిందని బాల్ ట్రాకింగ్ సూచించింది. దీంతో అంపైర్ నిర్ణయం అమలులో ఉండగా, కుల్దీప్ తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. ఆయన ప్రత్యక్షంగా అంపైర్‌ను ఎదిరించడమే కాకుండా, తన భావోద్వేగాలను నిరోధించుకోలేకపోయాడు. దీనిపై అక్షర్ పటేల్ కుల్దీప్‌ను శాంతపరచాల్సి వచ్చింది, కాగా ఫాఫ్ డు ప్లెసిస్ కూడా పరిస్థితిని సమీక్షించేందుకు అక్కడికి వచ్చాడు.ఈ చర్యల వల్ల కుల్దీప్ యాదవ్ ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు తేలితే, అతనిపై శిక్ష విధించే అవకాశాలు ఉన్నాయి. ఈ సంఘటనలో ప్రధానంగా పిచ్ ఫ్లాట్‌గా ఉండటంతో వికెట్లు తీయడం కష్టమైన పరిస్థితిలో, అలాంటి బిగ్ వికెట్ ఒకటిని కోల్పోవడం కుల్దీప్‌కు ఆవేశానికి దారితీసింది. ఇదే సమయంలో గుజరాత్ ఓపెనర్లు శుభ్‌మాన్ గిల్–సాయి సుదర్శన్ గట్టి భాగస్వామ్యంతో మ్యాచ్‌ను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. రాహుల్ అజేయంగా 112 పరుగులు చేసి ఢిల్లీ స్కోరును 199/3కి చేర్చినప్పటికీ, గుజరాత్ ఛేజింగ్‌ను చెమట పట్టకుండా పూర్తిచేసింది.సుదర్శన్ 61 బంతుల్లో 108 పరుగులు (12 ఫోర్లు, 4 సిక్సర్లు)తో నాటౌట్‌గా నిలవగా, గిల్ 53 బంతుల్లో 93 పరుగులు (3 ఫోర్లు, 7 సిక్సర్లు)తో అజేయంగా నిలిచి గుజరాత్ టైటాన్స్‌కు 10 వికెట్ల విజయాన్ని అందించారు. ఈ విజయం ద్వారా తమ ప్లేఆఫ్ స్థానం ఖాయం చేసుకుంది. దీనితో పాటు పంజాబ్ కింగ్స్ కూడా తమ అవకాశాలను బలోపేతం చేసుకున్నాయి.అవసరమైన దశలో వికెట్ తీయలేకపోయిన ఢిల్లీ క్యాపిటల్స్, ఈ ఓటమితో తీవ్ర ఒత్తిడికి లోనైంది. ఇప్పుడు వారు

# మా జట్టు ఓటమికి బౌలర్లు కారణం

**• రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్**



ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ ఆడిన 13 మ్యాచ్‌ల్లో 10 ఓటములను చవిచూసింది. ఆదివారం పంజాబ్ కింగ్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ జట్టు పదో ఓటమిని చవిచూసింది. అది కూడా కేవలం 10 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ ఏడాది ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ అనేక మ్యాచ్‌లలో గెలుపుకు దగ్గరగా వచ్చారు కానీ పరాజయాలను ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిలో రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ తన జట్టును తీవ్రంగా విమర్శిస్తున్నాడు. ఈ పరాజయాలకు బౌలింగ్‌ను నిందించాడు. ఈ పరిస్థితి బ్యాటర్ల వల్ల కాదని.. బౌలర్ల వల్లే వచ్చిందని ద్రవిడ్ సంచలన ప్రకటన చేశాడు. పంజాబ్ కింగ్స్ జట్టుపై ఓటమి తర్వాత రాహుల్ ద్రవిడ్ జట్టు పరిస్థితిని వివరించాడు. కేవలం బ్యాటర్లను మాత్రమే నిందించడంలో అర్థం లేదని.. బౌలర్లు కూడా దానికి ప్రధాన కారణమని పేర్కొన్నాడు. నిజం చెప్పాలంటే తాము 20 పరుగులు ఎక్కువగా ఇచ్చినట్లు వెల్లడించాడు. లక్ష్యం 195 లేదా 200 పరుగులు ఉంటే అలవోకగా చేసి ఉండేవాళ్లమన్నాడు. రాజస్థాన్ విజయానికి చాలా దగ్గరగా వచ్చిందని.. కానీ ఛేదనను విజయవంతంగా పూర్తి చేయలేకపోయామన్నాడు. ఈ సిరీస్ అంతటా తాము 15 లేదా 20 అదనపు పరుగులు వదులుకున్నామని తాను అనుకుంటున్నట్లు చెప్పుకొచ్చాడు. తాము చాలా మ్యాచ్‌లలో గెలవడానికి దగ్గరగా వచ్చి ఓడిపోయమన్నాడు. మిడిల్ ఆర్డర్, లోయర్ ఆర్డర్ బ్యాటర్లు భారీ షాట్లను కొట్టలేకపోయారని పేర్కొన్నాడు. 5 మ్యాచ్‌లను చాలా తక్కువ తేడాతో ఓడిపోయామన్నారు. తాము పంజాబ్ తో జరిగిన మ్యాచ్‌లో చాలా వికెట్లు కోల్పోయామని చెప్పలేమని.. ఈ రోజు మ్యాచ్‌లో తాము కేవలం 5 వికెట్లు మాత్రమే

# విరాట్ కోహ్లీ టీ20 రికార్డును బ్రేక్ చేసిన శుభ్‌మన్ గిల్

ఐపీఎల్ 2025లో అద్భుతంగా పరుగులు సాధిస్తూ విరాట్ కోహ్లీ పేరిట ఉన్న రికార్డును బ్రేక్ చేశాడు. టీ20 క్రికెట్‌లో 5000 పరుగులు సాధించి రికార్డు సృష్టించాడు. 5 వేల టీ20 పరుగులు చేసిన అత్యంత వేగవంతమైన భారత ఆటగాళ్ల జాబితాలో శుభ్‌మన్ గిల్ రెండో స్థానంలో ఉన్నాడు.ఆదివారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. గుజరాత్ టైటాన్స్ ముందు 200 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఆ లక్ష్యాన్ని ఛేదించిన గుజరాత్ టైటాన్స్ వికెట్ కోల్పోకుండానే దానిని చేరుకుంది.గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్ ప్రారంభించిన సాయి సుదర్శన్ శుభ్‌మన్ గిల్ వికెట్ కోల్పోకుండా లక్ష్యాన్ని చేరుకున్నారు. గుజరాత్ టైటాన్స్ కేవలం 19 ఓవర్లలోనే విజయ లక్ష్యాన్ని చేరుకుంది. సాయి సుదర్శన్ 61 బంతుల్లో 108 పరుగులు చేశాడు. శుభ్‌మన్ గిల్ 53 బంతుల్లో 93 పరుగులు చేశాడు. శుభ్‌మన్ గిల్ 3 ఫోర్లు, 7 సిక్సర్లు బాదాడు. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్ టీ20 మ్యాచ్‌లలో 5 వేల పరుగుల మైలురాయిని దాటాడు.శుభ్‌మన్ గిల్ విరాట్ కోహ్లీ గత రికార్డును బద్దలు కొట్టాడు. ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా విరాట్ కోహ్లీ 167 ఇన్నింగ్స్‌లలో 5000 టీ20 పరుగులు చేశాడు. శుభ్‌మన్ గిల్ ఇప్పుడు 154 ఇన్నింగ్స్‌లలో 5000 టీ20 పరుగులు చేశాడు. టీ20ల్లో అత్యంత వేగంగా 5000 పరుగులు చేసిన భారత ఆటగాడు కేఎల్ రాహుల్.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కృష్ణ కుటుంబం నుంచి మరో నటుడు

**● తెరంగేట్రానికి సిద్ధంగా రమేశ్ బాబు తనయుడు జయకృష్ణ**



సూపర్ స్టార్ కృష్ణ కుటుంబం నుంచి మరో నటుడు అరంగేట్రం చేయబోతున్నాడు. పెద్ద కుమారుడు, రమేష్‌బాబు తనయుడు జయకృష్ణ హీరోగా పరిచయం కానున్నారని, గత కొంతకాలంగా వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. తాజాగా సోషల్ మీడియాలో జయకృష్ణకు సంబంధించిన ఓ ఫొటో షూట్ బయటకు రావడంతో ఆ వార్తలకు మరింత బలం చేకూరింది. బ్లాక్‌సూట్‌లో మెస్మరైజింగ్‌లో లుక్‌లో కనిపించిన ఫొటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. కాగా జయకృష్ణ లండన్‌లో నటనలో ప్రొఫెషనల్ –ట్రైనింగ్ తీసుకున్నాడు. అయితే తాజాగా జయకృష్ణను తెలుగు చిత్రసీమలో ఆవిష్కరించేందుకు దర్శకుడు సిద్ధం అయ్యాడు. ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' లాంటి చిత్రాలతో బోల్డ్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకు న్న అజయ్ భూపతి దర్శకత్వం జయకృష్ణ ఎంట్రీ ఇవ్వనున్నట్లు– సమాచారం. వైజయంతీ మూవీస్, ఆనంది ఆర్ట్స్ ఈ ప్రాజెక్ట్‌ను సంయుక్తంగా నిర్మించనున్నాయి. అంటే ఈ భారీ ప్రాజెక్ట్‌ను ఇద్దరు ప్రముఖ నిర్మాతలు సంయుక్తంగా నిర్మించనున్నారని తెలుస్తోంది. అయితే అజయ్ భూపతి మాత్రం ప్రస్తుతం 'మంగళవారం 2'తో బిజీగా ఉన్నప్పటికీ, జయకృష్ణ డెబ్యూ సినిమాను కూడా త్వరలో సెట్స్‌పైకి తీసుకెళ్లే ఆలోచనలో ఉన్నాడట. కాగా ఈ సినిమా కథ యాక్షన్, ఎమోషన్ తో యువతను ఆకర్షించేలా ఉంటుందని అంటున్నారు. అంతే కాదు మహేష్ బాబు ఈ ప్రాజెక్ట్‌ను దగ్గరుండి చూస్తూ, కొన్ని నిర్మాణ అంశాల్లో కీలక సలహాలు ఇస్తున్నాడని సమాచారం.

# మహాభారతంలో కృష్ణుడి పాత్రచేయాలని ఉంది

**నటుడు జూనియర్ ఎన్టీఆర్ మనోగతం**



జూనియర్ ఎన్టీఆర్ పెద్ద ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నాడు. దేవర మూవీతో మంచి హిట్ అందుకున్న ఆయన.. ఇప్పుడు ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో భారీ సినిమా చేస్తున్నాడు. డ్రాగన్ అనే పేరు పరిశీలనలో ఉంది. ప్రస్తుతానికి షూటింగ్ జరుగుతోంది. తర్వత దేవర–2, ఆ తర్వాత నెల్సన్ తో మూవీ ఉండొచ్చు. ఎన్టీఆర్ అంటే నటనకు మారుపేరు. ఎలాంటి పాత్ర లో అయినా ఒదిగిపోవడం ఆయనకు చాలా సులువు. ఎన్టీఆర్ నటనను ఎంతో మంది డైరెక్టర్లు మెచ్చుకు న్నారు. ఇప్పటికే ఎన్నో వైవిధ్య భరితమైన పాత్రల్లో నటించి మెప్పించాడు ఎన్టీఆర్. అలాంటి నటన కనబరిచే ఎన్టీఆర్ డ్రీమ్ రోల్ ఏంటో చాలా మందికి తెలియదు. ఎన్టీఆర్ కు ఉన్న ఒకే ఒక్క డ్రీమ్ రోల్ మహాభారతంలో కృష్ణుడి పాత్ర చేయడం. ఆ విషయ ంలో గతంలో కూడా బయటపెట్టాడు ఎన్టీఆర్. దర్శక ధీరుడు రాజమౌళి మహాభారతం సినిమాను తీస్తానని గతంలోనే ప్రకటించాడు. కాకపోతే దానికి చాలా సమయం పడుతుందన్నాడు. ఒకవేళ జక్కన్న ఈ మూవీ తీస్తే అందులో ఎన్టీఆర్ డ్రీమ్ రోల్ లో నటిస్తాడేమో చూడాలి. ప్రస్తుతానికి ప్రశాంత్ నీల్ సిని మాతో ఫుల్ బిజీగా గడిపేస్తున్నాడు జూనియర్. మొన్న నే త్రిబుల్ ఆర్ కాన్సర్ట్ లో పాల్గొని వచ్చాడు. ఇప్పుడు కర్ణాటకలో డ్రాగన్ షూటింగ్ లో పాల్గొంటు–న్నాడు.



# రాజ్-సమంతల వ్యవహారం

**● ఆసక్తి రేపుతోన్న రాజ్ భార్య పోస్ట్**

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి రోజుకో న్యూస్ వైరల్ అవుతూనే ఉంది. మూవీస్ విషయం పక్కన పెడితే ఎక్కువగా తన వ్యక్తిగత విషయాలు ఏదో ఓ రూమర్ వినిపిస్తూనే ఉన్నాయి. ఇక సామ్ రెండో పెళ్లికి సిద్ధమైనట్లు, దర్శకుడు రాజ్ నిడిమోరుతో ఆమె ప్రేమలో పడిందని, గత కొంతకాలంగా ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారంటూ బాలీవుడ్, టాలీవుడ్ మీడియాలో వరుస వార్తలు ప్రచారం అవుతున్నాయి. సమంత ఎక్కడ ఉంటే అక్కడ రాజ్ ఉంటున్నాడు.దీంతో నెట్టింట ఎక్కడ చూసినా వీరిద్దరి గురించే విపరీతంగా చర్చ నడుస్తోంది. ఈ రూమర్స్‌పై సమంతగానీ, రాజ్ గానీ ప్రత్యక్షంగా స్పందించలేదు.కానీ రాజ్ నిడిమోరు భార్య శ్యామలి దే పెడుతున్న పోస్ట్‌లు చర్చకు దారితీస్తున్నాయి. తాజాగా ఆమె పెట్టిన ఓ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. 'మంచి కర్మను సృష్టించండి. ప్రజలకు సాయం చేయండి. అందరితో న్యాయంగా వ్యవహరించండి' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్టు పెట్టింది. అంతకు ముందు 'నా గురించి మాట్లాడేవారికి.. నా తరపున మాట్లాడేవారికి.. నేను చెప్పేది వినేవారికి.. నా గురించి వార్తలు వినేవారికి.. నా గురించి రాసే వారికి.. నా కోసం ఆలోచించేవారందరికీ దేవుడు ఆశీర్వాదం, ప్రేమ ఉండాలని కోరుకుంటున్నా' అనే పోస్ట్‌ను ఆమె షేర్ చేసింది. మొన్నటి వరకు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా లేని శ్యామలి, సామ్–రాజ్ డేటింగ్ రూమర్స్ మొదలైనకానుండే సడన్ గా పోస్టులు పెడుతుంది. దీంతో ఆమె వీరిద్దరిని ఉద్దేశించే పెడుతున్నట్లు–గా కామెంట్స్ వినిపిస్తున్నాయి.




# ఆర్ముగ్‌కుమార్ ఆదుకోవడంతోనే ఈ స్థాయిలో ఉన్నా...

**● తమిల నటుడు విజయ్ సేతుపతి వెల్లడి**


తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతి గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. విలక్షణ నటుడిగా అన్ని భాషల్లోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. హీరోగా మాత్రమే కాకుండా ఎలాంటి పాత్ర అయిన పడించగల సతా ఉన్నవాడు. ముఖ్యంగా విలన్‌గా విజయ్ యాక్టింగ్‌కి విపరీతమైనా ఫ్యాన్ ఫాలోయింద్ ఉంది. ప్రస్తుతం 'ఏస్'సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న విజయ్ తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలి రోజుల్ని గుర్తుచేసుకున్నారు. విజయ్ మాట్లాడుతూ.. ' కెరీర్ ఆరంభంలో అవకాశాల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో 'వర్ణం' అనే సినిమాకు ఆడిషన్‌కు వెళ్లాను. తీరా అక్కడికి వెళ్లాక సీన్ చెప్పి డైలాగులు కూడా నన్నే రాసుకొని నటించమన్నారు. అప్పుడే తెలుసుకున్న నేను డైలాగులు కూడా రాయగలనని. ఆర్ముగ కుమార్ ఆ టీమ్‌కు నా పేరు సజెస్ట్ చేశారు. అలా ఆ సినిమాలో అవకాశం వచ్చింది. అలాగే క్లాసిక్ మూవీ '96'లో నేను నటించడానికి కూడా ఆయనే కారణం. 'ఒకసారి ఈ సినిమాకు విజయ్ సేతుపతి ఆడిషన్ తీసుకోండి. పాత్రకు సరిపోడు అనుకుంటే తిరస్కరించండి' అని ఆర్ముగ కుమార్ '96' టీమ్‌కు చెప్పారు. మనం అంటూ ఒక స్థాయి వచ్చాక ఎవరైనా సహాయం చేయడానికి ముందుంటారు. కానీ మనం ఎవరో తెలియనప్పుడు కూడా సహాయం చేయడం గొప్ప. ఆ సాయం చీకటితో నిండిన ఇంట్లో దీపం వెలిగించడం లాంటింది. అలా నా జీవితంలో ఆ దీపాన్ని వెలిగించిన మనిషి ఆర్ముగ కుమార్. అతడికి ఎప్పటికీ రుణపడి ఉంటాను' అని విజయ్ సేతుపతి అన్నారు.

# థియేటర్ యజమాన్యాలతో ఎగ్జిబిటర్ల విభేదాలు

**● జూన్ 1నుంచి థియేటర్ల బంద్ ఆలోచన**



తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేయాలని సినీ ఎగ్జిబిటర్లు నిర్ణయించారు. రెంటల్ బేసిస్‌లో సినిమాలు ప్రదర్శించలేకపోవడంతో ఎగ్జిబిటర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. తమకు పర్సంటేజీ రూపంలో చెల్లిస్తేనే సినిమాలు ప్రదర్శిస్తామని ఎగ్జిబిటర్లు స్పష్టం చేశారు. తెలుగు ఫిలిం ఛాంబర్‌లో ఆదివారం ఏర్పాటు– చేసిన సమావేశానికి నిర్మాతలు దిల్ రాజు, సురేశ్ బాబుతోపాటు– 60 మంది ఎగ్జిబిటర్లు హాజరయ్యారు. చాలా రోజులుగా పర్సంటేజీలపై ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లకు మధ్య చర్చ నడుస్తోంది. రెంటల్ పద్దతిలో సినిమాలు ప్రదర్శించడం సాధ్యం కాదని ఓ వైపు ఎగ్జిబిటర్లు అంటుండగా.. మరోవైపు వారికి పర్సంటేజీలు ఇవ్వలేమని డిస్ట్రిబ్యూటర్లు అంటున్నారు. ఈ వ్యవహారం నిర్మాతలకు ఇబ్బందిగా మారుతోంది. ఈ క్రమంలో ఎగ్జిబిటర్ల జాయింట్ మీటింగ్‌లో పర్సంటేజీ, ప్రభుత్వ విధానాలపై చర్చించారు. నిర్మాతలకు ఇందుకు సంబంధించిన ఓ లేఖ రాయాలని సమావేశంలో తీర్మానించారు.



# త్వరలోనే పెళ్లిపీటలెక్కనున్న విశాల్..



ప్రముఖ నటుడు విశాల్ త్వరలో పెళ్లిపీటలెక్కనున్నాడు. ప్రస్తుతం ఆయన పెళ్లి టాపిక్ టాలీవుడ్‌తో పాటు కోలీవుడ్‌లోనూ సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పెళ్లి వార్తలను విశాల్ సైతం ధ్రువీకరించిన విషయం తెలిసిందే. తాజాగా నటుడు చూసుకోబోది ప్రముఖ హీరోయిన్ సాయి ధన్సికనేనని సమాచారం. గత కొంతకాలంగా ఇద్దరు ప్రేమలో ఉన్నారని.. పెళ్లికి ఇటీవల రెండు కుటుంబాలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తున్నది. త్వరలోనే వివాహబంధంతో ఒక్కటి కాబోతున్నట్లుగా వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

# బాలనటుడు భరత్‌కు మాతృవియోగం



టాలీవుడ్ నటుడు, చైల్డ్ ఆర్టిస్ట్ మాస్టర్ భరత్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి కమలహాసిని ఆదివారం రాత్రి చెన్నైలో గుండెపోటుతో మరణించారు. ఆమె అకాల మరణంతో భరత్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాడు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు సోషల్ మీడియా వేదికగా తెలిపారు. సినీ ప్రముఖులు, సన్నిహితులు ఆయనకు ఫోన్ చేసి ధైర్యం చెబుతున్నారు. బాల నటుడిగా మంచి గుర్తింపు తెచ్చు కున్న భరత్.. ప్రస్తుతం పలు చిత్రాల్లో కీలక పాత్రల్లో నటిస్తూ మెప్పిస్తు న్నారు.తెలుగులో అంజి సినిమాతో కెరీర్ ప్రారంభించాడు. రెడీ, ఢీ, దూకుడు, హ్యాపీ, దేనికైనా రెడీ ఇలా తెలుగు, తమిళ భాషల్లో వందకుపైగా సినిమాల్లో నడిం చాడు. రెడీ, బిందాస్ సినిమాల్లో నటనకుగాను నంది అవార్డులు అందుకున్నాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861